జ్ఞాన యోగం

# గురుప్రభోద తారావళి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

**http://ebooks.tirumala.org**



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సద్గురుభ్యోనమః

# గురుప్రబోధ తారావళి



సేకరణ:

శ్రీ మడచల నిజగురు బోదోద్ధారకులు

**శ్రీ పాణ్యాం రామిరెడ్డి**

చిలకలగూడూరు గ్రామము

తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే పూర్తిగా
ఆర్థికసహాయము పొంది ముద్రించడమైనది.

**1995**

సద్గురుభ్యోనమః

# గురుప్రబోధ తారావళి

సేకరణ :

శ్రీ మదచల నిజగురు బోదోద్ధారకులు

**శ్రీ పాణ్యం రామిరెడ్డి**

జిలకలగూడూరు గ్రామము

తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే పూర్తిగా ఆర్థికసహాయము పొంది ముద్రించడమైనది.

**1995**

ప్రథమ ముద్రణ : 1995 మార్చి

ప్రతులు : 1000

సర్వహక్కులు : గ్రంథకర్తవి

పుస్తకము దొరుకు స్థలము :

అపల బోధోద్ధారకులు

**పాణ్యాం రామిరెడ్డి**

బిలకలగూడూరు గ్రామము

గడివేముల మండలం,

కర్నూలు జిల్లా.

ముద్రణ :-

**లీలా ప్రింటర్స్**

షాప్ నెం. 52/71-1-ఎ,

పెద్దమార్కెట్ ఎదురుగా,

కర్నూలు - 518 001.

# వి ష య సూ చి క


| | | పేజీలు |
|---|---|---|
| | పీఠిక | |
| | శ్రీ మదచల నిజగురు పరంపర | |
| | తొలి పలుకులు | i |
| | నా అభిప్రాయాలు | ii |
| 1 | గురుప్రార్థన | 1-2 |
| 2 | గురుపరం పరధ్యానం | 2-4 |
| 3 | పంచభూత ఉత్పత్తి [కవి విమర్శనము] | 4-5 |
| 4 | తీర్పులు | 5-47 |
| 5 | ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత [అచలబోధ షట్కం] | 47-49 |
| 6 | పరిపూర్ణ సీసపద్యములు | 49-53 |
| 7 | భాగవతములో | 54-58 |
| 8 | తీర్పులు 49-50-51-52 | 1-4 |
| 9 | స్థూల శరీర పంచీకరణ | 59-63 |
| 10 | శ్రీ మదచల సువిచార కందములు | 64-75 |
| 11 | గణపతీశ్వర శతకము | 76-87 |
| 12 | పరిపూర్ణదరువులు | 87 |
| 13 | కోటి లింగయ్య తత్వాలు | 96 |
| 14 | మంగళ హారతి | 101-102 |
| 15 | శివరామ దీక్షిత గురుపరంపర | 102 |

శ్రీసద్గురుభ్యో నమః

# పీ క

''గురుప్రబోధ తారావళి''ని గురించి పీఠికను వ్రాయమని ఈ సదవకాశమును ఇచ్చిన శ్రీమదచల నిజగురుబోదోద్ధారకులగు శ్రీ పాణ్యం రామిరెడ్డిగారికి నానమస్సుమాంజలులు.

ప్రతి ఒక్కరు గ్రంథం తయారైనతరువాత మొదట పీఠికనువ్రాస్తారు పీఠికఅనగా గ్రంథముయొక్క సారాంశము సంక్షిప్తముగా తెలియజేయడము

గురుప్రబోధ తారావళి అనగా పరమ గురువులచేత బోధింపబడిన పరమోత్కృష్టమైన పరమపదబోధయే''గురుప్రబోధతారావళి''పడమాలపేట సాంప్రదాయములోవచ్చిన అచల పరిపూర్ణులు అచల గురువులు అచలబోదోద్ధారకులు అయిన అచలాచార్యులు అయిన బురహానుల్ గురువరేణ్యులు పరమార్థమైన పరమపదబోధను జప, తప, యోగ జ్ఞాన సాధనలకు అందని బోధను సూచన సాజ్ఞలచే అరటిపండు వలచి చేతికందించిన విధంబున అరచేతిలో ఉసిరికాయ ఉన్న చందంబున అతీతమైన బోధను సునాయాసముగా అందరికి అణుగుణంగా అనుకూలంగా బట్టబయలును తీర్పులు అంటూ బయలుపరచిన పరమ గురువులు బురహానుల్ గురువరేణ్యుల ప్రియశిష్యుండయిన నంబి నాదమునీంద్రులు గురువు తగిన శిష్యుండనిపించుకున్న విధంబున చక్కని తీర్పులు చక్కగా విచారించి బయలును బయలు పరచిన మహానుభావుడు నంబి నాధమునీంద్రుల ప్రియశిష్యుండైన నంబి వేమనాచార్యులు గురుపీఠమునకు తగిన గురువరేణ్యుడు అన్నట్లు గురుబోధను ఉన్నదున్నట్లు తెలియజేసిన మహానుభావుడు. నంబివేమనాచార్యుల ప్రియశిష్యుడగు ఉత్తమోత్తముడైన గురువరుడు సాధునారాయణ రెడ్డి దేశికేంద్రులు వీరు పైన చెప్పిన గురువర్యులకు తగ్గట్టే సమస్తమున్ను చక్కగా విచారించి సర్వమును సంపూర్ణముగా గుప్తరహితమైన గురుబోధను గోప్యమైన గురుబోధను అనాయాసముగా బయలు పరచిన అచల పరిపూర్ణ దేశికేంద్రులు సాధునారాయణరెడ్డి దేశికేంద్రుల ప్రియశిష్యుడు శ్రీమదచల నిజగురు బోదోద్ధారకులయిన పాణ్యం రామిరెడ్డిగారు పైన చెప్పిన గురువర్యులకు తగిన శిష్యుంపుగా ఉన్న పరమార్థమున్నదున్నట్లుగా బయలు పరచిన గురు

వహించు. ఈయన అచ్చులోలేని గణపతీశ్వర శతకము పురాతనమైన దానిని వెదకి దాన్ని గురుప్రబోధ తారావళిలో చేర్చి అందరికి మహత్తరమైన పద్యములుకొన్ని అతీతమైన అచలతత్త్వములు ఈ గ్రంధములోచేర్చిమానవాళికి ఎంతో మహోపకారము చేసిన మహనీయుడు ఈ అచల గురుడు పాణ్యం రామిరెడ్డి ఈ అచల బోధలో రెండే విషయములు చలించేది చలించనిది అచల గురువు అను గ్రహము వలన గురు సూచనద్వారా చలించేదానితో చలించనిదాన్ని తెలుసుకొని చలించేది లేదని తెలుసుకొని లేనిదిలేదని దృఢమైన మరుక్షణమే ఉన్నది రాకడ పోకడలేక కాలములుకాక జనన మరణములులేక సకల దేశయములయందు సర్వకాలములయందు సమస్తమైన వస్తువులయందు చలించక సర్వకాలము ఒక్కరీతిగా అంతటా అదేవున్నది. అని దృఢమగుచున్నది.

యీ పీఠికను వ్రాశినవాడు
శ్రీ మదచల నిజగురుబోదోద్ధారకులు
బ్రహ్మానందం లక్కా స్వామిరెడ్డి
కొణిదేల గ్రామం.

# శ్రీ మదచల నిజగురు పరంపర

## ఆసం ఆలేహిస్సలాం

(1) హజరత్ మహాబూబ్ సుబహాని మీరం మొహియుద్దీన్ పీర్ సయ్యద్, అబ్దుల్ ఖాదర్, జీలాని, వుశేని, జాఫర్, జియలాని, రజయిల్లా హెూతాల

( అనహు అరజాహు )

(2) హజరత్ స్సైయ్యద్‌షా మహమ్మద్ గౌసు (గవారియర్)
(3) హజరత్ షాహుల్ హమీస్ మీరావలి వురప్ జనాబే ఖాఎర్‌వలి

( గంజీ సవాహి నాగూరు )

(4) హజరత్ స్సైయ్యద్‌షా అరిఫే గం విలష్కర్
(5) హజరత్ స్సైయ్యద్‌షా హుజువుద్దీ (అల్వీగుజరత్)
(6) హజరత్ స్సైయ్యద్ షా ఫూల్‌సాబ్
(7) హజరత్ ఖాజా హమీద్‌వలీ (కంచి)
(8) హజరత్ ఖాజా హమీద్ టప్పువలీ (ఆర్కాడు)
(9) హజరత్ స్సైయ్యద్‌షా మౌలానా రోషమ్‌దిల్ మహబూబ్ హఖ్ ఖాదరీవలీ (మల్కపేట హైదరాబాదు)
(10) హజరత్ స్సైయద్‌షా మౌలానా రోషన్‌దిల్ మహాబూబ్‌హఖ్ ఖాదరీ వలి (ఆ మ్మూరు)
(11) హజరత్ సయ్యద్ షా మౌలానా జాహురుల్లాషా మహాబూబ్ హఖ్ ఖాదరీవలీ (నారాయణవనము)
(12) హజరత్ స్సైయ్యద్‌షా మౌలానా బురహనుల్ హఖ్ ఖాదరీవలీ [వడమాలపేట]
[13] శ్రీమత్ నంబినాదమునిస్వామి [వడమాలపేట]
[14] శ్రీమత్ నంబి వేమనా చార్యులు నంబినా గురుస్వామి[వడమాల పేట
[15] శ్రీమాన్ అట్లాసాధునారాయణరెడ్డి దేశికేంద్రులు రామచంద్రాపురం హైదరాబాద్.
[16] శ్రీ పాణ్యం రామిరెడ్డి అచలగురువు, నిజగురుబోధాధికారులు బిలకలగూడూరు గడివేముల మండలం, కర్నూలుజిల్లా.



శ్రీ మదచల గురుడు

నంబి వేమనాచార్యులుగారు



శ్రీ మదచల గురుదేవులు

అట్లి సాదు నారాగుణరెడ్డి

దేశికేంద్రులుఃగారు

# తొలి పలుకులు

అచల భావమును గురించి చాలామంది గురువులు తెలియజేస్తూ వున్నారు. గ్రంథములు కూడా అనేకులు వ్రాశినారు. ఇందులో ముఖ్యమైనవి అచలబోధకు శ్రీ శివరామ దీక్షితులుగారు వ్రాశిన బృహద్వాశిష్టము శ్రీకృష్ణదేశికేంద్రులు వ్రాశినటువంటి శుద్ధ నిర్గుణ కందార్థ దరువులుపరమతత్వ కంద పద్యములు 'బాలరాం పంతులు వ్రాశిన శుద్ధ నిర్గుణతత్వ ద్విపదార్థ దరువులు కేవలాత్మ శతకముకోటిలింగయ్యగారు వ్రాశిన తత్వాలు ఆలోచిస్తే యోగివేమనగారు వ్రాశినటువంటి ఆటవెలది పద్యములుఇందులో యోగివేమన పద్యం ॥ఆ॥ యెరుకమాలు జీవి యెంతకాలంబుండిన చచ్చి పుట్టుచుండు సహజముగను ఎరుకమరుచుచోటు ఎరుగుట బ్రహ్మంబు విశ్వదాభిరామ వినురవేమ ॥ఆ॥ అచల తత్వమనగ అనుభవ గమ్యంబుచూచి చెప్పరాదు సూక్ష్మమదియె మదికిదోచుగాని మర్మమెన్నగరాము ॥విశ్వ॥ అచల పరిపూర్ణము అవాఙ్మానస అగోచరము ఇదిగురువు కృపవల్ల తెలుసుకోవలయుననేగాని లేకపోతె తెలియబడదు. కోటి లింగయ్య గారి తత్వములో తెలివి విడచి చూడుమనెనే తెలిసేటి దల్లా కలవంటి లేనిమాపాలనెనే కలకాలము ఏకంబై పలుకుల కందని బయలులోన "గురుడేమి లేదని చెప్పెనే" శ్రీ భాగవతుల కృష్ణదేశికేంద్రులు పుట్టుట గిట్టుట లేకను పుట్టిగిట్టేటి ఎరుక పొడిమెరుగకన్ చట్టువలె కదలకుండును బట్టబయలు ఇట్టిదెరిగి భావింపదగును ఎరుక లేక సేవింపదగునూ అన్నారు. నిస్సంకల్పముతో భ్రాంతి రహితముతో తెలుసుకోవలయును. అనంతోపనిషత్తులో భ్రాంతిజ్ఞాన పరిత్యజ్య సర్వంనాస్తితినిశ్చితం భ్రాంతి జ్ఞానము విడచిసర్వంనాస్తి అనుభావమే అచల భావము ఆలోచిస్తే పోకల నరసింహం శెట్టివారు వ్రాశినటువంటి శ్రీ కృష్ణ రుక్మిణీ సంవాదమను సుజ్ఞాన శాస్త్రములో ॥గీ॥ బట్టబయలందు దోచు ప్రపంచ మెల్ల లేక కనిపించు పరికింపలేకపోవు ఎండమావులదోచెడి నీళ్ళ కరణి వెదకి చూచిన లేకుండు విధముగాను

॥క॥ పరిపూర్ణంబే శాశ్వత
మరయంగా లేనిమాయ యఖిల జగంబుల్
పరిపూర్ణమందు దోచిన
పరికింపక వలయుతే భ్రమ యదియనుచున్

( ముఖ్యముగా గమనిక )

వడమాల పేట సాంప్రదాయానికి మూల పురుషుడైన బురహానుల్ గురుదేవులు కొన్ని అచల సిద్ధాంతమునకు అనగా అచలబోధకు తీర్పులు వ్రాశియుండిరి. వారి ప్రియశిష్యులైనట్టి అచల గురువు నంబివాదమౌనీంద్ర స్వాములవారు కొన్ని తీర్పులు పరిపూర్ణ సీసపద్యములు వ్రాశియుండిరి. వారి కుమారుడు అచల గురువులైనట్టి నంబి వేమనాచార్య స్వాములవారు వాటిని ఎత్తి వ్రాశియుండెను. వారి ప్రియశిష్యుడైనట్టి అచలగురుడుదేశికేంద్రులు అట్లాసాధునారాయణరెడ్డి వ్రాశియుంచిరి. వారి ప్రియశిష్యుడైనట్టి నిజగురు బోదోద్ధారకులగు పాణ్యం రామిరెడ్డి యీ కలలోని నేను ఎత్తివ్రాసుకొంటిని మద్గురు దేవుల వారి కరుణా కటాక్షముచే పూరాతన శతకము అయినట్టి గణపతీశ్వర శతకము ప్రింటులోలేనందున దీనికితోడు భాగవతులు అయిన కృష్ణదేశిక ప్రభువులు వ్రాశిన పద్యములు బాలరాంపంతులు వ్రాశిన కేవలాత్మ శతకములోని కొన్ని పద్యములు శ్రీ కృష్ణరుక్మిణి సంవాదంబగు సుజ్ఞాన శాస్త్రములోని పద్యములు యోగివేమన పద్యములు కోటిలింగయ్య స్వాములు రచించిన పరిపూర్ణభావతత్వములు వ్రాశి "గురు ప్రబోధతారావళి" పేరుపెట్టి వ్రాశి యుంటిని డబ్బులేనందున తిరుపతి తిరుమలదేవస్థానంవారికి యీ గ్రంథరాజమును అపించి వారి ద్వారా డబ్బు శాంక్షన్ చేసియున్నారు కాన వారి సహాయమున అచ్చువేయించినాను. (తిరుమల తిరుపతి ధర్మ ప్రచార పరిషత్ ఆర్గనైజరు వై. సూర్యచంద్రారెడ్డిద్వారా పొందడమైనది) వారికి మాధన్యవాదములు.

శ్రీ మదచల నిజగురు బోదోద్ధారకులు

**పాణ్యం రామిరెడ్డి**

బిల్కులగూడూరు గ్రామము

# నా అభిప్రాయము

శాస్త్రదృష్టం గురుర్వాఖ్యం తృతీయం ఆత్మనిశ్చయం
చతుర్థం సంశయచ్ఛేదం పంచమం ముక్తిదాయకం
అనురీత్యా అచ్చువేయించితిని

నే కల గనుక రచించితి యీకల నిజస్థితిని జెందదగు నిలివినినన్. జన్మించినపుడు అంతాశూద్రులే జన్మనాజాయతే శూద్రః అనుశృతి ప్రకారం ఆవరణతో కూడినపుడు అజ్ఞానముతో దేహమేనేను అను ఆవరణను బంధములో దగుల్కొని జీవుడు అయినాడు కర్మణాజాయతే ద్విజః కర్మమువను సరించి నాది నేను అను ద్వంద్వములచే దగుల్కొని విమర్శనా జ్ఞానములేక ద్విజుడయినాడు. వేదపాఠంతువిప్రాణాం జ్ఞానముచేత విచారించి తన్ను తాను తెలిసికొని ఆవరణరహితమైనవాడు (ఈశ్వరుడు) విప్రుడయినాడు. బ్రహ్మజ్ఞానానంతు బ్రాహ్మణాః అనురీత్యా యీమాటికి అతీతమైనదే బ్రాహ్మణత్వము ఇదే పరిపూర్ణము నేనునులేనప్పుడుగల దానిని పరిపూర్ణ మంచు దలచుదమయ్యా నేనులేనిదే బ్రాహ్మణత్వము నేను వున్నంతసేపు బ్రాహ్మణత్వము సిద్ధించదు భూమావిద్యానిష్ణాతులారా యీ అచలబోధలో ఉన్నవి రెండే పరిపూర్ణములేనెరుక భాగవత శ్రీ కృష్ణదేశిక స్వామి వ్రాశినటు వంటి పరిపూర్ణ బోధలో దేహమను చెట్టుకు విత్తనమయినది ద్రష్టయని తెలిసికొనుము దేహమునకు ఎరుక కారణము ఎటులనైతే భూమి చెట్టు విత్తనముల ఎరుగదో అట్లే పరిపూర్ణము దేహమును ఎరుకను ఎరుగజాలదు. ఏ పరిపూర్ణమయితే శరీరమునే అంతఃబహిర్భాగములందు వ్యాపించియున్నదో ఆప పరిపూర్ణమే జగత్తుయొక్క లోపలను బైటను నిండియున్నదో దానిని తెలిసి కొనుము పై చెప్పబడ్డ శరీరములు రెండును గణనసేయకుము. పరిపూర్ణ జ్ఞానము కలిగిన పిదప ప్రపంచ శరీరములు లేక పోవును.

॥కం॥ ఎరుకెట్టిదో కనుగొనుమా ఎరుకెందున కానబడునో ఎరిగిన మృషయౌ
ఎరుక చనుదెంచు తావును పరిపూర్ణంబనుచునమ్ము పావనతిలకా

ఎరుకెట్టిదో కనుగొనుమా అంటె ఎరుక లక్షణములో పరిపూర్ణమొకటి దక్క సమస్త చరాచర ప్రపంచమంతయు యెరుకయని తెలిసికొనుము. ఎరుకెందున కానబడునో అంటే ఎరుక జగత్తంతయు పరిపూర్ణమునందే తోపించుచున్నది. ఎరిగిన మృషయౌ తనమూలముతాను తెలియునప్పుడు తానేలేక పోవుచున్నది. ఎట్లనగా కలలో దోచిన శరీరము మేల్కొన్న తరువాత ఏలాగు లేకపోవుచున్నదో అలాగే ఎరుక తననిజస్థితిని తెలుసుకొనగా తానేలేకపోవుచున్నది. ఎరుకచనుదెంచుతావును పరిపూర్ణంబనుచునమ్ము పావన తిలకా ఎక్కడైతే ఎరుకపుట్టి లేకపోవుచున్నదో ఆతావే శాశ్వతమై సనాతనమై శివమై యున్నది. అందులోతోపించు సమస్తము అనగా ఎరుక జగత్తులేనిది మాయయని యెరుంగుము. యీ సమస్త చరాచరంబులు

ఆవుత్త బయుటనే కనిపించి లేక పోవుచున్నవి యీ సమస్త చరాచరంబు లకు ఆ ఉత్త బట్టబయలు మూలముకాదు. ఆ ఉత్త బట్ట బయలు సార్వకాలము ఒక్కతీరుగా యున్నది. దానిని తెలియుటకు స్నానము దర్మము కాలము కర్మము నిర్ణయనిమిత్తములతో పనిలేదని భావము. గురు శిష్యన్యాయములో అచలపరిపూర్ణపరబాహ్యము గురువుచూపించడము శిష్యుడు దర్శించడము వరకు ఉండునుగానీ భూగర్భమునందు నీరుకాష్ట గర్భమునందు అగ్ని పాలులో (వెన్న) నెయ్యి తిలలందు తైలము ఎల్లప్పుడు స్వాభావికముగా ఉండియే యుండును గాని యీ వస్తువులను పొందుటకు ప్రయత్నము చేయువారు మాత్రమే పొందగలరు అదే విధమున అచల పరిపూర్ణ పరబ్రహ్మము స్వతఃసిద్ధముగానే ఉండును. పూర్ణ గురువువలన సాధ్యమగును. అచల పరిపూర్ణ ప్రబోధ విధానము జనన మరణ భ్రాంతి రహితము కొరకు నిర్ణయించ బడినది. దీని నిర్ణయము కొరకు అనేక శాస్త్రపద్ధతులు కూడా అనేక ఉపా యములుగా చెప్పబడియున్నవి. అవి అన్నియు యీ బోధకు అనగా జన్మ రహితమునకు ప్రయాణ సిద్ధముచేయుని నిర్ణయించుటకు వీలుగాఎట్లనగా గాలి ఎక్కువ వీచినచో మేఘములను ఎగురగొట్ట గలవుగానీ సూర్యున్ని నిర్మూలించలేదు నీటియందున్న నాచును చేతితో ప్రక్కకు నెట్టగలముగానీ అది పుట్టకుండాచేయగలమా. అదే విధమున ఆత్మదర్శనమునందు బాధ కలుగజేసెడి అజ్ఞానము అనెడి మలమును శాస్త్రములు తొలగించ గలవు గాని నేను అనే అహమును తొలగించలేవు నేనుయనే అహంవృత్తి యెప్పటికి నిలచి యుండును. అట్లు నిలచియున్న అహమును తొలగించుటకు నిర్ణ యమగు అచల పరిపూర్ణ బోధ బోధించుటకు గురునిర్ణయము జరిగినప్పుడు శాస్త్రములన్నియు ఎచ్చటకేగునో నిర్ణయించుటకు వీలులేకుండును. అనగా అస్తికమగు పరిపూర్ణమునందు నాస్తికరూపమగు ఎరుక లేనిదని తెలియ జేయునట్టిది పరిపూర్ణబోధ అనగా లేనిదిలేకపోగా ఉన్నదాన్ని ఉన్నదని తెలియుటకు ఎరుక ఉండదు. అనగా సూర్యుడు ఉదయించునప్పుడు చీకటి ఎటుల ఉండదో మేల్కొరాగా కల ఏలాగులేదో అలాగే మూలములేని గుర్తెరుగు శరీరము ఏమిలేదనంగానే ఉత్త బట్టబయులే ఏమిలేదు. ఇదియే భ్రాంతిరహితబోధ ఎరుకయొక్క పూర్వాపరములు పరిపూర్ణముయొక్క నిజ స్థితి తమ పరిపూర్ణబోధ పరిపూర్ణముగా తెలిపినది పాఠకులు ఇట్టితమ గ్రంథం చదివి భూమబోధను ఆకలింపుచేసుకొని పరమ పదగ్రహీతులయ్యా రని ఆశిస్తూ సెలవు.

శ్రీ మదచల నిజగురు బోధోద్ధారకులు

పాణ్యాం రామిరెడ్డి

బిల్కల గూడూరు గ్రామము



శ్రీ మదచల నిజగురు బోధోద్ధారకులు

**పాణ్యం రామిరెడ్డిగారు**

శ్రీ సద్గురుభ్యోన్నమః

# గురు ప్రబోధ తారావలి

## గురుప్రార్థన

శ్లో॥ గురుర్బ్రహ్మ గురోర్విష్ణు. గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీగురువేన్నమః

శ్లో॥ సంసార వృక్షమారూఢాః పతంతినరకార్ణవే
యస్మా నుద్ధరితే సర్వార్ తస్మై శ్రీగురువేన్నమః

శ్లో॥ అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయు
చక్షుర్ న్మీలితంయేన తస్మై శ్రీగురువేన్నమః

శ్లో॥ అఖండ మండలాకారం వ్యాప్తం యేనచరాచరం
తత్పదం దర్శితంయేన తస్మై శ్రీ గురువేన్నమః

శ్లో॥ స్థావరం జంగమంవ్యాప్తం యత్కించిత్సచరాచరం
త్వంపదం దర్శితం యేన తస్మై శ్రీగురువేన్నమః

శ్లో॥ చిన్మయా వ్యాపితం సర్వం త్రైలోక్యం త్సచరాచరం
అశిత్వం దర్శితంయేన తస్మై శ్రీగురువేన్నమః

శ్లో॥ చైతన్యం శాశ్వితం శాంతం వ్యోమాతీతం నిరంజనం
నాదబిందుకళాతీతం తస్మైశ్రీగురువేన్నమః

శ్లో॥ గుశబ్దస్త్వంద కారఃస్యాత్ రుశబ్దస్తన్నిరోధకః
అందకారనిరో ధిత్వా ద్గురు రుత్యభిధీయతే

శ్లో॥ గుకారశ్చ గుణాతీతో రూపాతీతో రుకారకః
గుణరూప విహీనత్వా ద్గురురిత్యభిధీయతే

శ్లో॥ గురూపదేశితైర్మార్గై ర్మనశుద్ధిం తుకారయేత్
అనిత్యం ఖండయేత్సర్వం యత్కించి చ్చాత్మగోచరం

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్వమశ్యాది లక్ష్యం
యేకంనిత్యం విమలమచలం సర్వదీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం త్వం నమామి

శ్లో॥ బాహ్యమేవ బ్రహ్మం సర్వం పరిపూర్ణమేవశ్శివం సర్వం
నాస్తీతి నిశ్చియుం బ్రహ్మవిశ్విద్వయుంనాస్తి ఇతినిశ్చయమేవహిః

## గురుపరం పరధ్యానం

శ్లో॥ ఆత్మానాత్మ విచక్షంచ కేవలాత్మప్రభోదితే
భూమానంద శరీరంచ బురహానుల్ గురుంభజే

శ్లో॥ దృక్దశ్య ప్రాప్తారహితం నిర్వికల్పం నిరంజనం
పరిపూర్ణ మచల భూమానాదమౌనీంద్ర గురుంభజే

శ్లో॥ కేవలం కల్పనాతీతం సదాసత్తా వివర్జితం
నిర్వికారం నిరాభాసం వేమనార్య గురుంభజే

శ్లో॥ శ్రీ నాగురుస్వామినిత్యం బోధకారణమవ్యయం
భావాతీతం అహంవందే సుఖజ్ఞానైక నిర్మలం

శ్లో॥ నిత్యశుద్ధం నిరాభాసం నిరాకారం నిరంజనమ్
నిత్యభోదం చిదానందం నారాయణంగురుంభజే

శ్లో॥ జనన మరణాదినాశం గురుకటాక్షేణవేద్యం
పూర్ణపూర్ణేననిత్యం పరిపూర్ణేవ భోధిసత్యం

శ్లో॥ శ్రీవేమనార్యేన సాద్యం సాదుభావేన పూజ్యే
సకలలోకైకనాధయు సాదునారాయణేన బోద్య

శ్లో॥ అస్మద్గురు సమారంభం కృష్ణ సాంఖ్యప మద్యమాం
శ్రీ మహావిష్ణు పరియాంతం వందే సద్గురు పరంపరం

శ్లో॥ ఓంకార పీఠ శిద్దాంతం బ్రహ్మ విద్యోపదేశికం
శ్రీ మన్నారాయణం సూర్యం సద్గురుభ్యోన్నమః

శ్లో॥ బ్రంహ్మా విద్యా గురు విష్ణు సూర్యం శ్రీయాజ్ఞవల్క్యం
జనకం శుకంచ సాంధీప మీశంచ కృష్ణంచ
అప్జునం వందే గురున్మే గురుపావకాంతం

శ్లో॥ ఓం నమో బ్రంహాదిభ్యో బ్రంహ్మావిద్యా సాంప్రదాయ
కర్తృభ్యో వంశఋుశుభ్యో మహాద్భ్యో నమోగురుభ్యః

శృతి॥ అవిద్యో పాదికోజీవో మాయో పాదిక ఈశ్వరః
కార్యకారణ విముక్తః పూర్ణభోధోవశిష్యతే

తా॥ దేహమను ఆవరణయందు ప్రతిబింబిత చిదాబాస స్వరూపుడు. మాయోపాది యీ సమస్తము లేనిది వున్నట్లు కల్పించు మాయకు మూలము సగుణ స్వరూపుడు ఈశ్వరుడు (కర్త) కారణము ఈశ్వరుడు కార్యము జీవుడు. ఈ జీవేశ్వరులే జగత్తుకు మూల కారణము. ఈ దంద్వాతీతములులేని కేవలాత్మను గురుముఖమున విమర్శించునదే. సత్యము శివమని తాత్పర్యము.

శృతి॥ ఏకఏవాత్మమంతవ్యో జాగ్ర స్వప్న సుఘప్తిషు
స్తానత్రయ వ్యతీతస్య పునర్జన్మ విద్యతే

తా॥ ఒక ఆత్మయే అవిద్యోపాధితోజేరి (అవిద్యదేహమను ఆవరణ) స్థూల సూక్ష్మకారణ దేహమను ఆవరణములు నేనను బ్రాంతిచే జాగ్రస్వప్న సుషుప్తావస్థలను గురుముఖమున విచారించి మేల్కొన్నవారే భవరోగ హరణులని తాత్పర్యము

శృతి॥ జీవన్ముక్తి తద్విద్వాన్ పూర్వోపాది గుణోత్యజేత్
సచ్చిదానంద రూపత్వా ద్భవే భ్రమర కీటవత్

తా॥ జీవన్ముక్తుడు తనపూర్వోపాదులన్నియు విడచిపెట్టితననిజస్వరూపము గురుముఖమున విమర్శించుకొని తాను సచ్చిదానంద స్వరూపమై సస్వరూపమును గురుసేవకు పాత్రుడైన గురుశిష్యరాహిత్య పరమ పదప్రాప్తి పొందుచున్నాడని భావము.

శృతి॥ జపతపోవ్రతం తీర్థం యజ్ఞోదానం తదైవచ
గురుతత్వం మవిజ్ఞాయ సర్వం వర్ధం భవేత్ప్రియే

తా॥ గురుసేవచే వివేక జ్ఞానము. ఈ వివేకజ్ఞానము నెరుంగక జపము తపము, వ్రతము, యజ్ఞము, యాగము. బ్రహ్మవిష్ణు మహేశ్వ రాధి దైవారాధనలా మొదలుగాగల సత్కార్యాది ఖర్మములన్నియు ముక్తిదాయకములుగాక ఫలకాంక్షచేగాని స్వార్థకముగానేరవు. గురుసేవామృతము గ్రోలి తన్నుతానెరింగి తానుతన వింతలన్ని మప్పృ యని భవరోగహరణులగుదురని తాత్పర్యము

## పంచభూత ఉత్పత్తి క్రమవిమర్శనము - 1

యిట్లు పంచభూతముల సంయోగము చేతనే పంచవింశతితత్వము లయ్యేను. యీ తత్వములచేతనే మూడు గుణములు పంచకోశములు పంచ అవస్థలున్ను యయ్యేను. స్థూల శరీరమునకు యిరవై అయిదు తత్వములు (అనగా) కర్మేంద్రియములైదున్ను జ్ఞానేంద్రియములైదున్ను తన్మాత్రులైదును, పంచప్రాణము లైదున్ను, అంతరేంద్రియములైదును, చేరి స్థూలశరీరము అభిమాని విశ్వుడు అవస్థ జాగ్రతావస్థ అదిదేవత ఈశ్వరుడు. గుణము తామసము లోకము, పాతాళము, రాక్షసులు. చంచారము, సూక్ష్మశరీరము, పందొమ్మిది తత్వములచే వికసింపును. కర్మేంద్రియ సూక్ష్మాంశములు. అయిదు జ్ఞానేంద్రియ సూక్ష్మాంశములు అయిదు తన్మాత్ర సూక్ష్మాంశములు అయిదు అంతరేంద్రియములు నాలుగు చేరి సూక్ష్మశరీరము అభిమాని తైజసుడు అవస్థస్వప్నము అది దేవతబ్రహ్మ సత్యగుణము మర్త్యలోకము మానవ సంచారము కారణశరీరము అభిమాని ప్రాజ్ఞుడు సుషుప్తి అవస్థఅది దేవత, విష్ణు, రాజసగుణము సర్గలోకము దేవతల సంచారము మహాకారణశరీరము అరు తత్వములచే వికసించును. జ్ఞానేంద్రియముల అంశములు అయిదు. మనస్సుచేరి ఆరు తత్వములచే అదిదేవత రుద్రుడు అభిమానికూటస్తుడు. అవస్తతుర్యము గుణము శుద్ద సత్వము (అలోకము) తుర్యాతీతము. తత్వము మనస్సు (జ్ఞప్తిజీవుడు అది దేవత సదాశివుడు గుణము నిర్గుణము) యీలాగు పంచభూతములచే పంచా అవస్థలు యేర్పడి పంచకోశములయందు మగ్నుండై ప్రకాశించు కూటస్థస్వరూపుండగు జీవుడు తనుగాని శరీరముతానని అజ్ఞాన ప్రవృత్తిచే జీవుడనని ఆత్మనని, క్షేత్రజ్ఞుడని తెలివినని భ్రమజెంది విచారదోసముచే

గురుముఖమున విచారించగా బ్రహ్మమునని. యేర్పడుచున్నది. చిత్రకాశ స్వరూపంబగు సాఖ్యంబున జీవుడననిన్ని మానసమున విచారించగా ఈశ్వరు డనని సాక్షి స్వరూపమై విచారించగా బ్రహ్మమునని యేర్పడుచున్నది. చిత్రకాశస్వరూపంబగు సాఖ్యంబున జీవడననిన్ని సప్రకాశ స్వరూపంబున తారకమున ఈశ్వరుడనన్ని స్వయంప్రకాశమున అమనస్కమున సాక్షి స్వరూపమై విచారింపగా బ్రహ్మమునని యేర్పడుచున్నది. యిట్లు త్రివిదములైన చిత్ప్రకాశమున జీవుడనిన్ని సత్ప్రకాశంబున ఈశ్వరుడననిన్ని స్వయంప్రకాశమున బ్రహ్మముననిన్ని త్రివిధ స్వరూపములై ప్రకాశించు సచ్చిదానంద పరబ్రహ్మమును వాచకమున బ్రహ్మముననిన్ని మానశికమున ఈశ్వరుడనిన్ని కాయకమున జీవుడనిన్ని రూప స్వరూపములై ప్రకాశించు స్వయంభవమగు ఈ మూలములేని గుర్రైరిగే శరేరము యేమిలేదు అని అచార్యోపదేశమున విచారించి సత్ చిత్ ఆనందరూపమగు యీ సచ్చిదా నందము కోటి సూట్లకు లేనిదేయని సత్యజ్ఞానామనంతంబగు బ్రహ్మము యేతావున ప్రకాశించి లయమొందుచున్నకీలు ఆ తావుయగు యీ అచల పరిపూర్ణంబగు బట్టబయలును శాశ్వితమై సత్యమై శివమై అనంతమై గురుగుహ్యమై సనాతనమై యున్న పరిపూర్ణలే యని భావము.

## శ్రీ గురు దేవుల వాక్యము - 2

యంత మావులనుజూచి జలంబని బ్రమజెంది లేల్లు, కుందేల్ల వంటి పామరసంమ్మేలనంబగు యీ జగంబు నిత్యంబని తోచుచున్నంత వరకు తోచుచున్నకళ యధార్థములేనట్లు దేహాత్మకజగంబు మిద్యయని విచా రించుచూ గురుకరుణకు మినహా యితర శరణ్యంబు లేదని వుండిజూచిన మహాత్ములకు ఈ జగంబున సర్వవ్యాపారములయందు లోలులై యున్నట్లు కనబడుచున్నను. మనోవాక్కాయ కర్మములకు నంటక కేవలాత్మస్వరూపులై ఈ మూలములేని గుర్రైరిగే శరీరము యేమిలేదని సార్వకాలము గురువాక్యం స్పురింపుచు యీ సర్వము గురుపదసాన్నిద్య బలంబుచే జరుగుచున్న కీలు కనుగొని సదా అచంచల స్వరూపులై శాశ్వితమై శివమై సత్యమై సనాత నమై పరిపూర్ణాచలాబ్దిలో లయమైయున్న భద్రమూర్తులని తీర్పు

# గురు వాక్యము - 3

కన్నులచేత కనుగొనుచు వీనులచేత వినుకొనుచు. వాక్కుచేత భాసింపుచూ కరములచేత కర్మ (లేక) పనిచేయుచు పాదములచే నడచుచూ అంతఃకరణ వృత్తులచేత వికసింపుచున్నది (అనగా) దేహ మార్థము ఆత్మ అర్థము ఒక్కటే ఆడుచున్నది. గాన దేహమర్థము ఆత్మ అర్థము ఆత్మయను పదార్థములేక దేహము చలించదు గనుక యీ పరమార్థము దేహములు రెంటిని ఆడించు హరుడు మూల కారుణుండు హరి ఆజ్ఞలేక ఆకులల్లాడవు అని వున్నది, ఈ సర్వమునకు మూలకారణం బ్రహ్మమని తెలియుచున్నది యీ బ్రహ్మమును అరచేతి యుసరికాయల రీతి తెలుసుకొని తెల్పెడు పెద్దలగు బ్రాహ్మణోత్తముల సేవచే తెలియవలయునని భావము.

# తీర్పు - 4

తనవలన తోపింపబడు యీ పంచభూతాకారమైన దేహాది చిత్ర విచిత్ర రూపములే కలవని తోచేది యున్నంత వరకు ప్రపంచమున్నది. తోచేది మునిగిన సర్వము మునుగుచున్నది కలలో కనుపించిన యినుప గొలుసుతో కట్టివేయబడిన యేనుగు మేల్కాంచిన గొలుసువుండి యేనుగు పోయినదన్నమాట యెంత సత్యమో యీ జగత్తు ఉనికియు జగత్తు అబద్ధమనియు. జ్ఞానమునిబద్ధ యనియు అనగా పరబ్రహ్మముసత్యమనిచెప్పుటే అసత్యము నారి కేలసలిలముభంగి స్వప్నానందమును మూలములేకనే సర్వముతోపించుచూ లేక పోవుచున్నది యీ బాహ్య ప్రపంచమును కంటి దృష్టిచే తిలకింపుచున్నను కన్నులు యేముఖమును నంటియున్నవో ఆముఖమును కన్నులు తెలియజాలని తెరగున సర్వము గుర్తెరుగుతూ విమర్శింపుచున్న తన వృత్తాంతము స్వయంభో చతురానన అనుశృతీ ప్రకారము ఈ మూలములేని గుర్తెరిగే శరీరమే సర్వసృష్టి స్థితిలయములకు కారణమై పూర్ణనాభియను పురుగు తననాభి నుండి అనేక తంతువులను ధారములచే పలఅల్లుకొని సంతోషపడి తుదకు ఆవల యందే మృతినొందు తెరంగున ఆచార్యోపదేశముచే విచారించి ధన్యులగుదురని తీర్మాణము.

## తీర్పు - 5

శ్లో॥ దగ్ధశ్య దహనంనాస్తి పక్వస్యపచనం యదా
జ్ఞానాగ్ని ధగ్ధదేహశ్య నచశ్రాద్ధం నచక్రియా
(పైంగోపనిషత్తు) (శృతి ప్రకారం)

తా॥ బ్రహ్మమేతానని యెడి జ్ఞానాగ్ని వలన దేహమేనేననెడి భ్రాంతిచేశించుననగాన జ్ఞాని జ్ఞానాగ్నిదగ్ద శరీరుడనబడును అగ్నిలోకాలి బూడిదగా పోయిన వస్తువును మరల కాల్చుటలేదు. అట్లు జ్ఞానాగ్ని వలన దేహమేనేననియెడి భ్రాంతినశించిన జ్ఞాని మరణించిన తరువాత అతని స్థూలశరీరమును మరల స్మశానాగ్నిలో దహనము చేయరాదు. అతనికి తిలోదకాది శ్రాద్ధాదిక్రియలు కాని పిండప్రదానాది క్రియలు గాని చేయరాదు. అయితే అతని శరీరమును భూమిలోచేర్చి సమాది క్రియలు చేయువలయును.

## తీర్పు - 6

ప్రతియొక అవతారమును ఒక్కొక్క పేరుతో ఒక్కొక్క అవతారమును ధరింపుచు క్షణభంగురంబగు ఈమూలములేని సుర్తెరుగు శరీరమను ప్రజ్ఞానము ఒకచోట సకల శాస్త్రకోవిదుడనిన్ని సంతోషింపుచు వేరొకచోట నాకేమియు తెలియదనిన్ని చింతుంపుచుండు ఇట్టి సుఖదుఃఖములకులోనై యుండు యెరుకను సుస్థిరమని తలంచక దీని సర్వస్వమును రూప స్వరూప స్వస్వరూపములను గురుముఖంబున విచారించి దీని కిన్యంబై దీని వింతలు దేనందున జరుగుచున్నవో అద్దానిని గురుకృపావ లోకమున వుండజూచి పొందు పరుచున్నవారే పరిపూర్ణులు జనన మరణ ప్రవాహమును దాటిన పరమపావనులు (కాని) యెరుక మాయాజాలంబునకులోనై సుఖదుఃఖ జరా మరణములనుభవించు భ్రాంతిసహిత పామరులకు అందరానిదని భావము.

## తీర్పు - 7

నాల్గు పక్షములయందు నాల్గురంగులచే వికసించేడి గ్లాసుస్తంభములో యిమిడించు దీపము యెదుట నిలబడి తిరుగుచుండిన అందు ఒక

పక్షమందున్న రంగు వికసింపుచున్న తక్కినరంగు అందులోనే మరుగై యెట్లు మారుచుండునో అట్లేయీ జీవుడు వుపాదిగతుడై స్థూల సూక్ష్మ కారణ మహాకారణ శరీరములకు లోనై జాగ్ర స్వప్న సుషుప్తి తుర్యము లనియెడు అవస్థలనుభవించు వుపాది గతుడైన జీవుడు ఆవరణగుణములచే మారు ఈ మూలములేని గుర్తెరిగే శరీరము వేరుగాక అవస్థ యెక్కడనుండి యొరావడము తిరిగి విడిపోవుచున్నదను భేదములేక ఈ నాల్గు అవస్థలు మూలము లేని గుర్తెరిగే శరీరము యేకంబై గ్లాసు స్థంభమువలె సర్వదేశ సర్వకాల సర్వావస్థలు అన్నియూ ఈ యెరుకై యుండి అన్నిటియందువున్నది. అన్నిరూపములైనది అన్నిటిని గుర్తెరిగే సాక్షి చైతన్యముగా తోపించు యీ యెరుక మాయా జాలము యెందులో కాన్పించి లయమొందు స్వభావ ముగల ఈ మూలములేని గుర్తెరిగే శరీరము యేమిలేదు అని గురుకృపావ లోకనముచే తావుయగు పరిపూర్ణాచల పరమ పరమునందు తోపించిన దంతయు ఇంద్రజాలమని యెరింగినవారే భ్రాంతి రహిత పరమ పావనులని భావము.

## తీర్పు - 8

ప్రేమమయ చిత్రనాటక లీలావినోదంబగు జగంబు మహా దృష్టిచే గాంచి సుఖదుఃఖముల మగ్నత నొందు మనస్సు స్థిరత్వములేక జాగ్ర స్వప్న సుషుప్త్యావస్థ త్రయంబులచే అప్పటి కప్పటికి మారుచుండునవి గావున అట్టి మర్మము సద్గురు కృపావలోకనముచే కనుగొని యండమావుల జలంబుచే తృష్ణ తీర్చుకోలేని చందంబున తేల్లు కుందేల్లు ఆశపడి వృధా శ్రమ నొందు చందంబున పారబడక సుఖదుఃఖంబుల కాస్పదంబగు మనో వృత్తుల కాస్పదంబగు జీవేశ్వర బ్రహ్మల కతీతంబగు పరిపూర్ణాచల పరమ పదంబును సూచనామృత దర్శిత సువిచార సంపన్నుడై వేచిన మనంబుచే జరిగెడి వృత్తి మృదంగము - మొదలగు వాద్యంబులు. స్వప్రయోజనకారి కానేరని చందంబున తీర్మాణమై తను తనువు తన వింత గంధర్వానీకము పగిది. అనగా వేశ్యప్రేమ పగిది నెరింగి వాచ మానసిక కాయముల కతీ తంబై సర్వమును గుర్తెరుగు చైతన్యము. యీ మూలములేని గుర్తెరిగే శరీరము యే తావున ప్రకాశింపుచున్నదో అట్టి తావును సద్గురు కృపావలోక నమున నెరిగి స్థానబలిమే కాని తనబల్మికాదని యున్న అర్యుల తీర్మాణము

యెరింగి. యీ సర్వము తనలో జరుగుచున్నను దాని వింతలకులోనుగాక దానినంటక సర్వముతోస్తూయున్న సత్యముగాదని మిథ్యని యెరింగి సార్వ కాలము ఓక్క తీరుగా యున్న ఈ అచల పరిపూర్ణమైన యీ యుత్త బట్టబయలగు పరమపదవాసులే. జరామరణ, భవభయ భ్రాంతిరహిత పరమపావనులని తీర్మాణము

# తీర్పు - 9

కొందరు తత్వజ్ఞులు మానవునిలో ఉండబడిన దుర్గుణములు వదలక పోతే మానవుడు పవిత్రుడగుట యెట్లు. మానసేంద్రియములు సాధనలేక అవ్యామోహమునుండి వీడబడుటయెట్లు. అనుభావనచే మౌనము. ధ్యానము, యోగము, తపస్సు వ్రతములు ఆసాదనాది మొదలగు నియా మకములుండవలయునని వ్రాశియున్నారు. మానసేంద్రియములే. స్వయం భవులై నటియుంచుటగాని తన్నువదలి వకదాని యందు కట్టుబడియున్న యెడల తాననుకున్నటుల పై నియామకమగు సాధనలచేత్రిప్పవలసినదే మనో బుద్ధి చిత్త అహంకారములకు ప్రభువగు తానెటుల ఆజ్ఞాపించిన అవి అటుల ప్రవర్తింపుచుండిన ఆకీలుగానని ప్రమాదముచే సాదనాది నియామక ముల కోరవలసి వచ్చెను. కానీ విమర్శించిచూచిన అడవికి మోసిన కట్టెల చందమే బాహేంద్రియముల నాడించు అంతరేంద్రియములకు ప్రభువగు తానను చేతనా స్వరూపమును నాడించు చైతన్య స్వరూపమును గానని భ్రమయే పై నియామకముల పురికొల్పుట కాస్పదము వేరుకాదు. ఇట్టినియామకముచే యేదోనొక మహత్తు పొందనూహించిన వెనుక అది వరకు తాననుకున్నది కళయని వుళ్ళక్కియని యేర్పడుచున్నది. కానీ కలలో యున్నప్పుడు ఆయ్యది కలయని వుల్లక్కియన యేర్పడనట్లు తనువు తనుతాను తన వింతకలయై నదిగానక యెన్నిసాదనాది నియమములచే విలసిల్లినను చివరకు కలసౌభాగ్యమేగాని స్వప్నమయమైన తనుత్రయము లతో కూడి భవభయభంధములచే విరాజిల్లు తానుతను తనువుగానిచైతన్య స్వరూపముకతీతమై సార్వకాలము సర్వము తనలో వుండినను అంటక మూలములేని గుర్తెరిగే శరీరమను యెరుక జాలకతీతమైతావై అవితాను గాకవున్న అచలపరిపూర్ణమును గురుకను సాజ్ఞచే మేల్కొని విమర్శించివుండ

చూచి లేని అక్షి సాక్షి సర్వసాక్షి త్రివిధ సాక్షి జ్ఞానాతీతమగు పరమ పద సామ్రాజ్య పదమున విరాజిల్లు భవబంధమోక్ష భ్రాంతిరహిత జన్మమరణ దుఃఖ విరహితులని తీర్మాణము.

## తీర్పు - 10

శరీరములేని అశరీరియగు గురువు శరీరధారియగు తనకు యేలాగు బోధించెను, వివరము తెలుపుమనిరి. అశరీరియగు గురువు ఒకరు గూర్చుండి భోదింపు చున్నారనియు శరీరధారియగు శిష్యుడు ప్రక్కన గూర్చొని గ్రహింపుచున్నాడని భావముతో యెంత విచారించినను పై ప్రశ్నకు విమర్శకానేరదు. ఆత్మ దేహముతో కూడుకొని శరీరధారిగా నటియించు తనచే సమస్తము యేర్పడుచున్నది, యీ యుత్త బట్టబయలు అను గురుపదము యెరుగదు. అందులోకాన్పించు పరమగురుని ఆజ్ఞలేకదేహాత్మ పరాత్మలు. కదలికలేనివేయగును. తనువు ముఖమున కాన్పించుశబ్ద రూపమగు మాటలు విచారించిన ఆట్టిమాట మానసమున నిశ్శబ్దముగా వెలు వడుచున్నదిగానీ బాహ్యముఖమున యేలాగులేదో అట్లే మానసమున తిలకించి చూచినయేమి చెప్పుటకు నా మనస్సుకు రాలేదనితపబడుచున్నాడు గదా. అప్పుడు చెప్పుమాట మానసమునకు కూడా వేరొకచోటనుండియే రావలసినదేకాని. మానసమున సహా మాటలేని దైయున్నది. బాహ్యాంతరము లయందు. మాట కాన్పించుచున్నను విచారించి చూచిన మాటకు బాహ్యాంతరములు బాటయైయున్నది. హృద్వీదికి మాట యెచ్చోటనుండి వెలుపడుచున్నది. విచారించిన అయ్యది. ఆలోచనయై యున్నది. ఆలోచనమను నేత్రమునకు గోచరింపజేయు పరమ గురు సూచనా మృతముచే వెలువడవలయును. ఆత్మానాత్మపరాత్మలై ప్రకా శించు తనకు పరమగురుఆజ్ఞ సర్వదా శరణ్యంబైయున్నవారే విదేహ ముక్తులేస్వస్వరూప సంధానులు ఆచంచల భక్తిపరవశులై శాశ్వత సానిధ్య పరవశులని భావము.

## తీర్పు - 11

భగవద్గీత బ్రహ్మసూత్రము ఉపనిషత్ బాష్యంబులును యివి మూడు

ప్రస్థానత్రయములని యీమూటియందుగల శ్లోకములను తాత్పర్యముచే యేర్పడుపేర్లు చదువుకొని సంభాషించు మాటయే మాటకాని తక్కినవి లోకుల మాటలు కాకుల కూతలని పెద్దల తీర్మానమగుటచే, యీ ప్రపంచములోని వారలు గీతాసూత్ర బాష్యములను యామారక చదువు. తున్నారుకాని స్వార్థకమేమీ. భగవద్గీతయను. గురువాక్యమేదియో యందుకు ప్రతిసూచకంబగు బ్రహ్మసూత్రమును. జ్ఞానవాక్యమేదియో కర్మవాక్యమును ఉపనిషత్ బాష్యమన నేదియో. గురు ముఖమున ఉండ జూచిన బాహ్యాంతరముల కవ్వలి. అంతరాంతరమునకు గురువాక్య సానిధ్యముచే అంతరంతరమున నిశ్శబ్ద ప్రణవంబగు బ్రహ్మసూత్రమై విరాజిల్లు కీలును తత్సంబంధమగు బాహ్యమున శబ్దప్రణవంబై విరాజిల్లు మాటగానక యెన్ని గ్రంధములు చదివి శ్రమనొందుచున్నారు. నిశబ్ద శబ్దములకు ఆదారమగు భగవద్వాక్యము నిజగురు కృపకు పాత్రులై వుండజూచి భవభయ భంద ముక్తులై భ్రాంతివీడి పరిపూర్ణాచల బట్టబయలై యున్నవారే జనన మరణ రాహిత్యులని భావము.

## తీర్పు - 12

గీ॥ నిన్నుజూచి నేనితన్ను తామరచు
తన్నుజూచెనేని విన్నుమరచు
యేవిదమున నరుడు యెరుగునిన్ను
తన్ను విశ్వదాభిరామ వినురవేమా.

బాహ్య ప్రపంచమునందు మస్మృత జెందినపుడు అంతరములో యేమి జరిగినది తెలియదుఅది అపుడు అచ్చటలేదు. గనుక అది అచ్చట లేక పోయినను జరిగెడు వర్తమానము. దేనిదో కనుగొనుము యెరుక అంతరమున మునిగినపుడు బాహ్యమున జరిగెడి వర్తమానము యెరుగదు, బాహ్య అంతరములందు మునిగెడి యెరుకనాటకమును. యేదిగనుగొనునో అట్టి మర్మమును ఉండజూచి శాంతిచేనున్నవారె దేహాభిమాన రహిత స్వస్వరూప సంధానులై భవభంధవిముక్తులై మృతిలేని బ్రతుకుగల భద్రమూర్తులని తీర్మాణము.

## తీర్పు - 13

పృద్వీతత్వములు, కర్మేంద్రియములు, జలతత్వములు, జ్ఞానేంద్రియములు అగ్నితత్వములు, తన్మాత్రలు (లేక) విషయాదులు వాయు తత్వములు పంచప్రాణములు ఆకాశ తత్వములు అంతరేంద్రియములు అంతు ఇరవై అయిదు తత్వములు కలశి స్థూలశరీరము జీవుడుచేరి ప్రకాశింపుచున్నది. జీవుడులేని శరీరము శరీరములేని జీవుడు ప్రకాశింపజాలవు అవియేలాగు అనగా జాగ్ర, స్వప్న. సుషుప్తి తుర్యముల యందును. దేహము లేక జీవుడు లేక ప్రకాశింపజాలడు. అందులకే ఉపాదిగతో జీవహః మాయోపాదిక ఈశ్వరశ అని వున్నది వేదాంతడిండమము యందు

కం॥ భయము సుమీ అజ్ఞానము భయముడిగిన నిశ్చయంబు పరమాత్మనిదే లయముసుమీ యీ దేహము జయము సుమీజీవుడనుచు చాటరవేమా

## తీర్పు - 14

భయోత్పాతంబులకు మూలము. మలమూత్ర . సంజనింతంబగు ఈ శరీరము నేను అను మనోచాంచల్యములగు అజ్ఞాన ప్రవృత్తి గురు కరుణచే నిర్వికారమై చూచు స్వస్వరూపంబున కతీతంబగు పరమాత్మ స్వరూపులకు యిక భయము గలదా. జీవత్వాది మలిన స్వరూపంబగు ఈ మూలములేని గుర్తెరిగే శరీరమునందు వాంచగలదా. గురుమూర్తి కరుణచే వుండ జూచిన భవభయబంధ భ్రాంతిరహిత పరిపూర్ణులగుదురని పెద్దల తీర్మాణము

## తీర్పు - 15

ఆశా సంహరణంబు మోర్మియును ఉధత్యాగంబు యద్వేష వాంచా సూన్యంత్వంబును సత్యమున్. బుధనుతాచారంబు. సత్సేవయున్ ఉభయ శ్రీ శాలిత్వము ధీనులందు కృపయున్ శిష్టావలికిన్. ధర్మమున్ పెద్దల అజ్ఞాను సారము వర్తింపుచూ తత్సేవచే స్వస్వరూప దర్శిత జ్ఞాన ప్రకాశితులగు సుజనులు అశ వుద్రేకము. దుష్టబుద్ధిలేనివారై దృష్టులకు సహా హితోపదేశము చేయుగలనేర్పు త్యాగము గలవారును నై సర్వులయందు

సమదృష్టియు దీనుల యెడ కరుణయు ఆశ్రితులకు యశస్సును చూపు ప్రవర్తనులై యున్నవారె పుత్తమోత్తములనియు పుత్తములనియు అదము లని, అదమాధములని నాల్గు రకముల పురుషులని. అధమాధముని లక్షణములు. తానునష్టపడి. ఒకరికి నష్టము కలుగజేయువారు అధముడు తాను బాగుపడి ఒకరికి బాధ కలుగు జేయువాడు ఉత్తముడు. తాను బాగుపడి ఇతరులను బాగుచేయువారు ఉత్తమోత్తములు. తాసునష్టపడి యైన ఒకరిని బాగుచేయువారే ఉత్తమోత్తములని తీర్మాణము

## తీర్పు - 16

బాహ్యమున కామ క్రోధ లోభములచే చిద్రూపముగా చెలంగుచు అంతరమున మోహమదమాత్సరములచే ప్రకాశముగా వికసింపుచుండు. భ్రమరూపమగు యెరుక నాటకమునకు అహర్నిశములోనుగాక శాశ్వితమగు గురువాక్యా మృతముగ్రోలి. ఈ జగత్తుతోచుచున్నంతవరకు అంతర బాహ్యములయందు గురుకృపాలంకృతుడై శాశ్విత నిలయ పరమపదవాసులే యని భావము.

## తీర్పు - 17

నీటి బుడగలవంటి ఈ యవతారముచే. మనవలె యెంతరో వచ్చి మరుగగుచున్నారు. కాని యెందుకు వస్తిమి యేమిచెయ్యవలె చివరకు వచ్చిన మనమేమయ్యేదము వుండేదియేది. అని తిర్మాణము పొందడమే దుర్లభమై యున్నది. పెద్దల కరుణచే అట్టితీర్మాణము పొందితిమని మాటలచే ఉప్పొంగక మరుపు తెరుపులచే మునుంగక ఉన్నయదార్థమును సద్గురు కృపకు పాత్రులై శాశ్విత నిలయ పరమపద వాసులేయని బావము

## తీర్పు - 18

ఆ చెప్పులోనిరాయి. చెవులోని జోరీగి, కంటిలోని నలుసు, కాలి ముల్లు ఇంటిలోనిపోరు యింతంతకాదయా విశ్వదాభిరామ వినురవేమా.

అను ఆర్యవచనమునకు మామూలుగా ప్రాప్తించు శరీరావస్తలు. గృహకల్లోలములని భావించుచున్నారు కాని హరిషడ్వర్గముల అవస్థలని

యెరుంగరు. కన్నులయందు వికసించెడు కామమే నలుసైయున్నది. వీనులయందు వికసించెడు క్రోధమే యీగయ్యైయున్నది. మాటయందు వాక్కునందు వికసించెడు లోభమే రాయ్యైయున్నది. ఇంటిలోని పోరు అనగా హృదయమునందు చిత్తమే మోహమై బుద్ధిచే మదము మానశికమే మాత్సర్యముగా మారి అహంకారమైనతాను స్వక్రమముగా నడుచుటకు కాలిలోముల్లువలె కంగారు పడుచుండుట యనియే భావము. తన్మాత్రయ పొత్తుతో యిట్టి తిప్పలకు లోనైన యీ మూలములేని గుర్తెరిగే శరీరమే తాను అను భ్రమ గురువాక్యముచే విమర్శించిన పరిపూర్ణులకు కన్నులున్నను కామములేక వీనులున్నను క్రోధములేక వాక్కుయున్నను లోభము లేక చిత్తము యున్నను మోహములేక బుద్ధియున్నను మదములేక మానసమున్నను మత్సర్యములేక ద్వయ దోషరహితులై అందరివలె అన్య దృష్టికి కాన్పింపక సర్వదా సర్వము వుండియు లేనివారఅగుటచే శరీరము లేని అశరీరులని భావము

## తీర్పు - 19

సతికైదు ముల్లు గలవట పతి విప్పును రెండుముల్లు భలవంత ముగా సతిపతులిప్పుదురొకముడి రతివేలల రెండుముల్లు రమణికి వీడున్

ʼ ఆత్మపురుషుండు దేహంబునాలిగావె యన్నట్లు ప్రకృతి స్వరూపం బగు దేహమే ఆలుగాను దీనికి కర్తయగు ఆత్మయే భర్తగాను తీర్మాణమై యున్నది. ప్రకృతి స్వరూపమగు సతికి చక్షు, శ్రోత్ర, ఘ్రాణ, రసత్వాక్కు అయిదు విషయములగు ముల్లుగలవు. నేత్రస్థానము వాక్కుస్థానము అను రెండు ముల్లును ఆత్మస్వరూపుడగు తాను తన తలంపుచేత విప్పు బాహ్య ప్రపంచమున రూపములుగాంచుచు భాషింపుచుండును. సతిపతు లిప్పుదు రొకముడి యిరువురును కలిసికాని నాసిక స్థానమగు యొకముడి విప్పుచూ శ్వాసనిశ్వాస లాడింపుచుండు జ్ఞానాజ్ఞానములు రెండు కలశి వికశింపు రతియందు త్వక్కు శ్రోత్ర రెండుముల్లువీడి యుండును అందున బట్టియే ఆసమయంబున వినవలయునను తలంపులేక పోయినను బాహ్య ప్రపంచమ్మున గల శబ్దంబులు గ్రాహ్యమగుచుండును గ్రహింపవలెనను తలంపు లేకున్నను స్పర్శచేత తనువున అంటిన వస్తువులిట్టివియనియేర్పడు

చుండును యీ విధముగా దేహాత్మ విషయములు యెరుగబడుచుండునని భావము

# తీర్పు - 20

జాతశ్యమరణంప్రువ జీవహింసో అహింసో పరమదర్మః (అనుశృతికి అన్వయము) యీ ప్రపంచంబున కొందరు మాంసబక్షణీయంబే జీవహింస యనియు అదిమాని శాఖా అన్నము భుజించువారే అహింసో పరమ ధర్ములని బావింపు చున్నారు. జీవుడు యెనుబదినాల్గు లక్షల జీవరాసులయందు వికసింపుచుండుననగా

క. వృక్షము ఇరువది లక్షలు పక్షులు పదిలక్షలుదక భవనవ లక్షలన్ లక్షత్రిదశమి పసుక్రియ లక్షలు పదకొండు నాల్గులక్షలు నరులున్

ఇరువది లక్షల వృక్షజాతులందును, పదిలక్షల పక్షిజాతులందును తొమ్మిది లక్షలు నీటి జాతులందును. ముప్పది లక్షల చతుష్పాద జంతువుల యందును. పదుకొండు లక్షల కీటక రాసుల యందును యిట్లు యెనుబది నాలుగు లక్షల జీవరాసులయందును జీవుండు ప్రకాశింపుచుండ అందులో కొన్నిరాసులను భుజించుట తప్పు నియు మరికొన్ని రాసుల భుజించుట తప్పుకాదనియు భావించుట పొరపాటుగాయున్నది. పంచ భూతము లెరుక కూడి ప్రపంచక రూపకమైనది. అన్నట్లు శబ్ద, స్పర్శ రూప రస గంధములతో వికసించు పృదివితోను. శబ్ద శ్పర్శ రూపరసముల నాల్గుగుణముల వికసింపు జలముతోను సబ్ద స్పర్శ రూపములను మూడు గుణములతో వికసింపు అగ్నితోను శబ్దస్పర్శ రెండుగుణములతో వికసింపు వాయువుతోను శబ్దగుణము యెకగుణముతో వికసింపు ఆకాశముతోను యిట్లు గుణమార్పుగల పంచభూతములతో యేర్పడిన యెనుబదినాల్గు లక్షల అవరణములతో వికసింపు జీవుండు ఒకరాశియందుండు గుణము మరి యొకరాశి యందెట్లుండును. శృతి సావాసదోస గుణానుభవంతు అని యున్నది. ఆవరణముల యందుండు గుణభేధీములగాంచి జీవుడన్ని రాసులయందు సమానముగా వున్న వివరము. కానక కొన్నిరాసులను భుజించుట తప్పని మరి కొన్నిరాసుల భుజించుట తప్పుకాదని తలంచుట జీవస్వరూపము కానని ప్రమాదమేనని మరియేమియుకాదు. జీవుడు కొన్ని

రాసులగు అవరణముల యందు బాహ్యమున శబ్దాదిక ప్రణవ మాత్రుండై వికసింపుచుండును. మరి కొన్ని రాసులయందు అవరణమునందట్లు కాన్పింపకుండుటచే బాహ్యమున శబ్దాది ప్రణవంబై వికసింపబడుచుండు రాసులే జీవరాసులనియు విభుజింప కూడదనియు తక్కినవి జీవరాసులు కాదనియుఅవిభుజించినతప్పు లేదనియు భావింపుచున్నారు. ఒకచోట బాహ్యమున శబ్దప్రణవంబై వికసించుట మరియొకచోట అట్లులేకుండుట అవి అవరణ దోసమేకాని జీవునికిగల మార్పుకాదు. యెట్లన మట్టిపాత్ర యందున అమర్చబడిన దీపకాంతి బాహ్యమున కానరాకుండును. గ్లాసు పాత్రయందు అమర్చబడిన దీపకాంతి బాహ్యమున ప్రజ్వరిల్లుట యేలాగుననో ఆలాగున పంచభూతములతో యేర్పడు జ్ఞానేంద్రియ పంచకంబుగల అవరణములయందు గ్లాసు పాత్రలోని దీపమువలె జీవుడు బహిర్ముకంబున వికసింపబడుచుండును. అట్లు జ్ఞానేంద్రియ పంచకంబంటని అవరణములయందు మట్టిపాత్రలోని దీపమువలె జ్ఞానేంద్రియ పంచకంబంటని అవరణములయందు జీవుడున్నాడని యెట్లు నమ్మిక అని పొరబడకుము. జీవుడేరాశి యందు అంటియుండునో ఆ రాశి సృష్టి, స్థితి, లయములచే వికసింపబడుచుండును. అదియే జీవుడున్నాడని నివర్శనము. యిట్లుండుటచేతనే భాగవతమునందు ప్రథమ స్కందము నందు సమస్త జీవరాశులయందును జీవుడు కలుగుటంజేశి జీవునికి జీవుండే జీవిక యగుచుండునని తీర్మాణించియున్నది. అది గానక గుణభేదములచే వికసింపబడు ప్రపంచమున పంచభూతములచే యేర్పడు అవరణ మార్పులం చూచి సంతసించువారికి యెట్లు పరమగురుని కృపకు పాత్రుడు కాని వారికి నిశ్శబ్ద ప్రణవంబై ప్రకాశింపు త్రిపుటియగు జీవాత్మ స్వరూపంబెట్లు కాన్పించును. హింస, అహింసల తీర్మాణము యెట్లు యేర్పడును. మాంస భక్షణజేసిన జీవహింస కులమనిన్ని, అదిమాని శాఖాహారము భుజించిన అహింసో పరమధర్మలనిన్ని గర్వించి యుప్పొంగకు. మీ కిష్టంబగు పదార్థ మేదైనను భుజింపక వదలుము. మీ కిష్టమున్నదే భుజింపుము. కాని హింసరూపంబేదియో, అహింస రూపంబేదియో శ్రీ సద్గురు కృపకు పాత్రులై వుండజూచి కృతార్థుడవు కమ్ము.

# తీర్పు - 21

జాతశ్య మరణం ధృవః జీవహింసో పరమ ధర్మహః అనగా పుట్టినవి గిట్టుట నైజము కాని పుట్టుగిట్టుటలచే నీ స్వరూపంబగు జీవాత్ముడవగు టచే హింసయైయున్నది. శ్రు॥ ఉపాదిగతో జీవః అనగా ఉపాదియగు అవరణ ఖండితమే హింసయైయున్న కీలుగానక తనకల్పితమే తనకు బద్ధమై హింసస్వరూపమై యున్నది. నీవుగాక నీకన్యంబగు ఈశ్వర దృష్టిచే తిలకించి చూచిన అజ్ఞానావృతమై నేను జీవుడను, నేను ఈశ్వరు డను. అను భ్రాంతియే కారణమై యున్నది. జరామరణ రహితమగు పరమపదంబున రూప స్వరూప స్వస్వరూపంబులచే మారుతనవింత. ఆచార్య స్వాముల వారి సేవామృతముచే విచారించి జాతశ్యమరణంధృవః అను దేహ తత్వమేదియో పుట్టుగిట్టుటలచే వికసించు జీవతత్వమును మరుపు తెరుపు లచే వికసించు యీశ్వరతత్వమును సంకల్పవికల్పములచే మారుచు విక సించు బ్రహ్మ స్వరూపమును యేదియో సర్వంఖలు విదం బ్రహ్మమనుశృతి ప్రకారం సర్వము బ్రహ్మమేనని వేదోప నిషత్తులయందు చెప్పబడియున్నది. యిది యిన్నిగాక ॥శ్రు॥ స్వయంభూచతురాననా అను శృతి ప్రకారము విచా రించిన అవిద్యమాయ, విద్యామాయ, మహామాయ, మూలమాయ యను లేని ఈ మూలములేని గుర్తెరుగు శరీరము యేమిలేదు. అను తీర్మాణము లేక అనేక హింసలపాలై మృతినొందుచూ అజ్ఞానాందకారులై కలవలపడుచూ దుఃఖసాగరమున మునుగుచూ తేలుచూ దరిగానరైరి. కాని ॥శృతి॥ కలాస్మరణాను ముక్తిః అనుశృతి ప్రకారం మేల్కువరాగా కల యేలాగు లేదో ఈ గుర్తెరిగేశరీరము. యేమిలేదు అని వినంగానె పుత్త బట్ట బయిలే యేమిలేదు. అని శ్రీశివరామ దీక్షిత గురువర్యులవాక్యము. ఈ తీర్మానము లేక అనేక హింసలపాలై మరణ జననముల బొందుచూ అజ్ఞానాందకారులై కలవరపడుచూ దుఃఖసాగరమును మునుగూతేలుచూ దరికానరైరి. కాని మరుపు తెరుపులులేని పరమపదమున దేహాత్మ పరాత్మల మూలము విచారించి నిన్నునూ నీయభిమానమును నీమానమును ఆ నీవు రాక యున్నపుడు వచ్చినపుడు నీవులేక పోయినపుడు యేదిశాశ్వితమై సనా తనమై పరమై యదిష్టానమైన ఈ యుత్త బట్టబయలున విమర్శించుకొని భవభయ ఖంద విముక్తులై అహం రాహిత్యులని భావము.

## తీర్పు - 22

బాహ్యాంతరములకు అతీతంబగు గురువాక్యము. అంతటనిండి నిబిడీకృతమై యుండియూ ఆ సాజ్ఞ యిట్టిదియని యేర్పరచుటకు ఈ పాంచ భౌతిక శరీరము మూలమైయున్నది. గాని విచారించి చూచిన ఈ శరీరము గురువాక్యముగాక, గురువాక్యము శరీరముగాక, యీ రెంటికి సంబంధములేక నిమిత్తమాత్రముగా యేలాగుయున్నదో అలాగు మనమీ ప్రపంచమునకు జన్మమెత్తి వచ్చుటకు తల్లిదండ్రులును అలాగే నిమిత్త మాత్రులై యున్నారు. యెట్లన గురువాక్యము యిట్టిదని యేర్పడుచు టకు శరీరమును బాటద్వారా వెలువడుచున్నది. అట్లే మనమీ ప్రపంచము నకు తల్లి దండ్రులను బాట ద్వారా వెలువడశియున్నది. గాన విచారించి చూచిన యెవరికి యెవరు సంబంధము లేకనే యున్నది. విమర్శలోభము చేత మనలో అంకురించిన భ్రాంతియను లతచే బంధింపబడి చివరకు దుఃఖ సాగరమున మునుగుచూ తేలుచూ దరిగానక తల్లడిల్లుచున్నారు. సద్గురు కృపావలోకనమున మేల్కొవయను శస్త్రమును చేపట్టి బంధితమగు భ్రాంతి యను లతను ముక్కలు ముక్కలుగా ఖండించి సుఖదుఃఖములులేని జరా మరణములుగాని యెరుక మరుపులను తెరలులేని గురుశిష్యులను ద్వంద రహితమైన పరమగురుని కృపావలోకనముచే యీ సర్వము కలగాంచి మేల్కొన్న కలలేని చందంబున పరమపదమున లేని యీ యీవట్టి యెరుక జగంబు గుట్టుగా గురుగోప్యమున గురుగొని భ్రాంతిరహితమైన పరిపూర్ణా నంద నిలయమే శాశ్వితశరణ్యంబై యున్నవారే ధన్యులని పరమ భాగవోత్త ములను బ్రహ్మబోత్తములని తీర్మానమైయున్నది.

## తీర్పు - 23

శ్లో॥ బ్రహ్మలోక తృణీకారో వైరాగ్య స్యావధిర్మితః
దేహాత్మవత్పరాత్మత్వ దార్ఢే బోధస్వమాప్యతే॥

బ్రహ్మలోకమునహా గడ్డిపోచవలె నిష్ప్రయోజనముగా తలంచు వైరాగ్య పురుషునకు తృప్తి జెందించునదియేదియన ఈ జరామరణసహిత మగు దేహాత్మ పరాత్మలకు విలక్షణంబగు పరమ గురుగుహ్యానిలయమగు పరమ పదము పొంది గురుసేవామృతముగ్రోలి సుఖ దుఃఖజరామరణరహి

తులై మరుపు తెరుపులచే మారు యెరుకను త్యజించు పరమ పావనులైన పరిపూర్ణపదవాసులైన బ్రాహ్మణోత్తములని భావము

# తీర్పు - 24

వామన మూర్తికి, బలిచక్రవర్తి మూడడుగుల దానమిచ్చెనా లేక భగవానుల మూడడుగులలో రెండడుగులు బలిచక్రవర్తిచే చూపబడిన భూమ్యాకాశముల రెంటిపైన ప్రకాశింపబడుచు అంతలేని మూడవ అడుగు అంతట నిండి రామయంబై యుండెనా విమర్శించి చూడుడి
ఒక్కపదంబున బూమియు యొక్కటి త్రిభవంబు ద్రొక్కియున్నతమూర్తిన్ దిక్కులుగగనముతానై వెక్కసమై యున్న నెట్లు వెతలెదు చెపుమా.

అని కులగురుండు శుక్రాచార్యులు తీర్మానించినట్లు సద్గురు కరుణచే యిట్టి తీర్మాణమును నుండచూచిన శరీరమగు భూమియందు కప్పబడిన భగవానుల అడుగు యేదియో యెరుకాకసములు యేకమౌగదరా అనునట్లు గగన స్వరూపమగు జీవస్వరూపమగు మానసమున కప్పబడిన భగవానుల అడుగేదియో కాయక మానసములను ఈ రెంటి పొత్తు లేక యీ రెంటిని ప్రకాశింపజేయు భగవద్వాక్యము. అంతట నిండిన మూడవ అడుగేదియో గురుసేవా కరుణాకటాక్షముచే విమర్శనా స్వరూపులై ధన్యులగుదురనుటకు సందియములేదు.

# తీర్పు - 25

క॥ నిందింప పరుల నెన్నడు వందింప ననేక పీడ వచ్చిన నాక్రందింప విభవముల కానందింప ప్రకామ వర్తనంబున నదిపా యెన్నడూ పరులను నిందజేయను అనగా అనాత్మయగు ఆవరణ బంధితమైన జీవుడును ఆవరణ ఆవరణరహితంబైన ఈశ్వరుడును. యీరెంటికిని పరమైన బ్రహ్మమను పరమాత్మయను చైతన్యస్వరూపముచే సర్వముజరుగుచున్నదనితీర్మాణమై యుండగా ఆపరమాత్మస్వరూపమును నిందింపను నాకు యీలాగుచేసెనని నేను యీలాగు భోగభాగ్యములచే ప్రకాశింపలేకపోయితినని నాకు యీలాగు అయిశ్వర్యారోగ్యములు యివ్వలేదనికాని నిందింప ఈ శరీరమును మల మూత్ర మాంసపురీషమగు రోగాది వికారాది పీడనమునకు కృంగడముగాని

అనేకమైన అయిశ్వర్యములు గురుదారాపుత్ర మిత్ర కలత్ర భోగభాగ్యములు వున్నవని వుప్పొంగడముకానీ లేక (॥శ్లో॥) ఇంద్రజాలమిదం సర్వం. అను గురుగీతా ప్రకారము ఈ మూలములేని గుర్తెరుగు శరీరము యొక్క నైజ ప్రవర్తన యని యీ సచ్చిదానందము యే సానిధ్యబలముచే ప్రకాశింపు చున్నదో అట్టి శాశ్వత పరమపద వాసములో లయమై అచంచల వృత్తితో ప్రకాశింతునని భావము.

## తీర్పు - 26

వాక్కునందు గురువు వాకీ తత్వమున గురువు చీకటందు గురువుచిక్కి యుండు అఖిలమందు గురువు అధారమైయుండు విశ్వదాభిరామ వినుర వేమా

బాహ్యాంతరముల శబ్ద, నిశబ్దమై, విరాజిల్లు పల్కుకు అదిచూపు గురుస్వరూపమై వాక్కుకు నిలయమై యున్నది తత్వసమూహమునకు అది మూలమగు ఈగుర్తెరిగె యెరుకనటనకు తావైయున్నది. శరీరదారి యగు తనకు యిల్లగు చీకటి అస్తిపంజరమునకు అండయైయున్నది. తనకు ముందుచూచిన తనలో చూచిన యీ సర్వమునకు అధారమైయుండు సద్గురు చూచనానందమునకు ధ్రమినహా ఇతర శరణ్యములేదు. యీలాగు అంతరమున వెలువడువాక్యము మాటయైయున్నది. యిట్టిమాట అంతరము నందుండి బాహ్యమున శబ్దరూపమగు కూతయైయున్నది. యీ శబ్ద నిశబ్దంబగు అంతర బాహ్యముల ప్రకాశించు భగవద్వాక్యము. ఈ లాగు వాక్యత్రయములు అహంకార అహంభావ అహంబ్రహ్మమై ప్రకాశించు సర్వ మయ స్వరూపమగు హరికి నిలయమగు పరమపదము సద్గురు కృపావ లోకనమున వుండజూచిన మేల్కొవయే భవభయబంధ విముక్తులై భ్రాంతి వీడిన పరిపూర్ణులని భావము.

## తీర్పు – 27

ఇంద్రజాల మహేంద్రజాలము వంటి మాయయగు యెరుకచే క్షణ క్షణమున వుత్పన్నమగు మార్పులే బ్రహ్మాండంబగు జనన మరణ ప్రవా హంబై యెంతటివారినైనను ఆప్రవాహము ముంచుసు ఆ ప్రవాహమునుండి

తప్పించుకొనలేక జాగ్ర, స్వప్న, సుషుప్తి, తుర్యములను నాల్గవస్థలై, స్థూల సూక్ష్మ కారణ మహాకారణ శరీరములను ఆవరణ బద్ధులై తల్లడిల్లుచూ తన మూలమును తానుగానక తనచే జరిగెడి జప తప యోగనిష్టా సమాధి మౌన ముద్ర నిమాడి క్రియతో ధన్యతకు మార్గదర్శకమని భావించు చున్నా ప్రపంచమును భ్రమింపజేయు వేషధారులై క్రియారహితముగా ఈ స్థూల శరీరమే యీ ఉడుటయే పరిపూర్ణత్వమని తలంచిన స్వార్థకమేమి జన్మాంకురబీజ రూపముగు యీ శరీరము గాదు కదా మరి యీ తిప్పలతో జన్మసాఫల్యమెట్లగును. ఏ యొకకోత్పత్తి తావై యుండు పరమపదమును. గురుకృపాంజనమున పండజూచిన మాయామయమగు యీ రుకచే వికసించెడి మనోనాశ్రయ కర్మమాత్రము బరులాకాక సర్వదేశ సర్వకాల సర్వావస్థల యందును అచంచలంబగు పరమపద పరిపూర్ణము బాహ్యాంతరాంతములు గాక వాటికి సాక్షియై సర్వసాక్షియుగాక సనాతనమై తత్త్వమై శివమై సత్యమై అధిష్టానమైన పరమ భాగవతులని భావము.

## తీర్పు - 28

భగవదేచ్ఛగలవారై యీ ప్రపంచమున ప్రతి యొక్కరు భగవద్దర్శనం బుచే జన్మసాఫల్యము నొందవలయునని వారి వారి యిచ్ఛ ప్రకారము కర్మ కాండయగు జప తప వ్రతయోగ నిష్ఠ సమాధి మొదలుగాగల అష్టాంగ యోగములు అష్టసిద్ధులు పంచముద్రలు ప్రాణాయామ ప్రత్యాహార యమ నియమాది ధారణచే భగవద్దర్శనీయులమనియు వృప్పొంగుచున్నారు కానీ చేతనాది క్రియలకు మూలము చైతన్య స్వరూపముచే యేర్పడు చేతనాచేతనములగు దుష్కృత సకృత కర్మకాండయగు తనచే ప్రతిఫలింప బడు చిదాభాసంబగు ప్రతిబింబితమగు స్వరూపాతీకాని తానవలోకింపబడు కర్మఫలము నిష్ఫలంబగుచున్నది. యేందుకన భగవద్దర్శనంబుచే పవి త్రత, జెందవలసిన తానేది యో అట్టి తనస్వరూపము కా భగవద్దర్శన మెట్లగును. భాగవతమున నిజస్థాన చతుర్ధాంశంబుల విలసిల్లు ఆత్మయగు తనస్వరూపం గనిన భక్తుండు స్వార్థంబైన ఆత్మచేత పరమా శ్రీమన్నారాయణుండు చిత్రకేతునకు తెలిపిన విధం చతుర్ధాంశంబులగు స్థూల సూక్ష్మ కారణ మహాకా

మున కన్ను ముక్కు నోరు అంతరమున మనస్సు, బుద్ధి, చిత్తము అహం కారములున్ననై విలసిల్లు ఆవరణములయందు స్థూల శరీరమునకు జతపడి ప్రత్యగాత్మయనిన్ని యిట్లు చతుర్ధావస్థలచే విలసిల్లు ఆత్మానాత్మతే యున్న విధంబును ఈ ద్వంద్వస్వరూపములకు నదిష్టానంబగుమూలము విరాట్ హిరణ్యగర్భ అంతర్యామి అవ్యాకృతులై యున్న యీ మహావాక్యము లగు యజు స్సామ ఋగ్ అథర్వణ వేదములును మహావాక్యములచే అహం బ్రహ్మ అయమాత్మబ్రహ్మ తత్వమసిబ్రహ్మ ప్రజ్ఞానం బ్రహ్మ యిట్లు చతుర్థాంశములై యున్నవి. అనాత్మస్వరూపమగు చిత్ ప్రకాశమున్ను ఆత్మ స్వరూపము సత్ప్రకాశమున్ను పరమాత్మ స్వరూపమగు స్వయంప్రకాశ మున్ను ఈ విధముగా త్రివిధప్రకాశములగు సచ్చిదానంద పరబ్రహ్మమై ప్రకాశించుకీలు సద్గురు కృపావలోకనమున జలధిసాన్నిధ్యమున జలచర ములు విహరించునట్లు ఈ పరమాత్మ పిండబ్రహ్మాండములు రెండు యీ రెంటిలో రెండహములు ఈ ఖండములు నాల్గుచేరి అఖండమను బ్రహ్మమను యెరుకయే తావున విహరించి సృష్టి స్థితి లయములుగామారి లేకపోవుకీలు యేమిగాపరిణమించి లేకపోవుచున్నది. పరమగురు కృపచే మేల్కొవగాంచిన కలలేని విధంబున యెరుకోత్పత్తికి తావై యెరుకాక యెరుకలేని ఈ యుత్త బట్టబయలు యేమిలేదు. అని తీర్మాణమైనవారే పరమభాగవతోత్తములు వారికి సాటివారే అని భావము.

## తీర్పు - 29

శ్రీ కృష్ణ భగవానులు ఉభయసేనల మధ్యమున పాండవ మధ్యముండగు అర్జునునకు విశ్వరూపము సూచించుటలో బాహ్యమున కాన్పించు అకారమే క్షేత్రమనియు అందులోవికసించు సిదాబాస స్వరూపమే అక్షర పురుషుండనియు అదియే సమస్త జీవకోట్లకు ఆధారంబనియు ఈ క్షరాక్షరము లకు మూలమగు చైతన్యమైన సర్వసాక్షి జ్ఞానమగు విలక్షణ స్వరూపంబై విరాజిల్లు పురుషోత్తముడనని నాలో తోపించు అపర ప్రకృతియును చిత్ ప్రకాశమును పరాకృతి యును కృ॥ సత్ ప్రకాశమును యివి రెండునాలో అనేకరూప స్వరూపములుగా కాన్పించు అ విద్యా మాయము విద్య మాయ మునై విరాజిల్లు ద్వందరూపములుగా కాన్పించు ఈ రెంటికి తావై అండపిండ బ్రహ్మాండంబై యెల్లడలనిండి నిరామయంబగు స్వరూపమే పురు

పాత్రముడనే నేనను హరి స్వస్వరూపమును నిరాకారము సద్గురు కరుణా మృతముచే వున్నది వున్నట్లు వుండజూడక బాహ్యమున కాన్పించు చిదా భాసస్వరూపమే భగవతత్వమనియు తర్కింపుచున్నారు. సార్థకమేమి అవాఙ్మానసగోచరమని పెద్దల తీర్మాణము కాన క్షేత్రపురుషుండను అనా త్మను అక్షర పురుషుండను అనాత్మను అక్షరపురుషుండను ఆత్మను, విలక్షణ పురుషుండగు పరమాత్మను పరమ పదమగు ఈ యుత్తబట్టబయట వుండ జూచి భవభయ బంధవిరహితులై మృతిలేని బ్రతుకుగల పరిపూర్ణులని భావము

## తీర్పు - 30

మానసమున చలించక నిలచిన అచల మగునను తలంపుతో మనో చలనమగు అలలులేక పాపలయునని అందులకై ఈప్రపంచమునయెన్నియో సాధనాది నియమములచే పాట్లు బడుచున్నారు. కాని వూరనుండి అడవికి మోసిన కట్టెల చందంబున స్వార్థకమేమి మనోచలనము అణగినంతనే ధన్యులయ్యే యెడల గాఢ సుషుప్తి యందు మనోచలనము అణగుచున్నది గదా! ఇకసుషుప్తిలోనివారు ధన్యులైయున్నారా! అట్లుకాదు ఈప్రపంచమున రామయ్యయనువ్యక్తి యేదో ఒక వ్యవహారమున చలింపుచున్నపుడు రామ య్యగావుండి ఆ వృత్తిమాని నిశ్చేష్టితుడై యుండినను సోమయ్యయగునా! చెలింపుచున్నను చెలింపకున్నను రామయ్యయె కాని వేరుకాదు. మనోబుద్ధి చింత అహంకారములగు నాలుగు అంగములచే వికసించెడు జీవరూపమును య్యిందుకు మూలమగు సాక్షియగు గుర్తైరిగేడు చైతన్య స్వరూపమున విమ ర్శించు బ్రహ్మమను ఈ మూలములేని గుర్తెరిగే శరీరము తానైయున్నంత వరకు జనన మరణములు తప్పవు. కుక్కతోక వంకర చక్కజేయ నెంచి యెదురు దబ్బలువేశి బిగించి కట్టిన చక్కగా యున్నను ఆ కట్లు విప్పి నంతనే యథాప్రకారము వంకరగానె యుండును. యట్లే యెన్నిభావనాది నియమములచే మగ్నుడై యున్నంత వరకు చలన రహితముగా కాన్పించి ఆనియమము వీడిన వెంటనే యథాప్రకారము చలితంబై వికసించు యెరుక యే తావున పిండమై అండమై బ్రహ్మాండమై విరాజిల్లు వింతలు పరమ

మున కన్ను ముక్కు నోరు అంతరమున మనస్సు, బుద్ధి, చిత్తము అహంకారములున్ననై విలసిల్లు ఆవరణములయందు స్థూల శరీరమునకు జతపడి ప్రత్యగాత్మయనిన్ని యిట్లు చతుర్దావస్థలచే విలసిల్లు ఆత్మానాత్మతే యున్న విధంబును ఈ ద్వంద్వస్వరూపములకు నదిష్టానంబగుమూలము విరాట్ హిరణ్యగర్భ అంతర్యామి అవ్యాకృతులై యున్న యీ మహావాక్యము లగు యజు స్సామ ఋగ్ అథర్వణ వేదములును మహావాక్యములచే అహం బ్రహ్మ అయమాత్మబ్రహ్మ తత్త్వమసిబ్రహ్మ ప్రజ్ఞానం బ్రహ్మ యిట్లు చతుర్థాంశములై యున్నవి. అనాత్మస్వరూపమగు చిత్ ప్రకాశమున్ను ఆత్మ స్వరూపము సత్ప్రకాశమున్ను పరమాత్మ స్వరూపమగు స్వయంప్రకాశమున్ను ఈ విధముగా త్రివిధప్రకాశములగు సచ్చిదానంద పరబ్రహ్మమై ప్రకాశించుకీలు సద్గురు కృపావలోకనమున జలధిసాన్నిధ్యమున జలచరములు విహరించునట్లు ఈ పరమాత్మ పిండబ్రహ్మాండములు రెండు యీ రెంటిలో రెండహములు ఈ ఖండములు నాల్గుచేరి అఖండమను బ్రహ్మమును యెరుకయే తావున విహరించి సృష్టి స్థితి లయములుగామారి లేకపోవుకీలు యేమిగాపరిణమించి లేకపోవుచున్నది. పరమగురు కృపచే మేల్కొవగాంచిన కలలేని విధంబున యెరుకోత్పత్తికి తావై యెరుకాక యెరుకలేని ఈ యుత్త బట్టబయలు యేమిలేదు. అని తీర్మాణమైనవారే పరమభాగవతోత్తములు వారికి సాటివారే అని భావము.

## తీర్పు - 29

శ్రీ కృష్ణ భగవానులు ఉభయసేనల మధ్యమున పాండవ మధ్యముండగు అర్జునునకు విశ్వరూపము సూచించుటలో బాహ్యమున కాన్పించు అకారమే క్షేత్రమనియు అందులోవికసించు సిదాబాస స్వరూపమే అక్షర పురుషుండనియు అదియే సమస్త జీవకోట్లకు ఆధారంబనియు ఈ క్షరాక్షరములకు మూలమగు చైతన్యమైన సర్వసాక్షి జ్ఞానమగు విలక్షణ స్వరూపంబై విరాజిల్లు పురుషోత్తముడనని నాలో తోపించు అపర ప్రకృతియును చిత్ ప్రకాశమును పరాకృతి యను కృ॥ సత్ ప్రకాశమును యివి రెండునాలో అనేకరూప స్వరూపములుగా కాన్పించు అ విద్యా మాయయు విద్య మాయయునై విరాజిల్లు ద్వందరూపములుగా కాన్పించు ఈ రెంటికి తావై అండపిండ బ్రహ్మాండంబై యెల్లడలనిండి నిరామయుంబగు స్వరూపమే పురు

లేదు. మూలము లేకనే వచ్చే (అండలేకనే వచ్చినది) ఆకార అహంకార అహంభావ అహంబ్రహ్మమై ప్రకాశించు ఈ మూలమాయయే మహామాయ గాను విద్యమాయగాను అవిద్యామాయగాను అయివున్నది.

సర్వంఖలు విదంబ్రహ్మ ఈ బ్రహ్మమే జగత్తుగాను జీవుడుగాను ఈశ్వరుడుగాను బ్రహ్మముగాను యిన్నియేల ఈ సర్వము బ్రహ్మమాత్రమై యున్నది. ఒక్క జలమే అలలుగాను నురుగులుగాను బుడగలుగాను కాన్పించి తుదకు జలమే అయివున్నవి. అలాగుననే భాగవతుల శ్రీకృష్ణ దేశకస్వామి శుద్ధ నిర్గుణ తత్వ కందార్థ దరువులలో యెరుక లక్షణములో ఈ బ్రహ్మమునే యెరుకని ప్రబోధింపుచు ఈ సర్వము యెరుకయే అనిరి. ఈ పరమ రహస్యము తెలియవలెనన్న శ్రు॥ ఆచార్య వ్యాపురుషోవేదః గురు సేవజేసి యీరహస్యము తెలియవలె వేదములు శాస్త్రములు పురాణములు చదివినంతనే యేర్పడు విద్యకాదని పెద్దల తీర్మాణమైయున్నది. ఆచార్యోపదేశముచే తత్వోపదేశము జ్ఞానోపదేశము బ్రహ్మోపదేశములను ఉపదేశము వడశి ఉపదేశమనగాలేనిది వున్నదను భ్రాంతి వీడుటనుగాను సేవా దురందరులై విచారించి ఈ బ్రహ్మవిద్యను తెలియవలెగానిలేనిచో యీభ్రాంతి యెంతవారికిని విడిపోపని గురువర్యుల తీర్మాణము యే స్థానమునందు ఈ బ్రహ్మమను యెరుకోద్భవమగుచున్నదో ఆస్థానము శాశ్వితమై, శివమై, సత్యమై గురుగుహ్యమై సనాతనమై అచలమై పరిపూర్ణమై ఉత్త బట్టబయులయి ఒక దానిని పుట్టింపక ప్రకాశింపజేయక లయమునొందింపక ఒక దాని పొత్తులేక యింకొకటిగాక యేది నశించినను నశింపనిదైయున్న కీలు దెలుసుకొని అట్టిదానియందు యీ అభాసమానమై ప్రకాశించు లేని యెరుకను సమూలముగా తీసివేసిన బ్రాహ్మణోత్తములు అట్టిబ్రాహ్మణోత్తములకు జాతమృత సూచకులగోత్ర ధర్మవర్ణాశ్రమ ధర్మాది గుణములు అను నిర్ణయ నియామకములులేని పరమపవిత్రులని తీర్మాణమై యున్నది.

## తీర్పు - 33

తాపత్రయములన ఆధ్యాత్మిక అదిభౌతిక అధిదైవిక తాపములని తీర్మాణము. అది భౌతిక తాపము. భూతములచే రాబడినదీ భూతము

లనగా పంచభూతములచే యేర్పడిన ఈ స్థూలశరీరము యీ ప్రపంచ సమ్మేలనముచే భూతపక్షీకృతముచేతనే జ్వరము దగ్గు పడిశము వాత పిత్త శ్లేష్మములచే యుత్పాతి రోగపీడిత బాధలన్నియు భౌతిక తాపము లనియు ఆధ్యాత్మిక తాపములనగా ఆత్మవలన అంతరంగమను మనోవీది యందు మనోబుద్ధి చిత్తహంకారముల యందు జీవోపాధిచే యేర్పడువిషయ సంకల్ప వికల్పములచే బాదపడుతాపమే ఆధ్యాత్మికతాపములనగాఆత్మవలన యే సంకల్పము జనించిన మనస్సుకు చలనముగా యేర్పడునుగాని మనస్సే సంకల్పించుకొను ప్రజ్ఞలేదని భావము. అదిదైవిక తాపము ఆత్మానాత్మలకు నిలయమగు ఈశ్వర సంకల్పము. మానసమున కతీతమై తలంపున కతీతమై తాము తలంచినదొకటి దైవప్రేరితము మరి యొకటియై జరుగు టచే దైవిక తాపము కాయకమునకు మానసమున మరి యొకటితలంచడము ఆలోచన వేరొకటి (లేక) వాక్కునకు మరియొకటి తోచుండుట ఇట్టి తీర్పు కానక పరితపించుట జీవుల అజ్ఞానము. ఆవరణ బంధితుండై స్థూల సూక్ష్మకారణ మహాకారణ శరీరములను ఆవరణకు బంధితులై అనంత రూపనామములచే మాయచు నాది నేను నీవు అను సూత్రాత్మయే పై నాల్గవ స్థలకు మూలమగు అనాత్మ స్వరూపమగు జీవోపాదికి విలక్షణ సాక్షికి అతీ తమై చూచునదియే ఆత్మ అనాత్మస్వరూపుడగు జీవుడును ఆత్మస్వరూపుడగు ఈశ్వరుడును పరమాత్మస్వరూపమగు బ్రహ్మమైయున్న రహస్యము ఆచార్య స్వాములవారి కృపచే తెలుసుకోని తాపత్రయరహితమైయుండు పరిపూర్ణా చల పరమ పదమును కానక యెన్నియో సాధనాది నియమములచే తాప త్రయ రహితులము కావలెనని జప-తప-వ్రత-యోగ - ముద్ర మౌన సమాధి యను యెన్నియోపాట్లు బడుచు తుదకు నిరర్థకులై చింతిల్లుచున్నారు. హరినామస్మరణయనగా హరికి నిలయమగు పరమపదమను బట్టబయలున ఆత్మానాత్మపరాత్మలై ప్రకాశించు సచ్చిదానంద స్వరూపమగు పరబ్రహ్మమే తావునపుట్టి ప్రకాశించు లయమొందుచున్నకీలు. దేశిక స్వామికృపకు పాత్రులై విచారించి తెలిసికొన్నవారే పరమపద సామ్రాజ్యనివాసులు. అట్లు గాక వాచనో మానసముననో కాయముననో యీ త్రివిధములయందు దేనిలో బద్ధులైయున్నను స్వర్గనరకము లనుభవించుచు తాపత్రయదవానలమున తప్తులై జననమరణ ప్రవాహమున మునుగుచు తేలుచూ దరిగానక తల్ల డింపుచున్నారు. అందులకే యోగివేమన, శ్రీశివరామదీక్షితులు, పోతనా

మాత్యుడు, కబీరు, శ్రీధరులు, శ్రీకృష్ణపరమాత్మ మొదలుగాగల పెద్దలందరు (నిర్ణయమోనాస్తి సర్వదా) నిర్ణయమే నరకమని నిర్ణయరహితమే మోక్షమని యీ బంధమోక్షములు భ్రమలని భ్రమరహితమే పరమపదమని తీర్మానము. ఇట్టి పరిపూర్ణపదవిని పొందుకున్నవారే కేవలాత్మస్వరూపులనియు అట్లుగాక యీమూలములేని గుర్తెరిగే శరీరము యేమిలేదు. అని పున్నదని కాయముచేఅన్నను పాపమేలేదని మానసముచే అనుకొన్నను పాపమే ఆలోచనచే వాక్కుచే యేమిలేదన్నను పాపమే చిత్తును జీవుడు సత్తును ఈశ్వరుడు ఆనందమను బ్రహ్మము యీత్రివిధములగు వాచమానసికము కాయకముల వెలవడు కూతమాట వాక్కులచే వెలవడు శబ్దనిశబ్ద విమర్శలను వాక్యమును దేనిచేవెలువడుచున్నదో యిట్టి మహామాయయగు హరికి నిలయమగు పరమపదమును శ్రీగురుదేవు కరుణచే ఆత్మత్రయముల అరచేతి అచ్చున కాయవలె కన్నవారికి భవభయబంధముల పారద్రోలి తాపత్రయ రహితులని భావము

## తీర్పు - 34

గీ॥ వాక్కునందు గురువు వాక్తత్వమున గురువు
చీకటందు గురువు చిక్కియుండు
అఖిలమందు గురువు ఆధారమైయుండు ॥విశ్వ॥

క॥ పలికెడిది భాగవతమట పలికించేవాడు రామభద్రుండట
నేపలికిన భవహరమగునట పలికెద వేరొండు గాథ పలుగనేలా

బలి చక్రవర్తి కడకు వామనమూర్తి మూడడుగుల దానమునకై వచ్చెననియు మూడడుగుల దానమివ్వగా తన విశ్వరూపముచే ఒక్కపదమున భూమియు, మరియొక్క పదమున ఆకాశమును యింకొక పదమున బలిచక్రవర్తిని పాతాళమునకు ద్రొక్కెననియు అర్థము చెప్పుకొనుచుందురు. అదియే యిందులకు అర్థము చెప్పుకొనుచుందురు. అదియే యిందులకు అర్థమైనచో ప్రతియొక్క చదువుకొన్న మానవుడు చెప్పగలుగుదురు. అందులకే శ్రీపోతనామాత్యుడు భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు బ్రహ్మేంద్రాదులకు సాధ్యము

కాదనియు బుధవర్యులగు పెద్దలచే యేర్పరచుకొన్నదానిని తీర్మానించితినని సెలవిచ్చియున్నారు. బలిచక్రవర్తియను అహంకార అహంభావ అహంబ్రహ్మ అను త్రివిధ అహములకు, త్రివిధవాక్యములచే (అనగా) బాహ్యమున శబ్ద రూపంబగు కర్మవాక్యమును అంతరమున మనోవీదియందు జరుగు నిశబ్ద మగు జ్ఞానవాక్యమును అంతర బాహ్యములకు మూలమగు శబ్ద నిశబ్దముల విమర్శించు విజ్ఞానమగు భగవద్వాక్యము విమర్శించి త్రివిధవాక్యముల రూపాంతరముల విమర్శించి చూచిన స్థూలసూక్ష్మము కారణ దేహములను శరీరత్రయ నిమఘ్నుండగు విశ్వ తైజస ప్రాజ్ఞులగు అహంకారముతోకూడిన అజ్ఞానము సగుణుండనియు విరాట్ హిరణ్యగర్భ అంతర్యాములను అహం భావముతోకూడిన జ్ఞానము నిర్గుణుడనియు అహంబ్రహ్మ అయమాత్మబ్రహ్మ తత్వమశిబ్రహ్మ ప్రజ్ఞాన బ్రహ్మము అను మహావాక్యములతో కూడిన విజ్ఞాన స్వరూపమును చూపి తామస అహంకారమను తనువు నేననియు సాత్విక హంకారమగు జ్ఞానము నేననియు రాజసహంకారమగు విజ్ఞానమునేననియు ఈ త్రివిధ అహముల మూలమగు ఓంకారమగు హరియనదగు మహదహం కారమే ఈ సర్వము అయను. ఈ సర్వమునకు నిలయమగు ఈ యుత్త బట్టబయలున లేనియై కాన్పించు పరమ పురుషులనియు పురుషోత్తము లనియు తీర్మాణము. క॥ హరిమయము విశ్వమంతయుహరివిశ్వమయుడు సంశయము పనిలేదా హరిమయముగా నిద్రవ్యము పరమాణువులేదు వంశ పావనతిలకా.

## తీర్పు - 35

క॥ వర్ణాశ్రమ ధర్మంబుల నిర్ణయ కర్మలజెడక నిఖిలజగసంపూర్ణుడు హరియనునాతడు వర్ణింపగ భాగవతుడు వసుదాధీశా బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులను నాలుగు వర్ణంబులవారు నాలుగు ధర్మంబులచే ఈ బాహ్య ప్రపంచంబున గల కర్మధర్మములచే ఖర్మబద్ధులై శృ॥ గుణ కర్మవిభాగేన చాతుర్ వర్ణంచ మానవః। అను శృతి వాక్యములుండగా కర్మమునననుసరించి ధర్మము, ధర్మముననుసరించి కర్మము యీ విధముగా ద్వంద గుణముల యేర్పడు చున్నవి. కానక పూర్ణనాభియను సాలె పురుగు తనలోనుండి వెలుపడు తంతువులను దారములచే కల్పింపబడిన వలయందు తానుచిక్కి

మృతినొందు చందమున మానవుడు తానుచేయుపనులే కల్పింప బడిన వేల యందు తానుచిక్కి మృతి నొందు చందమున మానవుడుతాను చేయు పనులే తనుద్ధరించునను భ్రమయే జప, తప. యోగ, ముద్ర మౌన, దాన యజ్ఞ యాగ యమనియమాది సత్కర్మ దుష్కర్మములను కర్మనియమ్ములచే బద్ధులై బ్రహ్మత్వము సిద్ధించునను భ్రాంతిచే తాను చేయు పనులే తన్ను మోకము జెందించునను తలంపుచే సార్థకముగాక మునుంగుచున్నారు. తన్నుతాను తెలసికొనక యెన్నిపాట్లు బడినను అడవికి మోశిన కట్టెల చందమని తెలసికొనిన విజ్ఞానులగు మానవులు సద్గురువుల సేవించి తన రూప స్వరూప స్వస్వరూపములను విమర్శించుకొని తనను తాను చేయు కర్మములను మృషగానెంచి ఇట్టిజ్ఞాన కర్మలకుమూల మగు హరి స్వరూపముచే సర్వసృష్టి స్థితి లయములు జరుగుచున్నవి యని ఈరీతి అనాత్మ ఆత్మ పరమాత్మలై వికసించునది. హరిమాయ విశేషమని ఇట్టి సర్వ నాటక జగజ్జాలములే తననిర్ణయములని ఈనిర్ణయజాలములు యేతావున జరుగుచున్నవో తావుయగు ఈ యుక్తి బట్టబయలే యేమిలేదు. అని తన వింతను వుండజూచిన నిర్ణయబద్ధమను అహంకారమును విజ్ఞాన మను జానాగ్నిచే దహన మొనరించి పరమపదవాసులగు విరాగులే బ్రహ్మ ణోత్తములని జాతమృత సౌచశీల కులగోత్ర రూపనామ క్రియా రహితపరమ పావనులైన పురుషోత్తములని వర్ణానాం బ్రాహ్మణోగురుః ఇట్టి బ్రాహ్మణోత్త ములే ఈ సర్వమునకు మూలమగు బ్రహ్మమును అరచేతి వుశిరికాయువలె కనుగొన్న పరమ పావనులైన వారని తీర్మాణము.

## తీర్పు - 36

కః కర్మమున బుట్టు జంతువు కర్మమున వృద్ధిబొందు కర్మమున జెడున్ కర్మమె జనులకు దేవత కర్మమె సుఖదుఃఖములకు కారణమధిపా కర్మమనిన, సుకర్మమనియు దుష్కర్మమనియు, కర్మమనియు త్రివిధ కర్మములై యున్నవి. కర్మమనిన వృత్తి యనియు (పనియనియు) తీర్మా ణము. బాహ్యకర్మమనిన దేహరూపమున జరుగువృత్తికి దుష్కర్మమనియు అంతరమున మానసనమున జరుగు వృత్తికి సుకర్మయనుయు వృత్తియు

యీ రెంటికి మూలము.ఆలోచనకు తోచునది కర్మయనియు సర్వసాక్షియగు శుద్ధ చైతన్యము అను భగవస్స్వరూపమునందుపీడి ఆలోచనమునతోచి మానసమున ప్రకాశించి బాహ్యమున శబ్దరూపమై వెలువడి సమస్తము జరుగుచున్నది. నాయాలోచనకు వచ్చినది, నామానసమునకు తోచినది, లేకుండిన నేను యేమి చెప్పలేను అని చెప్పుచున్నారు. దేహమున శబ్దరూపమై వెలువడువాక్యమునకు మానసమున నిశబ్దవాక్యము తావైయున్నది. మానసముకు తోచుటకు ఆలోచము తావైయున్నది. ఇట్లు త్రివిధవాక్యములకు భగవద్వాక్యము మూలమైయున్నది. ఇట్టి భగవత్స్వరూపమును సద్గురు కరుకటాక్షమున యేర్పరచుకొని ఇట్టి త్రివిధకర్మలకు మూలము భగవంతుడేయనియు విచారించని దోషముచే నాది-నేను-తాను అను ప్రస్తానములే తెలియక శాస్త్రగర్తములజిక్కి పరితపించుచున్నారు వివేకులైన మానవులు ఆచార్యదయచే విచారించి తరింతురని ఆశయము.

## తీర్పు - 37

శా॥ వైరాగ్యంబు ధృఢంబుచేసి పరతత్వజ్ఞాన మార్జించి సర్వారంబోపరంబు గైకొని తురీయంబది యీరీతియో దరూఢుండగు వానికిన్ గలుగునే యాగామి సంచిత ప్రారుబ్దంబులు సంతతంబును పరబ్రహ్మత్ముడై యుండగన్ జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ, తుర్యావస్థలకు మూలము స్థూలశరీరము, సూక్ష్మశరీరము, కారణ శరీరము మహాకారణ శరీరములను బద్ధులై విశ్వుడు తైజసుడు ప్రాజ్ఞుడు ప్రత్యగాత్మ స్వరూపుడై హింసబొందు జీవస్వరూపమునకు ఆదియైన విరాట్ హిరణ్యగర్భ అంతర్యామి అవ్యాకృతుడై ప్రకాశించు ఈశ్వరస్వరూపమునకు మూలము అహంబ్రహ్మ హయమాత్మబ్రహ్మ తత్వమశి బ్రహ్మ ప్రజ్ఞానం బ్రహ్మములై ప్రకాశించుచున్న యెరుక త్రివిధములై ప్రకాశించు మూలములేని గుర్తెరిగే శరీరము యేమిలేదు. అనుతీర్పు శ్రీఆచార్య స్వాములవారి కృపకుపాత్రులై త్రివిధప్రకాశములగు యీ సచ్చిదానంద స్వరూపము యేతావునపుట్టి పెరిగి లయమొందు విధము విచారించిన పురుషోత్తమునకు ప్రారబ్దమను జీవ భ్రాంతియు సంచితమను (సంకల్పము) ఈశ్వర భ్రాంతియును ఆగామి యను బ్రహ్మభ్రాంతియను సార్వకాల సర్వావస్థలయందు యెడ తెగక ఈ

బ్రహ్మమయమై ప్రకాశించు హరి మాయనుదాటి హరియు హరిమయమైన జగత్తును కరతవామలకముగా వుండజూచిన పరిపూర్ణులకు యేమియు అంటవు. అట్టిపురుషునకని తీర్మాణము.

## తీర్పు - 38

శ్లో॥ జాతశ్య మరణం ధృవహః జీవహింసో అహింసో పరమధర్మహః॥ పుట్టిన ప్రతియొక్క వస్తువు గిట్టుట సహజముగా యున్నది. పగలు యేర్పడిన రాత్రి లయించు చున్నది. రాత్రియేర్పడిన పగలు లయించుచున్నది. జనన మొందిన లయము వెంటనేయున్నది. ఇట్లు సుఖముండిన దుఃఖము కూడియేయున్నది. ఈలాగు ద్వందములచే యెనుబది నాల్గు లక్షల జీవ రాసులు పుట్టిగిట్టుచున్నవి. అందులకే పెద్దలు ॥శ్లో యదృశ్యంతన్నశ్యం అనీశృతి యుండనేయున్నది ప్రకాశించుటకు లయమొందించుటకు కారణ మొకటి యుండవలయును జీవుడు అనాత్మ స్వరూపుడై ఒక దానియందు ప్రకాశించిన మరియొకదాని యందు లయమొందుచుండును. ఒక ఆవరణయందు కూడినపుడు. పుట్టెననియు ఆవరణము వీడినపుడు. లయమొందెననియు భావింపుచున్నారు. జీవహింసోయను వాక్యము, యెనుబది నాల్గు లక్షల జీవరాసులనియు, ఆవరణలతో కూడియే. ప్రకాశించుచున్నవి. అన్నిరాసులయందు జీవుడుండియే ప్రకాశించునుగాని జీవుడులేక యేరాశియు ప్రకాశింప జాలవు. పుట్టి ప్రకాశించి లయమొందుటకు కారణమొకటి యుండవలయును. సృష్టించుటకు కర్తలేక సృష్టి కాలేదు. పోషించుటకు కర్తలేక పోషణ కాలేదు. లయము జెందుటకు కర్తలేక లయముకాలేదు. సృష్టికర్త బ్రహ్మ సత్వగుణ ప్రధానుడు పోషించుటకుకర్త విష్ణు రాజస గుణప్రధానుండు లయమొందుటకు కర్త ఈశ్వరుడు. తామసగుణప్రధానుండు ఈ విధముగా త్రిగుణాత్మప్రధానుండైన జీవుడు ఆవరణ బంధితుడై అందకారముచే తనచే కల్పితమైన వస్తువును తానని స్థూల సూక్ష్మ కారణ మహాకారణ శరీరములనే ఆవరణములకు లోనై జాగ్ర, స్వప్న, సుషుప్తితుర్యములనియెడు చతురావస్తలచే జనన మరణముల పొందుచూ తన నిజస్వరూపముకానక పసిడికాయు పురుగుప్రాణి బ్రతుకుయేలాగో అలాగుననే తనచే కల్పితమైన ఆవరణలోచిక్కి మృతి

నొందు విధమున జీవుండు జీవికయును అవరణమునచిక్కి మృతినొందు విధమున ఆటగానక నేనుచంపుచున్నానని నీవుచచ్చెదవని భ్రమమొందు జీవోపాది విమర్శలు, సద్గురు కృపలేక యెన్నిశాస్త్రములు చదివినను యెన్ని దేశములు తిరిగినను యెన్నిసాధనలు నేర్చినను తన నిర్ణయములు తనకు బంధములగు చున్నవి. తన నిజస్వరూపమునే కానరైరి. యెన్నిపాట్లు బడినను తనపాట్లే తనకు బంధకముగానున్నది. ఈ రీతి తనభ్రాంతి రూపమును ఆర్యాదర్పణమను సద్గురు కృపావలోకనమున తనువు తనను తనచే కల్పితమైన ఛాయయు మిధ్యగా మేల్కొన్నవారే జీవహింసారహితులు అహింసాపరమధర్మహః అనుశృతి వాక్యమునకు జీవహింసయగు తనస్వరూపంబున నెట్టిదియో, జాతశ్యమరణం ధృవహః యను దేహధర్మమేదియో కానక ధర్మాధర్మములకు బద్ధులై కూపస్థ మండూకము పగిదీ తల్లడపడుచూ అవరణబంధితులై అజ్ఞానమును భ్రమచే పరధర్మముకానరైరి ధర్మాధర్మవిలక్షణ సాక్షియగు హరిస్వరూపముచే యీ సర్వనాటకము జరుగుచున్నదను తీర్పు విచారించి ఆచార్య కృపకు పాత్రులైన పురుషోత్తములని తీర్మానము.

## తీర్పు - 39

భూతకోపంచక దశేంద్రియ తన్మాత్రలచే కూడివికసించు మహావాక్య స్వప్రకాశితంబగు మూలములేని గుర్తెరిగె శరీరము త్రిగుణములచే అవస్థాత్రముచే మార్పుజెందుచున్న జీవరూపమును తనచేజరుగుచున్నదను అహంకారమున్న విలక్షణ సాక్షియగు ఈశ్వరదృష్టిచే వుండజూచిన గగన ప్రసూనము పగిది లేనిది వున్నట్లు తోచినదేదాన్ని యే దృష్టికి గోచరిస్తున్నదో దాన్ని గురుముఖముగా విచారించి అహంకార అహంభావములు అహంబ్రహ్మమే యీత్రివిధములై కనిపించుచున్న యీ సర్వము బ్రహ్మమే సర్వం కల్విదం బ్రహ్మమును, యేతావున సృష్టిస్థితి లయములుగా మారుచున్నదో తావుగుగు బట్టబయలున్న గనుగొన్న యేమిలేని అచలపరిపూర్ణమై యున్నదని భావము.

## తీర్పు - 40

యీ జగమున కల్పితములనుచూడగా మంత్రములు. తంత్రములు

వుపాసనలు దేవతలు జపములు తపములు వ్రతములు తపస్సు సిద్ధులు యెన్నియో గలవు, కాని శ్రీ వేమయోగి ॥గీ॥ తనలో సర్వము యుండగ తనలోపల వెదకలేక యీ ధరలో వెదకే తనువుల మోసేయెద్దుల మనమున చెల్వంగరాదు మహిలోవేమా ॥యీ మూఢ మానవులకు యేమి చెప్పినను ఆస్యాదిక్యముగా తోచునేకాని (అందుకే)

గీ॥ నిజములాడువారి నిందించు జగమెల్ల నిజము లాడరాదు. నీచు తోడ. నిజమహాత్ముగూడి నిజమాడవలెనయా ॥విశ్వ॥ సత్యం జన విరోదాయు అసత్యం జన రంజకం నిజము నిష్ఠూరము అని అర్యులు సెలవిచ్చిన ప్రకారం నడువడమే సత్పురుషుల లక్షణములని తీర్మాణము.

## తీర్పు 41

మూ॥ మూలభావమిదం జ్ఞాతంశరీరంకి మునాస్తిహి తా॥ మూలము లేని గుర్తెరిగే శరీరం యేమిలేదు. అనగా ఆకాశం గగనంశూన్యం అని యున్నదికాని అయితే అనరాదు. అయితే ఆకాశశ్చగుణశటో అనియున్నది. అయితే అనరాకయున్నది. ఈ అవకాశమునకు శబ్దగుణము యిమిడి యున్నది యీ శబ్దగుణమే ఓంకారము. యిందు అకారముఉకారము మకారము అనే మూడు గుణములు యిమిడియున్నవి. యీ మూడు గుణములే అకారమే బ్రహ్మయని ఉకారమే విష్ణువని మకారమే ఈశ్వరు డనియు నిర్ణయమైయున్నది. ఇందులో పంచమాత్రుకలు యేర్పడు చున్నవి. యెట్లన శబ్దము యేపుడు కలిగెనో అపుడే స్పర్శ స్పర్శయెపుడు గలిగెనో అపుడే రూపము రూపము యేపుడు గలిగెనో అపుడే రసము రసము యెపుడు కలిగెనో అపుడే గంధము గంధము ఈ విధముగా పంచభూత సముదాయము యేర్పడుచున్నది. (ఆకాశము గగనము శూన్యము అనగా) యేమిలేదు అని నిరామయ నిర్వికార రూపనామక్రియలనెడి వికారములేని కాలములో అనగా యీ ఉత్తబట్టబయలులో అనగాయేమిలేని కాలములో శృ॥ స్వయం భూచతురాననా అని శృతి యున్నది. చతురాణనయనగా చతుర్ముఖ బ్రహ్మమని పండితులు పల్కుచున్నారు. కాని సర్వంకలువిధం బ్రహ్మ అనియున్నది. ఈ సర్వము బ్రహ్మమే యనియున్నది. యీ సర్వము బ్రహ్మమే అయితే నాలుగుముఖములు యే వస్తువుకులేవు అని

అందామంటే శృతికి విరుద్ధము. విచారించని దోసమే కాని తనువు సుఖ మున కన్నులచేత చూచేది చెవుచేత వినేది ముక్కుచేత ఆఘ్రాణించేది నోట చెప్పేది. యీ నాల్గు నాల్గుముఖములై యున్నవి. అంతరమున మనస్సుచే సంకల్పించేది అనగా అనేది అంతరమున బుద్ధిచే నిశ్చ యించేది అనగా అన్నమాటవిని నిశ్చయించేది అనగా అంతరమున చిత్తము చలించేది అనగా చూచేది చూస్తేకాని ఒక అకారము తోచదు, తోచేదె అహంకారము అప్పుడే ఒక అకారము కనిపిస్తూ యున్నది. ఈ విధముగా స్థూలసూక్ష్మ కారణ మహాకారణ శరీరములై అందులో ప్రతిబింబించిన జీవుడు స్థూల శరీరము నంటినపుడు విశ్వుడు, సూక్ష్మ శరీరము నంటినప్పుడు తైజసుడు కారణశరీరము నంటినపుడు ప్రాజ్ఞుడు. మహాకారణ శరీరము నంటినప్పుడు ప్రత్యగాత్మయనియు యీ నాల్గు శరీరములలో ప్రతిబింబించిన జీవుడు. నాల్గు అవస్థలు పొందుచున్నాడు. యేదిచూస్తూయున్నదో అదియే మూడవనేత్రము ఈశ్వర దృష్టియనియు ఆలోచనయనియు నిర్ణయించిరి. ఈ యీశ్వరుడు విరాట్ యనియు హిరణ్యగర్భుడనియు అంతర్యామి యనియు అవ్యాకృతు డనియు యీ విధముగా ఈశ్వర చతుష్టయములై అహంబ్రహ్మాస్మి హయ మాత్మబ్రహ్మ తత్వమసి బ్రహ్మ ప్రజ్ఞానంబ్రహ్మ యీ విధముగా బ్రహ్మచతు ష్టయములుచేరి పదహారుకళలై పిండబ్రహ్మాండములై అనేక రూపనామ ములై అదేచిత్ర విచిత్ర రూపములచే ప్రకాశించు యెరుక నాటకము (లేక బహ్మము) యీ నాటకమునకు మూలము దెలియక క్లేతల్లడమూ నొందుచూ యీ సర్వమునకు మూలముయేది అని సద్గురు కృపకు పాత్రులై విచారించిన వారే పావనులు విచారించక పుస్తకములలో వ్రాశినారని ఒకరివలన యేమి తెలియవలెనన్న మూర్ఖులు యెన్నడు దరిజేరలేరని భావము.

## తీర్పు - 42

క॥ యెందాక తెలివి దోచేనో అందాక మనోవికారమని తెలియదగున్ డెందమునకు వాక్యమ్మున కందనిదే బ్రహ్మరూపమదిన వరయన్ యీ తెలివికి శోడాకరియనియు యీ తెలివి పోయిన తద్ వస్తువుకు ద్వాదశాకరియనియు పేర్లనిడిరి. గురుశిష్య రహితమైన యీ పరిపూర్ణముకంటె యేమిలేదు,

జ్ఞానము వలన గుర్తెరుగుట కాబట్టి యీ మూలములేని గుర్తెరిగే శరీరం యేమిలేదు. కలలో దోచిన శరీరం మేలుకొంటే యేమిలేదో అలాగే గురు వాక్యంచేత మేలుకొంటె యీ మూలములేని గుర్తెరిగే శరీరం యేమిలేదు, తద్వస్తువే ।సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును సర్వమునంటక సర్వవ్యాప్తియై సర్వమున కతీతమై యున్నది. బాహ్యాంతరములతోచే సర్వనామరూపనామముల దీశిచూచినదియే యున్నది. యే వృత్తులు కల్గిన నవి యన్నియు భ్రమరూపకముగా తద్ వస్తువునందే మెలంగు చున్నవి. యిదే రహస్యము యిదే సత్యము నీవు నేను అనువృత్తిజ్ఞానము లేని కాలములో ఆనందంనాస్తి అచలంశాస్తి సర్వదా అను అనంతోపనిషత్తు శ్రుతి ప్రమాణముగా ఆనందమనునది లేనిదిగాన అది అగంతుకమే అచలమే శాశ్వితమై సనాతనమై శివమై యున్నది అని భావము.

## తీర్పు - 43

శ్లో॥ అశరీరం సర్వదాస్తి శరీర రహితం సదా
ఇదమేవ సదోముక్తిః అన్యదాభ్రమకారణం

తా॥ శరీరములేని అచల పరిపూర్ణమే సత్యంశివం. యీ మూలము లేని గుర్తెరిగె శరీరం యేమిలేదని యెవడు తెలిసికొనుచున్నాడో శరీరము లేని అశరీరియగుచున్నాడు. యిదియేముక్తి దీనికి అన్యము సమస్తము. భ్రమయే కారణము. యీ ఆత్మను విచారించు సర్వులకు అనుభవరూపక ముగా నున్నది. పరిపూర్ణ పరబ్రహ్మమునందు తనకు మూలములేదిన్ని నిలుచుటకు స్థానములేదిన్ని తెలిసికొని తానే బ్రహ్మననే భ్రాంతి పూర్తిగా వదలి వేయుటే యెరుకను విడుచుట. యిందులకే మి సాధనగావలయును. అనగా యెరుక అపరోక్షమగువరకే సాధనగాని ఆపైన సాధనలేదు కనకనే శ్రీ శివరామ దీక్షితులు యే సాదన వలన యెరుక రహితమగును అనిప్రశ్నకు యే సాదనచేస్తే కలయందున్న వానికి కల రహిత మగును అని అన్నారు, శ్రీ భాగవతు శ్రీకృష్ణదేశికేంద్రులవారు యే సాదన సికెందుకు విసానికి పనికి రాదన్నారు. యీ రెండు వాక్యములున్ను యెరుకను వస్తు నిశ్చయ రూపంగా గుర్తెరిగి ఆ రూడత పొందిన వారికే అది గుర్తింపవలెను, అట్టి యెరుక స్వరూపుడుగా నిలిచినవాడు తనకన్యంగావున్న పరిపూర్ణపరబ్రహ్మము

సత్యముగాను తనకలమి కలవంటిదనన్ని మృష అనిన్ని గురువాక్యరీత్యా భావిస్తే యెరుకరహితమగును. యెరుక స్వప్నమనుచు యెరిగి ప్రవర్తించు నదియె యెరుక విడుచుట.

## తీర్పు - 44

ఉన్నవి రెండు పరిపూర్ణము లేనెరుక కనుక లేనెరుకను క్షుణ్ణముగా విచారించి చూపించి అదికానిది అది లేనిది యేదో అదే పరిపూర్ణము అని చెప్పవచ్చును. అట్టి లేనెరుకను విడచితే అంతాపరిపూర్ణ పరబ్రహ్మమే వాక్కుచేత చెప్పరావి దానిని చెప్పుటకింతకంటే మార్గములేదు. దీనిని గురించి ఆ విధముగా విన్నశిష్యుడు యెట్లు తెలుసుకొనునంటే గురువుచెప్పిన చూపించిన లేనెరుకను ముందుగా తెలుసుకొనును. అది మాత్రముఅంత సులువుగా తెలియబడునా? అంటె తెలియబడదు. కాని అంతఃకరణ శుద్ధి కల్గిన శిష్యుడయితే ఆ యెరుక స్వరూపుడు తానేనని గుర్తించి ఆ సర్వ స్వరూపమైన అఖండాత్మ స్వరూపుడు తానై నిలుచుటే అనె నెరుకను తెలియుట అట్టిస్థితియందే తానుకానీ తానులేని పరిపూర్ణపరబ్రహ్మమున్నది. తానేలేడు అనే యదార్థ జ్ఞానము శిష్యునికి కలుగుచున్నది. యిదియే పరిపూర్ణమును వుండజూచుకొనుట ఆట్లు వుండ జూచిన తెలివి లేనేలేదని దానిని రహితమొనర్చుకొనుటే లేనెరుకతో పరిపూర్ణమును గనిపెట్టుట యిదియే యెరుకలేక సేవించుటకు ప్రథమసోపానము.

## తీర్పు - 45

యీగుర్తెరిగే చైతన్యమునకు మూలం యేమిలేదు యీశరీరము శాశ్వతమాయని పరిశీలిస్తే మూలము లేకనే సర్వము తోపించి లేకపోవు చున్నది. అందుకే ॥శ్లో॥ జాతశ్య మరణం ధృవహః॥ అనునార్యోక్తి వల్ల మనంకల్లారచూస్తూయున్నాము. మనకంటె ముందు వెనుకు యెందరో మృతినొందుచున్నారు. కాన యీ గుర్తెరిగే చైతన్యమునకు అనగా యీనేనుకు మూలము యేమిలేదని స్పష్టమగుచున్నది. యీ శోడశాక్షరి మంత్రంవల్ల యీగుర్తెరిగే శరీరము యేమిలేదని యెరుకకు యెరుకైతే యెరుకకు యెరుక యేమిలేదని ధృఢమవుతుంది. భ్రమవల్లనే సర్వములేదని దృఢమవు తుంది భ్రమవల్లనే సర్వము లేనిది యున్నట్లు తోస్తూయున్నది. అందుకే

॥శృతి॥ భ్రమేణాహం భ్రమేణాహం భ్రమేణత్వం భ్రమేణోపాసకోమనః భ్రమిశ్వర భావత్వం భ్రమమూల మిదం జగత్ సర్వము భ్రమవల్లనే కలుగుచున్నది కలలో దోచిన శరీరమును యేలాగో అలాగే కలలో దోచిన శరీరములు యేనుగులు, మనుషులు, జంతుజాలములు మన సిరిసంపదలు మన హోదాలు ఉద్యోగాలు స్వప్నా అనంతరము అనగా జాగ్రతావస్థలో లేక పోవుచున్నవి. యీ జాగ్రహావస్థములో యీకనుపడుచున్నదృశ్య జాలములు మనతల్లితండ్రులు సోదరసోదరీమణులు భార్య పుత్రులు బంధుమిత్రులు ధన కనక వస్తు హనాదులు కనబడి లేక పోవుచున్నవి. అనగా నిజజాగ్రహావస్తలో లేక పోవుచున్నవి. అందుకే కలయెరుకగాను మేల్కొబయలుగాను యిలసామ్యము చేసిచూడు భ్రమతొలుగున్ అన్నారు. ॥శృతి॥ కలో స్మరణానుముక్తిః అనుశృతి ప్రకారం మేల్కొరాగా కలయేలాగు యేమిలేదో అలాగే యీ మూలములేని గుర్తెరిగే శరీరం యేమిలేదు. అని అనంగానె యీ యుత్త బట్టబయలేయేమిలేదు. ఇదియే ద్వాదశాకరిమంత్రం బాహ్య అంతరముల తోపించు దృశ్య ప్రపంచము అనగా యెరుక ప్రపంచము రహితమైన తర్వాత ఇక యున్నది. పరిపూర్ణమే భ్రాంతి జ్ఞానపరిత్యజ్య సర్వంనాస్తీతినిశ్చయుం భ్రాంతిజ్ఞానములు విడచి సర్వమునాస్తి అనుభావమే అచల భావము. నీకుముందు వెనుక ఇరుపార్శ్వములయందు జాలమూలలాది సర్వదిశల వ్యాపుదవ్యులంచు లోపలవెలుపల క్రిందమీద కలదు కేవలాత్మములు గృచ్ఛ సందులేకనుకలచున్నది బట్టబయలు యీ బట్టబయలు లేనిచోటులేదు. ॥గీ॥ తనకు వెలుపలలోపల తథ్యముగను దనరిడానుండె అచలంబు దరుగకెపుడు తాననెడియెరుక పోయిన తానె యగును. కల్పనాతాతీ యోగాత్మ కేవలాత్మ.

యీ మూలంలేని గుర్తెరిగే శరీరం యేమిలేదనిచెప్పేదే శోడశిమంత్రం యీ శోడశి మంత్ర వివరణయే యెరుక నిరసన. యీగుర్తెరిగే యెరుక యెన్నటికి లేనేలేదని చెప్పేదే శోడశిమంత్రం వున్నది పరిపూర్ణం లేనిది యెరుక లేనెరుక యేలాగుతోస్తూ యున్నది యనగా భ్రమయని భ్రాంతియని మాయ యని చెప్పబడుచున్నది. ॥శృతి॥ ఇంద్రజాలమిదం సర్వం యదారు మరుమరీచికా అఖండిత మనాకారం వర్తతే కేవలం శివం యీతోచే జగత్తు సమస్తము యింద్రజాలము వంటిది. మరియెండ మావుల జలమువలె

నిర్వికారమగు అద్వితీయమైన అచల పరిపూర్ణ పరబ్రహ్మమునందు లేకనే జగత్తు తోస్తూయున్నది అని భావము. తావుయగు అచల పరమపదము నందు తోపించినదంతయు ఇంద్రజాలమని మిధ్యయని యెఱింగిన వారలె భ్రాంతిరహితులు అట్టి తావును సద్గురు కృపవలన నెరిగి స్థానబల్మియేకాని తనబల్మికాదని అన్న ఆర్యుల తీర్మాణము నేరింగి యీ సర్వము తనలో జరుగుచున్నను దాని వింతలకు లోనుగాక దానినంటక తనకూతోస్తూయున్న సత్యముగాదని ఇంద్రజాలమని మిధ్యయని యెరింగి సార్వకాలము ఒక్క తీరుగాయున్న యీ యుత్త బట్టబయలగు పరమపదవాసులే భ్రాంతి రహితులు,

॥గీ॥ బట్టబయలందు దోచు ప్రపంచమెల్ల లేక కనిపించు పరికింప లేక పోవు యెండమావులదోచెడి నీల్లకరణి వెదకి చూచిన లేకుండు విధము గాను.

॥క॥ భ్రమవల్లదోచు సర్వము భ్రమవల్లనె లేకపోవు భ్రమయే గాంచున్ భ్రమలేని వారికెప్పుడు భ్రమదోచదడెందు బట్టబయలున కంటెన్ యీలేకతోచే దానినే భ్రమయని భ్రాంతియని చెప్పబడుచున్నది. యీ మాయ యెరుకయే భ్రమయని భ్రాంతియని అనగా రజ్జు సర్ప భ్రాంతి అనగా లేనిది త్రాటియందు పాముపలె భ్రాంతియేగాని విచారించి చూచిన త్రాడులో పాములేనట్లు తనను తాను తెలుసుకున్న యెరుక తానుయేమిలేనని తాను త్రాటియందు సర్పభ్రాంతివలెనెకాని తానుయెన్నటికి లేనిదానననని తాను మృషయని లేనిది అని తెలుసుకుంటుంది. అట్లు తన్నుతాను తెలియనంత కాలము యెరుక తానువున్నట్లు సర్వరూపనామ దృశ్యములు వున్నట్లు గుర్తెరుగుతూ భ్రమలోపడి తన్నుతాను తెలుసుకోలేక సంకల్పములోబడి ఆగచాట్లు పడుతూ వుంటుంది. యెరుకకు సంకల్పమేమాయ సంకల్పమే అజ్ఞానము సంకల్పమే బంధము సంకల్పమే జన్మము సంకల్పమే జగతు సంకల్పమే జీవుడు. సంకల్పమే యీశ్వరుడు. సంకల్పములోబడి తన్ను తాను తెలుసుకోలేక తన్ను తాను మరిచి తానురహితముగా లేకపోతు వున్నది. గురుకటాక్షముచేత తన్నుతాను తెలుసుకున్న యెరుక తానుయేమి లేనని తానుమృషయని లేనిదానననని అట్లు యెరుకకు యెరుకైతే యెరుక

యేమిలేవని తెలుసుకుంటుంది. యేలాగు అనగా సూర్యుడు ఉదయిస్తేచీకటి యేలాగుపోతున్నదో మేల్కొరాగా కల యేలాగు యేమిలేదో యీమూలము లేని గుర్తెరిగే శరీరం యేమిలేదు అనంగానె యీయుత్తబట్టబయలే యేమి లేదు యిదియేకోటి మార్గాలకు జ్ఞాపకము. యీ వక్క శరీరం లేకుంటె జ్ఞానములేదు కర్మాలులేవు యీగుర్తెరిగే శరీరం యున్నంతసేపువ్యవహారమే యీగుర్తెరిగే శరీరం యేమిలేవని తాత్పర్యమాయనా అదేమేలుకొనుటయింతే కాని ఒక్కటైన అవస్థలేదు. యీ మూలములేని గుర్తెరిగే శరీరమే స్వప్నావస్థ గురు కటాక్షంచేత మేలుకొంటె అప్పుడే జాగ్రత యింతేకాని యెక్కువ తక్కువ ముచ్చట్లుయేమిలేవు.

క॥ పరిపూర్ణమే సేవించుటె తిరముగ జాగ్రత యటంచుదెలియుము విశ్వంబరయుటె స్వప్నముగావున పరిపూర్ణముగాంచి కలయు బాయుము నీవున్ తాను తునచే కల్పితమగు మాయను మిధ్యాగానెరింగి ధారే భ్రాంతి రహితులు.

## తీర్పు - 46

(అచలబోధ సిద్ధాంతము యెరుక లక్షము వాయువంటిది) మూలము లేని గుర్తెరిగే శరీరము మసురమాత్ర ప్రమాణము ఇదే ప్రకృతి పురుషులు ఇదే గొప్ప కొంచము ఇదే మూలమాయ ఇది వున్నంతసేపూ యీ యుత్త బట్ట బయలులోనే విహరిస్తుంది. ఈయుత్త బట్టబయలును విడచివుండే టందుకు దీనికి వేరే స్థానములేదు. యిదినిరుపాధికముగాయుండదు యీ యుత్త బట్ట బయలున పుట్టినదికాదు. ఈ మూలములేని గుర్తెరిగే శరీ రమే అటుపుట్టినది. దీని వలన ఈ స్థూలశరీరము పుట్టినది యిది ఈ యుత్త బట్టబయలులో యున్నంతసేపూ దీనికి అనేక సామర్థ్యములుకలిగి యుండును. నీటిలో మొసలివలె యిదే సమస్తమయిన త్రిపుటులు ఇదే త్రివిధ అహములు ఇదే నేననె మూలమాయ దీనిరాకడే ప్రపంచ సృష్టి దీని పోకడే ప్రపంచ ప్రళయము యిదే పిండబ్రహ్మాండ స్వరూపిణి దీనిపెరే యెరుక దీనికె యెరుక పురులు గలవు. యెరుక మరుపులను యెతిగేదియిదే దీనిని రమ్మనేవారులేరు. వుండమనేవారులేరు. పొమ్మనేవారులేరు. ఇది మహాసముద్రములో చేపవలె యున్నది. తనకుతానె వస్తుంది - తనకు తానే

వుంచుంది. సకల వ్యవహారాలు చేస్తుంది. తనకు తానేయేమి లేకుండా పోచుంది. నిత్యము అనేకమార్లు వస్తుంది వెంటనే యేమిలేకపోచుంది. తనమూలము తానెరుగదు సకలభ్రమలకు మూలము ఇదే ఇది కలలో వచ్చిన శరీరమువంటిది. యిదే మహాకారణ శరీరమన దగినది. తనతోకూడ సమస్తానకు నామరూప కులగోత్రాలను యేర్పాటు చేసింది. యిదే వేదశాస్త్రాది విద్యలను కల్పించింది యిదే దీనిది అవాంతర దొరతనము యిది సమస్తభాషా స్వరూపిణి యిదే గురుశిష్యబోధా స్వరూపం ఇది రాకమునుపు నిశ్శబ్దమే. యిదే ప్రత్యక్చైతన్యము. ఇదే పరమ చైతన్యము. ఇదే పరబ్రహ్మ స్వరూపము యిదే హయమాత్మబ్రహ్మ ఇదే యీ యుత్తబట్టబయలును బయట పెట్టింది. యిదే ఉభయైక్యము యిదే తత్వమసి స్వరూపము యిదే అహం బ్రహ్మాస్మి యిదే ప్రజ్ఞానం బ్రహ్మ దీని నుంచే ఆకాశాది పంచభూతములు పుట్టినవి. ప్రపంచ కారణ స్వరూపము తాను ఒకటే అయివుంది. తన్నుతానే భ్రమిస్తుంది. తనతోటే జీవేశ్వరులు తానులేకుంటే జీవేశ్వరులులేరు యిదే స్మరణ. దీనికే విస్వరణ నిపద్ది పుస్తకాలు చేసిందియిదే. అబద్దాలు పుస్తకాలు చేసిందియిదే సకల నిర్ణయాలు చేసింది యిదే. ఆసు కొయ్యలో దారమువలె తిరుగుచుంది. ఒక క్షణమైన పూరకుండదు. యేదైన ఒక వ్యవహారము చేస్తూనే యుచుంది. యేకము యిదే అనేకము యిదే మధ్య వచ్చి మధ్యపొయ్యేది యిదే. దేహము ఇడిస్తే దేహికి వుండే స్థలములేదు. దేహికి లేకుంటే దేహమును యెరిగి వారులేరు వచ్చేటప్పుడు దెహిలేక దేహముకాలేదు రాంగానే దేహిదేహములు రెండు ఒక్కటే. యీ రెంటిని వేరనగూడదు తనకు మూలములేనిది అన్నిటికి తానే మూలమైనది. అచలముందని యెపుడు తెలిసితె అపుడెతానుండదు. శరీరము అబద్దము. నేను నిబద్ది అనేది యిదే నేను శరీరము ఒక్కటే అనేది ఇదే నేను వేరే యీశ్వరుడు వేరేఅనేది ఇదే గురుమూలంగా విచారించిన వారికి, సార్వకాలము అచలమే గురునిచేత యిది యేమిలేదని దృఢమై లేక పోవడమే మేల్క యీ శరీరములో కొంత అబద్దము కొంతనిబద్ది అనేది అన్యాయము. యీ శరీరములో వున్న పేర్లు అనే కాలు జ్ఞానమని అజ్ఞానమని విషయాదులనీ గుణాలని అంతఃకరణమని మనస్సని, బుద్ది అని చిత్తమని అహంకారమని వేదాలని శాస్త్రాలని పురాణాదులఉపనిషత్తులని మంత్రాలని లక్ష్యాలని యెన్ని అనిరాతు యీ శరీ

రములో స్వగత భేదాలు అనంతాలు తీసివేసిన కొద్ది మొలుస్తాయి. యిది లేకుంటే యేది వుంచుందో అదే అచలం అదికావలయునని యిచ్చవద్దు కాకపోయితినని విచారమొద్దు ఆయితిననియెడు అబద్దాలు ఆడవద్దు. సార్వ కాలంగురు వాక్యం మరువకుంటే చాలు దీనివేత పుట్టని చావని వాన్ని వుండజూచి దీన్నియేమి లేదని నిశ్చయముపుంటెచాలు. యే సాధనవద్దు ఆకాశములో వాయువు పుట్టినట్లు సుషుప్తిలో మేల్కొనవచ్చినట్లు నేను మేనులు యెరుగని బ్రహ్మమందు లేని మేనులు పుట్టి బ్రహ్మనుగని నేను మేనులు తాను లేచిపోవుటయేపని యీ బోధవిన్నందులకు ఫలం, జాగ్రత స్వప్న సుషుప్తి తుర్యాలు లేనిది కంటిలో పాపఅన్ గుర్తెరిగే ఆత్మలేనిది అపరిమిత సంకల్ప పురుషుడు అణగిపోయిన బయిట పడునది యీ గుర్తె రిగే శరీరం యే లేదని తీర్మానించగా తావుయగు పరమ పదమే బట్ట బయలై శాశ్వితమై సనాతనమై శివమైయున్నది. అందులోకాన్పించు సర్వములేనిది మిథ్య ఆరోపితములు. కాన సర్వధర్మములు త్యజించి సర్వ ధర్మములకు మూలము నేనను అహంకార, అహంభావ అహంబ్రహ్మము లను త్రివిదఅహములున్నంత వరకు సుఖదుఃఖ జరామరణములచే మారు త్రివిధ అహములను యెరుకను పరమ గురుని కర్పించి పరమగురుని సేవా మృతముచే వుండజూచి పరమపదమును పొందుకున్నవారే భ్రాంతిరహితులు జనణ మరణ రహితులని భావము.

## తీర్పు - 47

శాస్త్రదృష్టం గురువాక్యం తృతీయం ఆత్మనిశ్చయం చతుర్థం సంయు చ్ఛేదం పంచమం ముక్తిదాయకం శాస్త్రసమ్మతమునకు గురువాక్య సమ్మ తముచే నిశ్చయబుద్ధికల్గి సంశయరహితమైన వారికి ముక్తి చేకూరగలదని శ్లోకము యొక్క భావము. శాస్త్రమునకు గురువాక్యమునకు అనుభవము నకు వ్యతిరేకముగాకుండ యీమూటి సమ్మతముగా విచారణచేయవలయు నని భావము.

1. పరమార్థమనగా యెటువంటిది.

2. ప్రపంచమనగా యెటువంటిది.

3. శాశ్వతమేది - అశాశ్వతమేది.
4. ప్రపంచ మోద్భావమెట్లు.
5. పారమార్థమునకు ప్రపంచమునకు సంబంధము గలదా
6. యీ రెంటిని విచారించు మనమెవ్వరము.
7. ముక్తి యెవరికి.

యీ సంశయము చక్కగా విచారించుటకు ముముక్షువులకు పరమ ధర్మమై యున్నది.

## (పరమార్థ మనగా)

పరమార్థము ఆది మధ్యాంతములు లేనిదనియు కరచరణాద్యవయవములు లేనిది నామ రూప కులము గోత్రము సూత్రము లేనిదనియు పురుష నపుంసక స్త్రీ వర్ణముకానిదనియు అకారవికారములు లేనిదనియు జనన మరణములు లేనిదనియు పంచవింశతి తత్వములు కానివనియు తత్వాతీత మనియు సహజ సమర సత్యమయినదనియు చెప్పబడుచున్నది. అదియున్ గాక యీ అచల పరిపూర్ణ పర్రబహ్మము ఆది మధ్యాంతములు లేనిది ప్రమాద ప్రమోదములు లేనిది క్రియారహితమైనది సచ్చిదానందాత్మకు అతీతమైనది నాశనము కానిదీ. ప్రత్యగాత్మకు అతీతమైనది. అఖండం అంతం గానిది సర్వము నంటక సర్వవ్యాపకమైనది పనికిరానిదికాదుసర్వము నకు స్థానమైనది. ఒక అవయవములేనిది పేరులేనిది కాక దానిని ఆశ్ర యించనిది. గుణములేనిది గుర్తెరుగనిది. అతిసూక్ష్మము కల్పితములేనిది తేజో అందకారముగానిదిరూపనామక్రియలులేనిది వాచ మానసకాయముల కతీతమైనది, బాల్యయౌవ్వన కౌమారవార్థ్యక్యములు లేనిది సార్వ కాలము యేకరీతిగా వుండునది పరిశుద్ధము యిచ్ఛలేనిది దృశ్యముకానిది ద్వంద్వాతీతమైనది ఆకారసాకారనిరాకారముల కతీతమైనది, ఆకార అహంభావ అహంబ్రహ్మఆహం నేనునీవు అనులేనిదియై సత్యమైశాశ్వితమై శివమైసనాతనమైఉత్త బట్టబయులైయున్నదని భావము. యీపరిపూర్ణ పర్రబహ్మమునకుశబ్ద, స్పర్శ, రూప, రసగంధములులేనిదై నాశరహితమై యెల్లకాలములయందు వక్కరీతిగా వుండునదియై ఆది మధ్యాంతములు లేక యేమహత్తు లేక పరమ శాశ్వతమై సత్యమై యున్నది.

జనన మరణములులేని నిష్ప్రత్తియోగిక బ్రహ్మము. ఒకప్పుడు పుట్టునది కాదు ఒకప్పుడునశించునదికాదు, సర్వాతీతమై సనాతనమై కార్యకారణ రహితమై మరణ జనన రహితమై సార్వకాలము వకతీరుగాయున్నది. వున్నది లేదు. అని జ్ఞప్తికతీతమై సనాతనమై ఆయుధములచేత నరక బడనిదియై అకారసాకార నిరాకార చలన రహితమై యున్నదనిభావము. (మరియు)

॥కం॥ సామర్థ్యమేమి జూపదు కామ క్రోధాదికముల గలదనిశము యేపాపముల యెరుగదు ఇతరులు తన్నేమన్నను మారుపల్కదు యీ బట్టబయులు ॥కం॥పలుకన బలుకన రాకను తలపోయుదమనిన మదికి దగులక యెపుడున్ ములుగృచ్చసందు లేకను కలిగియున్నది బట్టబయలు ॥క॥ యింతింతనరానిది వింతలు సేయనిది యెన్ని విధములగనినన్ చింతతెరుంగనిది అనియు భాగవతుల శ్రీకృష్ణ దేశిక ప్రభువులవారు అనతిచ్చినారు (అచల లక్షణములలో)

## (ప్రపంచమనగా యెటువంటిది)

ప్రపంచము మిథ్యాస్వరూపమైనది, దృశ్యరూపమైనది నామరూప కులగోత్ర వర్ణాశ్రమ ధర్మములు గలది అశాశ్వితమైనది జనన మరణము లకునికి పట్టయినది గనుక ప్రపంచము అశాశ్వితవం అయినది పారమార్థికము శాశ్వితమైనదనియు తేటపడుచున్నది. ఆయితే యీమిథ్యాస్వరూపమైన ప్రపంచము యెట్లు పుట్టినది (యెవరివలన పుట్టినది) యెవరివలన వచ్చినది అనివిచారించగా పైనజెప్పబడిన పరమార్థమే కారణమనుకోవచ్చును. అయితే ఆ పరమార్థము సంకల్ప వికల్పాది గుణములులేనిదనియు జనన మరణము లేనిదనియు శృతిస్మృతి ఉపనిషద్వాక్యముల యందు చెప్పబడుచున్నది గదా.

॥కం॥ జనులనిరి దేవుడెవరికి కానరాడని నామరూప కర్మ జననముల్ గన నతనికిలేవని యీ జనవాక్యము నిరాకారం నిర్వికారం నిరంజనము నిర్గుణంబందురు. అనగా అకారములేదు. వికారములేదు. గుణములు

లేవు అని అర్థంబగుచున్నది. అయితే జగత్తును యెవడుపుట్టించిరి యని ప్రశ్నించగా దేవుడు తనసంకల్పమున మాయను పుట్టించి అమాయకు తనసత్తాకొంతనిచ్చి మాయను తనకు సహాయముగా యుంచుకొని జగత్తును పుట్టించినని చెప్పుకొనుచుందురు. నిరాకారమనగా దేహములేనివాడు దేహము లేనపుడు కర్మేంద్రియములులేవు. సంకల్పములులేవు. అంత రేంద్రియములు అంతకులేవు. సంకల్పమున పుట్టించెను. అట్టనుటకు యిచ్చట అవకాశము గలదా ॥కం॥ పుట్టుట గిట్టుట లేకనుపుట్టెటి గిట్టెటి యెరుక పొడియెరగకన్ చట్టువలె గదలకుండును బట్టబయల్ యిట్టిదని భావింపదగున్ అని శ్రీకృష్ణభాగవత దేశికులవారు సెలవిచ్చియున్నారు. గనక పరమార్థము వలననే ప్రపంచముపుట్టినదనుట కేవల విరుద్ధముగాయున్నది కానీ మాయవలన పుట్టి మాయచేతనే నశించినట్లు దృఢముగా బోధపడు చున్నది. గనుక పరమార్థము శాశ్వితము ప్రపంచము అశాశ్వితము అని తెలియుచున్నందున బ్రహ్మసత్యం జగన్మిధ్యయని శృతివాక్యము అనగా పరిపూర్ణపరబ్రహ్మమే సత్యం జగన్మిధ్యయని శృతివాక్యము.

## (మాయ యెటుల పుట్టినదనగా)

॥కం॥ మాయ తెలియరాదు మాయమూలములేదు. మాయవాయు రూపమాయె మమత మాయ వలన బుట్టె మహదహంకారంబు ॥కం॥ యెరుకోత్పత్తిని దెలియగ సరసిజగర్భాదులయిన చాలరనడిచో నరుడెంతవాడు వాడది తెలియదుననవట్టిమాట అని పెద్దలు చెప్పియున్నారు. అయితే మాయ పుట్టుక యెంత వారికిని తెలియదనిన విచారణకు కొంత కొరతగా వచ్చును. యీ కొరత సద్గురు మూర్తిచే విడిపోగలదు. (యెరుక తనకు దాపీడిపోదు. యెరుకను విడిపించలేరు యెవ్వరు ధాత్రిన్ గురుడొకడు తప్ప (అని శృతివాక్యము) సద్గురుని చేరిన వారికి తెలియగలదు. పరిపూర్ణమందు లేనెరుక తనకుతానే జన్మించును తన యునికి తెలసికోగా తానేనశియించును యెట్లనగా కలలో వచ్చిన శరీరములు మేల్కనగా యదార్థముగా లేనివిగా గనుపడుచున్నవి. అట్లే యెరుక తననిజస్థితిని తెలియగా లేనిదిగా (అగు చున్నది) తెలుసుకొనుచున్నది.

## ప్రపంచోద్భ వమెట్లనగా

మాయ త్రిగుణ స్వరూపమై ఉత్పత్తి స్థితిలయములకు మూల కారణమై మూడు విధములైనది సత్వగుణమున శుద్ధమాయ తమోగుణమున మలినమాయ రజోగుణమున మిశ్రమాయయై శుద్ధమాయదేవత్వము మలినమాయ జడత్వము మిశ్రమమాయ జీవత్వములుగా పరిణమించినది యెట్లనగా శుద్ధమాయ -మలినమాయ కలిశి మిశ్రమమాయయై రజోగుణముచే ద్వంద స్వరూపమైన ప్రపంచమాయెను. యెట్లనగా ఆత్మానాత్మలు ప్రకృతి పురుషులు క్షరాక్షరములు సత్తుచిత్తులు జడాజడములు జీవేశులు నేనుమేనులు దేహదేహములు జ్ఞానాజ్ఞానములు సత్యాసత్యములు ధర్మాధర్మములు గురువు శిష్యులు కలిమిలేములు తల్లిదండ్రులు యెరుక మరుపులు శుక్లశ్శోణితములు జనన మరణములు మానవులు మృగములు పక్షులు జలచరములు క్రిమికీటకాదులు జంతుజాలములు నామరూప కుల గోత్ర వర్ణాశ్రమ ధర్మములు నేను యభిమానముగాగల ప్రపంచమాయెను.

## యీరెంటినివిచారించు మనమెవ్వరము

॥కం॥ యెరుక యెరుకకు తామె గురుశిష్యులగుచు నరయయెరుకకు యెరుక బోధించు నెరక యెరుక యెరుంగు యేమియులేక యెరుకే యెరుకు లేదాయె యెరుకతోజూడ పరిపూర్ణమెరుక కాదాయె ధీరతతోడ సారెసారెకు దీనిమరుకకుండితివేని మరినివేలేవు పిదప ॥కం॥ యెరుకచేతనే గురుశిష్యులెన్నవలయు యెరుక తెరదీయ గురుశిష్యులెవరులేరు. జ్వాలకర్పూర న్యాయమై అశతలంప అశిపదాతీత శేషాన లార్యవర్యా యెరుక పరిపూర్ణము యెరుగుటకు సాధనము తన్నుతాను యెరుగునది యెరుకే ॥శ్లో॥ కార్యకారణ విరాహిత్యం అచలోయం సనాతనః అని ప్రమాణము కలదు. శివోహం అనిన కారణము జీవోహం అనిన కార్యము యీరెండు అహంకారముతే అహంకారము నశించినవారలు భ్రాంతిరహితమైన మార్గమును తెలిసికొనగలరు భ్రాంతియనిన సత్తుయనినా చిత్తుయనినా యెరుకయొక్క పర్యాయ పదములే ॥కం॥ యెరుకే దేహేంద్రియములు యెరుకే వర్ణాశ్రమ

ములు యెరుకే శృతులున్ యెరుకే నేనును నీవును యెరుకే సతిసోదరాదులు యెరుగము వత్సా నేదీర్చెదయిదుగో నియిచ్చా హరిహర బ్రహ్మాది సురనరగిరి తరుత్తర మృగమఖ చరాచరాములు యెరుకని యెరుగు మువత్సా నేదీర్చెద యిదుగోనియిచ్చా

॥శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం భ్రమేణోపాసకో జనః
భ్రమే యీశ్వర భావత్వం భ్రమమూలమిదంజగత్

నేనన్న నీవున్న భ్రమ జీవేశ్వరులు భ్రమయే యీతోచే జగత్తు సమస్తము భ్రమరూపమే. కాన భ్రాంతిమూలమే జగత్తు భ్రాంతిరహితమే పరిపూర్ణము (యిందుకుశృతి) భ్రాంతిజ్ఞాన పరిత్యజ్యసర్వంనాస్తీతి నిశ్చితం భ్రాంతి జ్ఞానము విడచి సర్వనాస్తియను యభిప్రాయముచేత నిశ్చయించు కొనవలయునని తాత్పర్యము.

॥శ్లో॥ ఇంద్రజాలమిదం సర్వం యధామరుమరీచికా
అఖండిమనాకారం వర్తతే కేవలం శివం.

యీతోచే జగత్తు సమస్తము. ఇంద్రజాలము వంటిది మరియు యెండమావుల జలము వంటిది. అనగా యెండమావులము కుండనింపబడుట లేదు. ఆ జలము భూమి తడుపబడ జాలదో అట్లే నిరాకారమగు అద్వి తీయమైన అచల పరిపూర్ణ బ్రహ్మమందు యీ జగత్తు లేకనే తోచున్న దని భావము. యీ విచారణకు ఏ ఉపనిషత్తులు శృతులు శ్లోకములు, పద్యములు ఆధారముగా తీసుకొంటిమో వాటి అర్థములో భ్రాంతిజీవుండు యీశుండు భ్రాంతియాత్మ భ్రాంతియుగములు జగములు భ్రాంతిగురుడు భ్రాంతిలేనిది యిదిమహాబట్టబయలు (కల్పనాతీత యోగాత్మ కేవలాత) కొందరు వేదాంతులు దేహిసత్యం దేహమసత్యమని వాదములు సల్పుచున్నారు. కనుపడుచున్నదేహము మంచి చెడ్డలను గ్రహించుచున్నదే దేహి అనగా తెలివి. దేహిని విడచి దేహముగాని దేహము విడచి దేహిగాని (యుండ గలవా) పనులుచేయగలవా. రెండువక్కటైన యేపనులైనచేయగలవు. ఇందులో వకటి సత్యం అని వకటి అసత్యమని యెట్లు రెండు అసత్యమయిన

కావలయు. సత్యమైన కావలయును సత్యాసత్యములును యుండనేరవు గుడమే మధురం అనునట్లు బెల్లములేక తీపిగాని తీపిలేక బెల్లముగాని వుండగలవా. యీ విధములుగా దేహిదేహములు రెండు వక్కాటే దేహి దేహములు మాయా కల్పితములైన అసత్యములే కాని సత్యముకాదు.

॥కం॥ మేనున్నదే నేలేకను నేనెరుగను మేనులేక నేనిల్వను. యీ మేనుకు నేవైమూలము. గాన మము మేము సృజనగావింతుమయా

# తీర్పు 48

లోకమునందు సూర్యుడు ప్రకాశించుచున్నను దాని కాంతిని ఆశ్రయించి జనులు తమ తమ కార్యములను ఆచరించు చున్నారుకాని సూర్యునికిమాత్రము జనులను ఆయాకార్యములయందు ప్రేరేపింపవలయుననుయిచ్ఛలేదుకదా. అలాగే ఆపరిపూర్ణ సానిధ్యము చేత మాయయొరుకకు సృష్టి శక్తి కలగినదికాని పరిపూర్ణ పరబ్రహ్మమునకు కర్తృత్వ బోక్తృత్వములు లేనిది గనుక మాయయొరుక చావుపుట్టుకలను యెరుగదు.

॥గీ॥ చెట్టుబుట్టిన గిట్టిన క్షితియు దానిజ్యోలి యేలాగు యెరుగదో జగములన్నియు పుట్టిన గిట్టిన యెరుగదు పూర్ణబయలు కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ.

( తీర్పులు సమాప్తం )

## ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత

( ఆచలబోధపట్కం ) ( సీస పద్యములు )

॥సీ॥ అహమనే దాన్నెన్నడంటదు నిజము దాన వికారిగనుక నేననదు।
యహమనేమాట తదవికారి నెరుగదా. యవికారిలోజేరియాడుచుండు
యిదే పంచభూతాల నేపుతో సినినతల్లి తల్లినిగన్నతల్లి తండ్రి
యవికారి యొకటున్నదని తెల్పి కని దాన్ని లేనినేనని తానెరిగిన

॥తే॥ నేను నిలుచుండ దదిబోవదానివెంట
దాని సంతతి యరుగును తక్షణమున
మొదటి యచలంబు రెండోది మొదలులే
నియట్టి యీ గుడుతెరుగు మేనని వచించె 1

॥సీ॥ మొదలు లేకనే వచ్చి మొదలై ప్రపంచాన్ని పుట్టించి రక్షించి పాలియజేయు
నిదియె మూలములేని గుర్తెరిగె శరీరంబు దానవికారియైన
యీయుత్త బట్టలే వున్నదందునే లేనని గుర్తెరిగిలేకయున్న
దానితోటేపోవుదాని ప్రపంచంబు మిగులదంబరమైన మిగులునట్టి

॥తే॥ వస్తువచలంబు నిత్యంబు వాస్తవంబు
సర్వగత అజమ స్థాణువెరుక
మరుపు తెరుగని దింతైన మరుగులేక
నిబిడమై నిండియున్నది నేనాగాంది 2

॥సీ॥ సర్వప్రపంచముల్ జననంబు మరణంబు యెందు నెందున పరి పూర్ణమునందు రదియె
దేహంబు తెరుగడు దేహులు తాగాదు తక్కువ యెక్కువలన్న తలపు లేదు
ఇంద్రజాలంబుల నెమియు జూపదు కొట్టిన తెగదీక కోపపడదు
యుబ్బదు పొగడిన నుత్తది యనరాదు. చింతలేమియు బొందదు బ్రహ్మవేత్తల

॥తే॥ అంతరంగంబు విడదు గంతులువేయుచు
యిదికాదన్న కాకపోదు యింతింతనియన
రానిది నేనెంతని దెల్పుదును చింతలేమియు
పొందదు బ్రహ్మవేత్తల అంతరంగంబు విడువదు. 3

॥సీ॥ గుంపు గుంపులుగాక గోయిలలాదిగా యకదజంబులు తన యందుండియున్న

నేగుచునుండిన వృక్షమింతైన తెలియనికరణి పూర్ణంబుఘనముగాను
తనయందుబుట్టిన తనయందుగిట్టిన నెరుకను యింతైన యెరుగబోదు
సూర్యుండు తమసంబు జూడంగ నేర్చునా దివ్వేతన యొక్క కాంతి
అరయునా అన్నిటిని

||తే|| నే వెలుగజేతునని భావమలరారగురుని
సేవజేయుచు నీవు యీ నదమంతగనుము
కేవలమనుచు దెల్పితి దివ్వేతన యొక్కకాంతిని
అరయునా అన్నిటిని నే వెలుగజేతునను నా 4

||కం|| అనహమునకు సుషుప్తిని మేల్కొను దీటుజేశి వినుమహమును మే
ల్కొను రెంట్ని దీశివేశిన నహముగా దాసుషుప్తులాప్తై సిలుచున్ 5

||గీ|| ఉన్నదానిలోన వుళో వుళక్కై క్కనట్టి గురువరుండు శిష్యవరుడు వారి
భోధమేను మీకు భోధించినది తానుళ్ళక్కి మీర తేనుళక్కి 6

## పరిపూర్ణ సీస పద్యములు

||సీ|| పరమ శివుండైన శ్రీమద్ గురుదేవు కరుణచే నిరతంబు
పరిపూర్ణ పదముగాంచి
సాక్షిజ్ఞానానంద సముదాయు మెల్లను మోక్షమను అగామి గూల్చివేచి
కలకాలమీ యెరుక కలరూపమగు దీని కలసంచితంబునుదీర్చుంచివైచి
పంచవింశతితోడ ప్రారబ్ధమగు తనువు మోహాది భ్రాంతిని కాల్చివైచి

||తే|| త్రివిధ అహములు యెందులో దిరుగుచుండు
యెరుక మరుపెందు లయముగా మారుచుండు
అదియె గురుపదమని జూపు ఆర్యవరులు
పాద పద్మంబు మని నుంచి ప్రణుతిజేతు 7

॥సీ॥ శ్రీనిరతంబు పరిపూర్ణ నిర్మలాత్మకులైననిజమేమనార్యనాగురువయుండు
కరుణకు పాత్రులై మరణ జననమువీడి భవభయబంధముల్ బార
ద్రోలి
వాక్యత్రయంబుల సూత్రంబుగా నెరిగి సుఖదుఃఖముల మట్టుమాపి
యెరుక మరుపుల నెరుగునెరుక నవ్వాలై పరమపదవాసులై భ్రాంతివీడి

॥తే॥ యేమి యేమవరాకను అచలపదము
సూదిమొపను సందులేకను సుస్థిరముగ
సాధునారాయణుండు సత్యమనుచు
భోధగనజేయు జన్మసాఫల్యమునను 8

॥సీ॥ సత్య ప్రకాశం బెరుకచిత్తను తనువెత్తి చిత్రనాటకమాడు సిగ్గులేక
నాటకభ్రమలచే నతిమోహవశ్యులై ఇహముని చింతుంత్రు పరము
మరచి
నిరతమగు తావును నిరతంబుగనిన కలమేల్కన్నకల్లయ్యైనరీతి
తలపు నిల్కడలేక తనువుసు నమ్మకు గురుమూర్తికరుణచేగురుతువీడి

॥తే॥ త్రివిధలోకములెచోటు దిరుగుచుండు
యెరుక మరుపెందు లయముగా మారుచుండు
అదియె పరిపూర్ణమనిజూపు అర్యపరుల
పాదపద్మంబు మదినుంచి ప్రణుతిజేతు 9

॥సీ॥ జాగ్రతయందున జరుగు వ్యవహారముల్ నిద్ర వచ్చినతోడ నిలువ
వయ్యె
కలలోన కాంక్షించు కలిమిలేములు నమ్మి మేల్కొన మిద్యయయ్యె
మేలిగను
రాకపోకలులేక రంజిల్లు కలమేల్క మృగజలంబుల చందంబు
అగుచు నుండు
ఇందులో స్థిరమని యేదినమ్మినగాని యున్నదే సర్వంబుయుంద
జూడు

||తే|| ఇట్టికల మేల్కొలెచ్చోట యింపుగాను
పుట్టి పెంపొంది అణగును పట్టిచూడ
బట్టబయలే యెరుకలేదు దిట్టముగను
గుట్టుగురుగోప్యమిదె సూడు గురుసుపుత్రా 10

||సీ|| ఇహమిది పరమిది యనుచు విభజించునట్టిదేదిగాయున్నదో యెంచిచూడు
బాహ్యాంతరంబుల పరికించి వేర్వేరు విభజించు నట్టిదేదిగా యున్నదో యెంచిచూడు
బాహ్యాంతరంబుల పరికించి వేర్వేరు విభజించునట్టిదేదిగా యున్నదో యెంచిచూడు
మరుపు అజ్ఞానంబు తెరుపు జ్ఞానంబంచు యేది తీర్మాణించు యెంచి చూడు
ద్వయదోషరహిత మహాద్వైతసారంబని వున్నది వున్నట్లు ఉండజూడు

||తే|| అదియు కావలెననియెడి యిచ్ఛకనవద్దు
కాకపోయితినను విచారంబువద్దు
అయితినని యెడిపబ్బురలాడవద్దు
మదిని గురువాక్యమెప్పుడు మరువవద్దు 11

||సీ|| దర్పణంబుగ గురుని దర్శనంబున నాత్మదేహంబు దర్శించి మోహమొంది
జాగ్రత స్వప్నముస్ జడమగుసుషుప్తియున్ తుర్యంబు తుర్యాతీతంబు జెందు
స్థూలంబు సూక్ష్మంబు సూన్యత తనువులన్ సుఖము దుఃఖంబుల పొక్కుచుండు
యిందులో దైవంబు యెందుచూచినలేదు యిట్టి

||తే|| పొందియణగుమో కనుగొన్న సందుతే
అందమగు సద్గురు కృప యెందుజూడ
అందు యిందను సందియంబిందులేద
సందులేకయు గురుసాజ్ఞ సత్యముగను

॥సీ॥ కన్నులందున కళల్ కనుగొంచు కనుమూసి చిత్తంబు పురి
కొల్పు చేష్టలేల
వీనులండున నాథ వింపుగా వినగోరి బుద్ధినిపాలించు బద్ధమేల
వాయుధారణజేసి వసుధను జీవించి హంకారవృత్తుడై యుండనేల
మాటలుచాలించి మౌనంబు ధరియించి మానసంబును బూని మసల
నేల

॥తే॥ యిన్ని తనువందు వికసింపుచున్నవనగ
తనువు మునిగిన తనువుతో తర్లిపోవు
తాను మేనెరుగనట్టి గురుకీలుగన్న
కానబడుచుండు గురుకృప ఘనవిచార 13

॥సీ॥ కరుణార సమ్ములొల్క కన్నుల వీక్షింప
నరుడేమి రాయైన కరగిపోవు
వచలామృతముల వర్షించు వేలల
మడిచౌటి యైనను కడుపలించు
సదయ కరాంబుజ సర్శంబు కలిగిన
నిలమొండు మొద్దయినని గురుచెట్టు
పదపరాగముసోక పావనుడౌ
యెంతపాపిష్టియైన భవముపోవు

॥తే॥ నొక్కసారైన తిరునామ ముచ్చరింప
ప్రకృతి భూతంబు దిగులొంది పారిపోవు
శ్రీ వేమన సాదునారాయణ గురునిదెంత
మహాత్యమోగాని యెరుగవశమె 14

॥సీ॥ జనన మరణభ్రాంతి సాల్యమునుజేపయు సత్యవాక్ చూపు సద్గురుని
కరుణ
పదునాల్గు భువనముల్ పపపడికుక్షిలో నిడికొన్న నిర్మలనిజగురుండు
నాల్గారు చక్రముల్ నటియించు రథమును నాడించు నచల సద్గురు
వరుండు
యెందుమాచిన నందు సందు లేకను నిండిచూచు వారల కృప
చూచుచుండు.

॥తే॥ భయము నొందక నేటికి భక్తులార
భయము నజ్ఞానమగు దాని భ్రాంతి విడచి
యెరుక మరుపను తెరలను వేగద్రుంచి
గురుని సాన్నిధ్యమునుజేరి గురుతువిడీ 15

॥సీ॥ అశరీరి గురుదేవు అచల గురువాక్యంబు అంతట నిండిన్నయంతు గనుము
కల యెరుక మరుపుల కర్తవాక్యంబులుగురుసాజ్ఞచే ద్రుంచి గుర్తు విడుము
దేహత్రంబుల దోజరిల్లెడు జీవ విశ్వతైజస ప్రాజ్ఞుల తావుగనుము
బట్ట బయలచే లేన వట్టియెరుకయుగాని పుట్టుచావులులేని పరిపూర్ణ పదము

॥తే॥ కనుడి భవనాశ రహిత గురుకరుణ మీరు
వినుడీ గురువాక్య మనిశంబు విమలమతులు
అనుడి గురుదేశరబ్యంబని ఆర్యులార
మనుడి సద్గురు పదమున మహితులారా 16

॥సీ॥ అక్షరాక్షరముల కవ్వలనిందున్న గురుసార్వభౌముని గొలచివేగ
పంచవింశతితోడ పరిణమించెడి తనువుతత్వంబు విభజించి తన్ను దెలశి
తనరాక డెచ్చోట తనపోకడెచ్చోట తనకు తావెయ్యది తరచి గురుని
కరుణచే గనుగొని కలకాలమొకరీతి నిలకడై నిండున్న నిజపదంబు

॥తే॥ నమ్మి నాద మునీంద్రుని ననవరతము
సమ్మతంబుగ పూజింప సద్గురాజ్ఞ
నిమ్మలంబుగ మదిలోన నిల్చి మ్రొక్క
రమ్ము గురుభక్త వరులారా రమ్మురమ్ము 17

(పరిపూర్ణ సీస పద్యములు సమాప్తము)

## (భాగవతములో)

॥సీ॥ భూపాలకోత్తమ భూతహితుండు సుజ్ఞానస్వరూపకుడైనట్టి
ప్రాణికి దేహసంబంధమెట్లగునన్న మహిమెప్ప ఈశ్వర మాయలేక
కలుగదు నిద్రలో కలలోన దోచిన దేహచందంబుల తెరగువలెను
హరియోగమాయ మహత్యంబున పాంచ భౌతిక దేహసంబందుడగుచు

॥తే॥ నట్టి మాయాగుణంబుల నాత్మయేల
బాల్య యౌవ్వన కౌమార వార్ధ్యక్యములను
పరసు పర్యాది మూర్తుల బొరసి యేను
నాదియది యను సంసార మాయుదగిలి

॥సీ॥ తామ్ర మృణ్మ శిలాదారు రూపంబు భావించు బూజించుపామరుండు
పిన్న పెద్దలటంచు వేర్వేరు వరుస సన్మానించు హర్షించు మధ్యముండు
తారతమ్యములేక దైవమందరియందునున్నవాడనిజూచు ఉత్తముండు
నీయుత్తమశ్లోకు యీశ్వరువర్ణించు కన్నవాని నతండుగాంచుచుండు

॥తే॥ నట్లుగావున నీతోచు నఖిల జగము నందు
నీశ్వరు నీశ్వమె నందు జగము వెరులేకను
వెలుగొందు విధము దెలసి
నీవు కృత కృత్యుడవుగమ్ము ధీరహృదయ 19

## (స్థూల శరీర పంచీకరణ)

॥సీ॥ జ్ఞాతమనో బుద్ధి చేతనంబను నహంక్రియలైదు నంత రేంద్రియము లయ్యె
ప్రాణమపానంబు వ్యానము దాన సమానవాయువులైదు ప్రాణములు
త్వక్ చక్షుశ్రోత్ర జిహ్వా ఘ్రాణ మియ్యైదు జ్ఞానేంద్రియములు ఘనతరముగ
శబ్దము, స్పర్శ, రసము. గంధ రూపములని పంచతన్మాత్రల విదితముగ

॥తే॥ మెనరవాక్పాణి పాదపాయువు
నుపస్థలనెడి కర్మేంద్రియములేక మైన
పంచవింశతి స్థూల సూక్ష్మంబు లెలయ
కారణంబులను మూడు దేహంబులయ్యె

(ఆకాశపంచకము)

॥సీ॥ జ్ఞాతయనగ సహస్రారమందుండి సకల మావస్తువులను జ్ఞప్తి కినిదెచ్చు
నానాప్రయాణముల్ పూని యూహించు మనసు కంట స్థానమున వసించి
బుద్ధి ముఖస్థానమున నివాసమై వాచించు సకల మౌవస్తువులను
చిత్తంబు నాభి నాయత్తమై నానావిధుల చంచలముజేయు నలిలతముగ
॥తే॥ వినుమహంకార ముదర మందునవసించి యది యహంకృతిని గలిగించు
పరగ నాకాశతత్వ సంభవములైన పంచకంబులన నివిపనులెంచిచూడ

(వాయు పంచకము)

॥సీ॥ నాభినుండియు సమానభుక్త రసము ద్విసప్తతి వెలకమలెపంచు
వ్యానంబు తనువున వాప్తమై రోగముల్ కగుతించిస్వర్వరగాంచుచుండు
గళమునందున దానానిలయమై బహువిదము వైకరి పలుకు లేర్పడగ జేయు
హృది నుండి ప్రాణంబు వేన్నున నడినాళరంధ్రంబునెక్కి తారక రవంబు
॥తే॥ నైన హకలంబులన్ సోహమనుచు నాసికముల నుచ్ఛ్వాస నిశ్వాస గలుగజేయు
నుపర మందున నపానంబు వెవకియంత కడుపు నుంచక మలమును తుడుచుచుండు

(అగ్ని పంచకము)

॥సీ॥ శోత్రేంద్రియము కర్ణసుషిరంబులందుండి నానావిదధ్వనుల్ పూని వినును
కృతిని గప్పియు త్వగింద్రియంబిది దేహసమస్త ధాతువులను గుర్తు జేయు

చక్షురింద్రియమున నక్షిద్వయమున నుండి వర్ణించు సకల మౌ
వస్తువులను
జిహ్వేంద్రియమున నెవసించు నాలుకయందు నేలమి సద్రుచుల గ్ర
హించుచున్నాడు
॥తే॥ చెలగి ఘ్రాణేంద్రియము నాశికము నుండి త్రైవిధ గంధముల్
ఖండితముగ
వాసనలు చూచుచుండు నువహ్ని పంచకము పరగజెల్లు జ్ఞానేంద్రి
యము లివియే

## (జల పంచకము)

॥సీ॥ శబ్దేంద్రియ ద్వయసంగతమున నుండి ధ్వనులు జేయుచునుండు
ననవరతము
స్పర్శేంద్రియము కలేబరమున నుండియు నేమి సోకిన తుడిపించు
తారకరముల
వీక్షణంబులను రూపేంద్రియమునుండియు గ్రక్కున వస్తువుల
చిక్కజేయు
నారసేంద్రియము సహస్రారమందుండి పవమస్త కాతంబు పదును
జేయు
॥తే॥ చెలగి గంధేంద్రియము నాశికబిలము నుండియు సకలమౌ వాసనల్
మెండుగాను
రెండురంధ్రంబులందునన్ యింపుగా గ్రహియించు జలపంచకంబిది
యెంచిచూడ 24

## (పృధివి పంచకము)

॥సీ॥ వాగేంద్రియముజేయు వక్త్రమందుండి భూషించి పుణ్యంబు
దూషించు యమము
పాణేంద్రియము జేయు పానులీ యందుండి పెట్టించి పుణ్యంబు
కొట్టించు యమము
పాదేంద్రియము జేయుపావన్థతీర్థ యాత్ర వృషంబుల నార్యుల
దన్నియమము
పాయురేంద్రియము తాబేగయేంద్రమముల నుండి శ్వేత శ్లోణితములు
వెడలజేయు

||తే|| వినుముస్త్రీంద్రియము గుహ్యమునపసించి
మలమునే పూట కాపూట కెలుపలకుమ
పారదోలుచునుండును స్పష్టముగను
పరగభూతత్వ సంభవ పంచకంబు 25

||చ|| చులకనగా నిజస్థితి సూచనజేస ముదంబుమీరనీ
మలినపు దేహిదేహముల మాసుగ నమ్మకు స్వప్నమందునన్
పలువిధ చిత్రముల్ గనుచు పొంచుగ మేల్కని లేనిచందమున్

||సీ|| తలుపు సిరంబులేన తనవుండగ లేని విధంబుజూపి నా
యిం జన్మము బాపు తండ్రిసుగు నాథమునీంద్రుకేను నమస్కరించె
దన్. 26

||చ|| సురనర అసురస్వప్నములుచూడు త్రిలోకములంచు నెప్పుడున్
దీనుగుచునుండు నంతటను ద్రిమ్మరమ్మృగముల రీతినంచు
నీ మరుగెరిగించి మేల్కలిపి మర్మమిదెనని చూపి భ్రాంతియున్
దురితము ద్రుంచునాథముని వల్లుపునర్భవనాశసిద్ధికైన్ 27

||చ|| యెరుక శరీరమిట్టిదని యేర్పడ నీ మదిలోనగాంచి యా
యెరుకను సన్నుతించి నిజమచ్చట గన్గొని నిర్మలుండవైయా
యెరుకను బారజిమ్మి గుణమేమియులేని పదంబునందు యే
మరకను మౌనివై నియతసూర్గమునందు చలించు మానసా 28

||శా|| తాను శరీర మొక్కటియె తథ్యము నమ్మిద వచ్చు దేహమున్
గాన నవశ్యమీ బయలు గాంచియు జాగ్రత నొందితము
స్వప్నమున్ మానియు తానుదేహములు మాయ యటంచుదలం
చు నట్టియా మానవుడెన్ని కల్పములకైనను పుట్టడు మానిని యీ జగం
బునన్ 29

## (పంచభూత వుత్పత్తిక్రమము)

ఆకాశమున ఆకాశము గూడినజ్ఞప్తి
ఆకాశమున వాయుపు గూడిన ఉదాన వాయువు
ఆకాశమున అగ్నిగూడిన శబ్దము

ఆకాశమున జలము గూడిన శ్రోత్రము
ఆకాశమున పృధివి గూడిన వాక్కు
వాయువున కాశమున గూడిన మనస్సు
వాయువున వాయువు గూడిన వ్యానవాయువు
వాయువున అగ్నిగూడిన స్పర్శ
వాయువున జలము గూడిన త్వక్కు
వాయువున పృధివి గూడిన పాణి
అగ్నియందు ఆకాశము గూడిన బుద్ధి
అగ్నియందు వాయువు గూడిన సమాన వాయువు
అగ్నియందు అగ్నిగూడిన రూపము
అగ్నియందు జలము గూడిన చక్షువు
అగ్నియందు పృదివి గూడిన పాదము
జలము నందున ఆకాశము గూడిన చిత్తము
జలము నందు వాయువు గూడిన ప్రాణవాయువు
జలము నందు అగ్ని గూడిన రసము
జలము నందు జలము గూడిన జిహ్వ
జలము నందు పృధివి గూడిన గుహ్యం
పృధివిలో ఆకాశము గూడిన అహంకారము
పృధివిలో వాయువు గూడిన అపానవాయువు
పృధివిలో అగ్ని గూడిన గంధము
పృధివిలో జలము గూడిన ప్రాణము
పృధివిలో పృదివి గూడిన గుదము

(యిట్లు పంచభూత పుత్పత్తి క్రమము సమాప్తము)

## తీర్పు - 49

తల్లి తండ్రి గురువు దైవము శూద్రత్వము ద్విజత్వము విప్రత్వము బ్రాహ్మణత్వము శాస్త్రము వేదము వేదాంతము వేదాంతవేద్యము సాంఖ్యము తారకము అమనస్కము అచలము ఇట్లు బ్రహ్మత్వ తత్వరహిత బ్రాహ్మణత్వము బొందవలయునన్న యయ్యది అవాఙ్మానస గోచరమనియు. అదిగురుసేవామృతముచే బొందవలయునని ఆర్యులు సెలవిచ్చియున్నారు. అందులకే నగురోరధికమని శ్రీశంకర భగవానులు శెలవిచ్చియున్నారు. తనువుకు మూలము తల్లి తండ్రి గూడక పిండోత్పత్తి యేర్పడదములేదు. శూద్రత్వమగు తనువు ద్విజత్వమగు జీవుడు గూడక సృష్టిలేదు (లేక చలనములేదు) సంకల్పములేదు. జడమగు దెహము చలనమగు జీవుడు జ్ఞానము లేక విమర్శకాలేదు. పై దేహాత్మలకు సర్వసాక్షియగు పరమగురుండగు బ్రాహ్మణోత్తముని సేవచే ఆత్మానాత్మా పరాత్మల మూల మెరిగి సర్వమునకు తావుయగు పరమపదమున బుట్టి ప్రకాశించి లయమొందుచున్న కీలు "వర్ణనాం బ్రాహ్మణో గురు" అను ఆర్య వచన ప్రకారమును యీ పరిపూర్ణ జలధియందు మహామాయయగు యెరుక నురుగులుగాను బుడగలుగాను అలలుగాను అహంబ్రహ్మమను అలలుగాను అహంభావనయనుబుడగలుగానుఅహంకారమను నురుగులుగాను కానిపించు బ్రహ్మాండంబగు యెరుకనాటకము భ్రమరూపకముగా విచారించక చిత్ప్రకాశమగు జడమగు దానియందు కనిపించుకలయే బ్రహ్మమనికొందరు సత్ప్రకాశమగు మాయనే బ్రహ్మమని కొందరు స్వయంప్రకాశమగు ఆనంద మనే బ్రహ్మమని కొందరు ఇట్లు త్రివిధములైయున్న సాంఖ్యయోగమను దేహతత్వమును తారయోగమను ఆత్మతత్వమును అమనస్క యోగమను పరాత్మతత్వమును పరమపదమగు బట్టబయలున పరమగురుకృపావలోకనమున మూలములేని గురుతెరుగు శరీరము యేమిలేదని తీర్పుగానక పై యోగములచేతను శాస్త్రములచేతను జనన మరణ రాహిత్యము యేర్పడదు. అనగా బ్రాహ్మణత్వము సిద్ధించదని తీర్మానము

## తీర్పు - 50

కురుపాండవుల వ్యూహమను యుద్ధరంగమునఉభయసేనామధ్యమున పాండవ మధ్యముడగు అర్జునునకు కలిగిన భీరత్వ మగుభయరహితమొనర్ప శ్రీకృష్ణ పరమాత్మ ఇట్లు చెప్పెను. అర్జునా యీ సమస్త చరా

చరంబులు చచ్చువని శంఖింపుచున్నావు. వీరుచచ్చువారుకారు నీవుచంపువాడవుకావు దేహమను క్షేత్రమున జీవుడను క్షేత్రజ్ఞుడు ఉభయ సేనల మధ్యమున అంతర బాహ్యముల మధ్యమున కూడి సంకల్ప మాత్రుడై అనేక స్వరూపములుగా బ్రహ్మాండములు కల్పితమగుటకు కారణమేమన సత్వగుణ స్వరూపముచే మానవులు, రాజసగుణముచే దేవతలు, తామస గుణముచే రాక్షసులు, మిశ్రమగుణముచే పశుపక్షి క్రిమికీటకాదులు ఇట్లు యెనుబది నాల్గు లక్షల జీవరాసులు పుట్టుచు ప్రకాశించుచు గిట్టుచున్నవి. యివి అన్నియు నాలోని అపరపరాకృతులనియు అంతరమున గోచరించు చరాచరంబులు పరాప్రకృతులనియు బాహ్యమున గోచరించు చరాచరంబులు పరప్రకృతులనియు యీ ప్రకృతి ద్వయములకు విలక్షణ సాక్షియై ప్రకాశించు నేను నామాయగాక అన్యమేమియును లేవని విశ్వరూప సందర్శనం బొసగ యీ సమస్తంబును సచ్చిదానంద ప్రకాశమాత్రమైన హరిస్వరూపముగా పరమగురుండగుశివరూప కృపావలోకమున వుండజూచిన జడ స్వరూపములై ప్రజ్ఞాన రహితమైన అకార సాకార నిరాకారములై కాన్పించు యీ త్రివిధ అహములకు కారణమగు సర్వసాక్షియైన పురుషోత్తముండగు ఈశ్వరచిద్విలాసమని సాజ్ఞచూచన చేయుగా యివియన్నియు యేతావున ప్రకాశించి లేకపోవుచున్నవో చూడుమని చూపు వొసంగి నేనున్ను నీవున్ను యీ సర్వచరాచరంబులున్ను యెచ్చోటపుట్టి ప్రకాశించి లయమొందుచున్నవి. పరమగురుని కృపావలోకనమున కలగాంచి మేల్కన్న కలలేని చందమ్మున యీ మూలములేని గుర్తెరిగే శరీరము యేమిలేదని తీర్మానించగా తావుయగు పరమపదమే బట్టబయలయి స్థిరమై చలన రహితమై సనాతనమై శాశ్వితమై శివమయమై అందులో కాన్పించు సర్వములేనిది మాయగాన నీవుచంపునదియులేదు. నీవు చంపువాడవుకావు నామాయా విశేషములే గాన యీ సర్వమునకు ప్రజ్ఞా స్వరూపుడను నేనే, అన్యము ఒక్కటియునులేదు. కావున సర్వధర్మములను త్యజించు సర్వధర్మములకు మూలమగు నేనను అహంకార అహంభావ అహంబ్రహ్మమను త్రివిధ అహము లున్నంత వరకు సర్వము తోచుచు సుఖ దుఃఖజరా మరణములను ద్వంద్వములచే మాయ యీ త్రివిధ అహములను పరమ గురుని కర్పించి పరమగురుని సేవామృతము పొందిన నీవు విజయుడవు చిరంజీవుడవు. పాపరహితుడవని తీర్మానించిన వుండజూచి భవభయభ్రాంతి వీడి సర్వదా భగవద్వాక్యప్రకారం యుద్ధసన్నద్ధుడయ్యెనని తీర్మానము.

యీ తీర్పులేక భగవద్గీత సదాచదువుకొన్నను భగవద్గీతపారాయణులుకారు. జ్ఞాన కర్మంబులకతీతంబగు భగవద్వాక్యము పరమగురుని కృపచే ఉండజూచి పరమపదము పొందుకున్నవారే సర్వదా భగవద్గీత పారాయణులు జన్మరహితులని భావము

## తీర్పు - 51

క॥ వర్ణాశ్రమ ధర్మంబుల నిర్ణయకర్మములజెడక నిఖిల జగ సం
పూర్ణుడు హరియనునాతడు వర్ణింపగ భాగవతుడు వసుధాదీశా॥

బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రయను నాలుగు జాతులవారు నాలు ధర్మములచే యీ బాహ్యప్రపంచమున కల కర్మముచే ధర్మములని కర్మ బద్దులై (గుణకర్మ విభాగేన చాతుర్ వర్ణంచ మానవ) యను శృతివాక్యము లుండగా కర్మమును నుసరించి ధర్మము, ధర్మమునను సరించి కర్మము యీ విధముగా గుణములు యేర్పడుచున్నవి కానక పూర్ణనాభియను సాలెపురుగు తనలో వుండీ వెలువడు తంతువులను దారములచే కల్పింపబడినవలయుందు తానుచిక్కి మృతినొందు విధంబున మానవుడు యోగము ముద్ర జప తప వ్రత యజ్ఞయాగమౌన దానాది మొదలుగాకల కర్మనియామకములచే బద్దులై బ్రహ్మత్వము సిద్ధించునని యవి తనను మోక్షప్రాప్తి జెంధించునని తలంచి స్వార్ధకముగాక మునుంగుచున్నారు. తన్నుతాను తెలిశికొనక యెన్ని పాట్లు బడినను అడవికే మోశిన కట్టెల చందమని విజ్ఞానులగు మానవులు సద్గురువుల సేవించి తన వింతను విచారించి తాను తనవింత మృషగా గాంచి యిట్టిదేహాత్మలకు మూలమగు హరిస్వరూపమున సర్వము జరుగు చున్నదని యట్టి ఆత్మానాత్మపరాత్మలై విలసిల్లు హరిమాయా విశేషమని యిట్టి సర్వనాటక జగజ్జాలములే నిర్ణయములని యీ నిర్ణయజాలము లేతావున జరుగుచున్నవో తావుయగు బట్టబయట వుండజూచి నిర్ణయమను అంధకారమును విజ్ఞానమను అగ్నిచే దహన మొనర్చి పరిపూర్ణమను విరాగులైన వారే బ్రాహ్మణోత్తములని ఆర్యుల తీర్మాణము

## తీర్పు - 52

కృతయుగపురుషులు సమస్తచరాచర ప్రపంచము కల్పితమగుచోటు ఆయుగపురుషులు వుత్తమోత్తములు

(1) దేహధర్మము జీవధర్మము ఆత్మధర్మము పరమధర్మము యీ నాల్గు ధర్మములు విమర్శించి ధర్మాతీతమును పొందుకొన్న పురుషోత్తము లని తీర్మాణము.

(2) త్రేతాయుగ పురుషులు సమస్త చరాచర ప్రపంచమునకు మూలమే దియో యిట్టిమూలమగు హరి స్వరూపము పొందుకున్న పురుషులు ఉత ములు దేహధర్మము జీవధర్మము ఆత్మధర్మము విమర్శించి తనచేత దేహాత్మపరాత్మలు ప్రకాశించుకీలు విమర్శించి పొందుకొన్న ఉత్తమ పురుషులని తీర్మాణము.

(3) ద్వాపరయుగ పురుషులు సమస్త చరాచరంబులు నేనునాయదియను కల్పిత స్వరూపముల విమర్శించుకొన్న అదములు దేహధర్మము జీవ ధర్మము విమర్శించి పొందుకొన్న జ్ఞానస్వరూపులు నేనేదీనికి మూల మని భావించుకొన్నవారు

(4) కలియుగ పురుషులు సమస్త రూపములతో ప్రకాశించు యీలోకము విమర్శించు యీదేహమేనను అవమాదములు యిందుకు సంబంధిం చిన ధనకనక పుత్రమిత్ర కలత్ర బాంధవులు స్థిరమని భావించుకొన్న వారు కలియుగపురుషులు

(1) పైనాల్గు యుగముల పురుషులలో కృతయుగపురుషుండు దేవదేవుం డనియు వేదాంతవేద్యుడనియు పరిపూర్ణుండనియుబ్రాహ్మణోత్తముం డనియు పరమగురుండనియు అచలుండనియు అవ్యక్తుండనియు తీర్మాణము

(2) త్రేతాయుగ పురుషుండు దేవుండనియు పూర్ణుడనియు వేదాంతి యనియు విప్రుండనియు విశ్వేశ్వరుండనియు సర్వసాక్షియనియు తీర్మాణము.

(3) ద్వాపరయుగపురుషుడు మానవుడనియు అక్షరుడనియు వేదపారాయణు డనియు ద్విజుడనియు విశ్వమయుడనియు చలనుడనియు తీర్మాణము

(4) కలియుగపురుషుడు అజ్ఞానియనియు జడుడనియుశాస్త్రవేత్తయనియు క్షరుడనియు శూద్రుడనియు మూఢుడనియు తీర్మాణము

యిట్టినాల్గువిధంబుల పురుషుల తీర్మాణము పరమగురునిసేవామృత ముచే తీర్మానమై కాయుక మానసిక వాక్కున కతీతంబయిన పరమ పద సామ్రాజ్యులని తీర్మాణము

# స్థూల శరీర పంచీకరణి

| | ఆకాశము | వాయువు | అగ్ని | జలము | పృథివి |
|---|---|---|---|---|---|
| ఆకాశ పంచకము | జ్ఞాత | మనస్సు | బుద్ధి | చిత్తము | అహంకారము |
| వాయుపంచకము | ఉదాన | వ్యాన | సమాన | ప్రాణ | అపాన |
| అగ్ని పంచకము | శ్రోత్ర | త్వక్కు | చక్షు | జిహ్వ | ఘ్రాణ |
| జల పంచకము | శబ్ద | స్పర్శ | రూప | రస | గంధ |
| పృథివి పంచకము | వాక్కు | పాణి | పాద | గుహ్య | గుద |
| ఆకాశ గుణములు | గ్రహణము | వికారము | భయము | లజ్జ | మోహము |
| వాయు గుణములు | వ్యాపకము | చలనము | కంపము | వాసన | ముడుచుట |
| అగ్ని గుణములు | ఆకలి | అలసట | దప్పి | నిద్ర | మైధునము |
| జల గుణములు | శుక్లము | ఎంగిలి | చెమట | మూత్రము | రక్తము |
| పృథి అంశములు | నరములు | రోమములు | గోళ్ళు | చర్మము | ఎముకలు |
| | అవకాశము | బయలు | నీలము | సదాశివుడు | కంఠము |
| | చలనము | చేప్పుట | ధూమ్రమము | మహేశ్వరుడు | హృదయము |
| | వెలుగుణ | కాల్చుట | యెరుపు | రుద్రుడు | నాభి |
| | చెప్పుడము | పదునుచేయుట | స్ఫటికము | విష్ణువు | లింగము |
| | స్నేహించుట | ధరించుట | స్వర్ణము | బ్రహ్మ | గుదము |

# పంచకోశముల విమర్శ

| | | | | | |
|---|---|---|---|---|---|
| కోశములు | అన్నమయకోశము | ప్రాణమయకోశము | విజ్ఞానమయకోశము | మనోమయకోశము | ఆనందమయకోశము |
| దేహములు | స్థూలశరీరము | సూక్ష్మశరీరము | కారణ శరీరము | మహాకారణశరీరము | మహాకారణాతీతం |
| అవస్థలు | జాగ్రతావస్థ | స్వప్నావస్థ | సుషుప్తావస్థ | తుర్యావస్థ | తుర్యాతీతం |
| అభిమానులు | విశ్వుడు | తైజసుడు | ప్రాజ్ఞుడు | ప్రత్యగాత్మ | సుద్ధాత్మ |
| ఇంద్రియములు | అహంకారము | చిత్తము | బుద్ధి | మనస్సు | జ్ఞాత |

# దశ వాయువులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| వాయువులు | అపానవాయువు | ప్రాణవాయువు | సమాన వాయువు | వ్యానవాయువు | ఉదాన వాయువు |
| వర్ణములు | హరితము | ఇంద్రనీలము | సునీలము | గోక్షీరము | మంచుబిందువు |
| స్థానములు | గుదము | హృదయము | నాభి | శరీరవ్యాపకము | కంఠము |
| కర్తలు | విశ్వకర్త | విశిష్టకుడు | జయుడు | విశ్వయోని | అజుడు |
| పనులు | చెడువాయువు వెడలించుట | శ్వాసనిశ్వాసము | నాడులయందు వ్యాప్తిజేయుట | అన్నము జీర్ణము జేయుట | పలుకుపలికించుట |

# పంచకోశముల వివర్ణ

| కోశములు | అన్నమయకోశము | ప్రాణమయకోశము | విజ్ఞానమయకోశము | మనోమయకోశము | ఆనందమయకోశము |
|---|---|---|---|---|---|
| దేహములు | స్థూలశరీరము | సూక్ష్మశరీరము | కారణ శరీరము | మహాకారణశరీరము | మహాకారణాతీతం |
| అవస్థలు | జాగ్రతావస్థ | స్వప్నావస్థ | సుషుప్తావస్థ | తుర్యావస్థ | తుర్యాతీతం |
| అభిమానులు | విశ్వుడు | తైజసుడు | ప్రాజ్ఞుడు | ప్రత్యగాత్మ | సుద్ధాత్మ |
| యింద్రియములు | అహంకారము | చిత్తము | బుద్ధి | మనస్సు | జ్ఞాత |

# దశ వాయువులు

| వాయువులు | అపానవాయువు | ప్రాణవాయువు | సమాన వాయువు | వ్యానవాయువు | ఉదాన వాయువు |
|---|---|---|---|---|---|
| వర్ణములు | హరితము | యింద్రనీలము | సునీలము | గోక్షీరము | మంచుబిందువు |
| స్థానములు | గుదము | హృదయము | నాభి | శరీరవ్యాపకము | కంఠము |
| కర్తలు | విశ్వకర్త | విశిష్టకుడు | జయుడు | విశ్వయోని | అజుడు |
| పనులు | చెడువాయువు వెడలించుట | శ్వాసనిశ్వాసము | నాడులయందు వ్యాప్తిజేయుట | అన్నము జీర్ణము జేయుట | పలుకుపలికించుట |

# జీ వ చ తు ష్ట య ము లు

| | | | | |
|---|---|---|---|---|
| స్థూల శరీరము | సూక్ష్మశరీరము | కారణశరీరము | మహాకారణశరీరములు | శరీరములు |
| జాగ్రతావస్థ | స్వప్నావస్థ | సుషుప్త్యావస్థ | తుర్యావస్థ | అవస్థలు |
| నేత్రము | కంఠము | హృదయము | సహస్రారము | స్థానములు |
| విశ్వుడు | తైజసుడు | ప్రాజ్ఞుడు | ప్రత్యగాత్మ | అభిమానులు |
| మకారము | అకారము | ఉకారము | ఓంకారము | మాతృకలు |
| క్రియాశక్తి | ఇచ్ఛాశక్తి | జ్ఞానశక్తి | ఆదిశక్తి | శక్తులు |
| పాతాళము | మర్త్యము | స్వర్గము | అధోలోకము | లోకములు |
| అహంకారము | మనస్సు | బుద్ధి | చిత్తము | ఇంద్రియములు |

# శోడశి మహామంత్ర రహస్యము లేక శోడశ కలలు

| | | | |
|---|---|---|---|
| స్థూలశరీరము | సూక్ష్మశరీరము | కారణ శరీరము | మహాకారణ శరీరము |
| విశ్వుడు | తైజసుడు | ప్రాజ్ఞుడు | ప్రత్యగాత్మ |
| విరాట్ | హిరణ్యగర్భ | అంతర్యామి | అవ్యాకృతుడు |
| అహం బ్రహ్మ | హయమాత్మబ్రహ్మ | తత్వమశి బ్రహ్మ | ప్రజ్ఞానంబ్రహ్మ |

| | | | |
|---|---|---|---|
| జాగ్రతావస్థ<br>స్వప్నావస్థ<br>సుషుప్తావస్థ<br>తుర్యావస్థ | స్వప్నావస్థ<br>సుషుప్తావస్థ<br>తుర్యావస్థ<br>జాగ్రతావస్థ | సుషుప్తావస్థ<br>తుర్యావస్థ<br>జాగ్రతావస్థ<br>స్వప్నావస్థ | తుర్యావస్థ<br>జాగ్రథావస్థ<br>స్వప్నావస్థ<br>సుషుప్తావస్థ |
| స్థూలశరీరము<br>జాగ్రతావస్థ<br>విశ్వుడు<br>కంటిమొన | సూక్ష్మశరీరము<br>స్వప్నావస్థ<br>తైజసుడు<br>కంఠము | కారణశరీరము<br>సుషుప్తావస్థ<br>ప్రాజ్ఞుడు<br>హృదయము | మహాకారణ శరీరము<br>తుర్యావస్థ<br>ప్రత్యగాత్మ<br>సహస్రారము |
| అనుట<br>వినుట<br>కనుట<br>మనుట | వినుట<br>కనుట<br>మనుట<br>అనుట | కనుట<br>మనుట<br>అనుట<br>వినుట | మనుట<br>అనుట<br>వినుట<br>కనుట |

## ద్వాదశి మహామంత్ర రహస్యము

| | | | |
|---|---|---|---|
| చిత్తు = అనాత్మ<br>సత్తు = ఆత్మ<br>ఆనందం = పరమాత్మ | జీవుడు<br>ఈశ్వరుడు<br>బ్రహ్మము | అచేతనము<br>చేతనము<br>చైతన్యము | అజ్ఞానము<br>విజ్ఞానము<br>సుజ్ఞానము |

# శ్రీ మధచల సువిచార కందములు

॥కం॥ గురుడే బ్రహ్మని విష్ణని గురుడేరుద్రుడని యాత్మ గురుడే యనుచున్
గురుజేరి నమ్మి యుండెడి పరిపూర్ణుల పాపములకు ప్రణమిల్లదనే 1

॥కం॥ గురుడే అజమని శివమని గురుడే హరికేవలాత్మ గురుడేయని స
ద్గురు దేవుగొల్తునిశము గురుదేవావందనంబు గురుప్రభుదేవా 2

॥కం॥ సయ్యద్ బురహనుల్ గురు వెయ్యాయ విధంబులను వేడెదమిమ్మున్
అయ్యావడమాల పేటలో కయ్యముతేకుండ మమ్ముకడతేర్చితివే 3

॥కం॥ జ్ఞానమగు తనకు తానే జ్ఞానాతీతము బయలుగాంచిన చూపె
శ్రీనాధమౌని సద్గురు ధ్యానించి నమస్కరింతు దారుణిలోనన్ 4

॥కం॥ శ్రీ కరవేమన గురువరు ప్రాకటముగ హృదయమందు ప్రస్తుతిజేతున్
నీ కన్యమేమి లేదని నీ కరుణామృతము చూపు శ్రీ గురుదేవా 5

॥కం॥ నంబివేమన్నయనుచు కుంబినిజమల్లెగలసి కూడిన నేమో
శంభుని మూడవ నేత్రుడ జంభజులకు కానవశమె జయ వేమన్నా 6

॥కం॥ గురుసుతుడగు వేమన్నను ధర సకల జనంబులెల్ల దలచిననేమో
హరునకు మూడవ నేత్రుడ పరులకు దెలియుంగవశమె పశుపతివేమా 7

॥కం॥ వడమాలపేట లోపలోపల కడువేడుకతోడ నీవు కారుణ్యుడవై
చెడులేని గురు కృపాంభుది నిడె సుజనులకెల్ల సూటి విజవేమన్నా 8

॥కం॥ భాగవతనాథమౌనికి శ్రీ గోవిందమ్మ సతికి శ్రీకరసుతుడౌ
భాగుగ వేమన్నని భూ భాగమునన్ బుధుల కృపను ప్రబలితివేమా 9

॥కం॥ జననము మరణము రెండును మననముగానుంది వేరెమరుగేముందీ
మననము గురుకృప కలిగిన జనన భ్రాంతియునులేదు జయవేమన్నా 10

॥కం॥ వేమన్నను కనుగొన్నను వేమన్నావిన్నకన్న యెటుకనుగొన్నన్
వేమన్న కన్యమున్నదే వేమన్నా నీవెగాక యేదిగతిన్నా 11

॥కం॥ దృష్టజనంబుల నైనను నిష్టను గనరాక సకలనిగ మార్థంబుల్
కష్టపడి చదివి హంకృతి నష్టంబును చూడరైరి నయ వేమన్నా 12

॥కం॥ కంటిని కన్నులు లేకను వింటిని వీనులునులేక వినవేడుకచే
నంటిని జిహ్వయు లేకను నంటిన మర్మంబు తత్వమదియే వేమా 13

॥కం॥ సన్నిది జేరితిమందురు సన్నిధియన భావమేమి సద్గుణవంతా
సన్నిధి జేరిన నిన్నును సన్నిధి వివరించిచూపు సద్గురుపుత్రా 14

॥కం॥ గురుకృపచే నీ మర్మము కరములు జోడించి వినుచుకనుగొన్నపుడే
స్థిరముగ పరిపూర్ణుడౌ నరమరనింకెందుకయ్య నయగుణశాలీ 15

॥కం॥ యెన్నైనున వచ్చును యింటిని విభజించుదాన్ని వితరణగానుకే
సున్నగ యున్నది జగమున అన్నాదాన్నెరుగ భ్రాంతిసున్నయుగాదే16

॥కం॥ గురుపూజలనుచు ప్రీతిగ గురువరుగనలేక కలదే కుంభము రీతిన్
గురుతుకు మ్రొక్కెద రేటికి గురువగునె కలిశ మెపుడు కుంబవిపుత్రా17

॥కం॥ యిట్టి భ్రమవట్టి చదువులుదిట్టముగా దేహమున్న కొలదియుచదువన్
గుట్టుగ గురుకృప గనకను బట్టబయల్ గానరాదు భ్రమవిడదుసుమీ18

॥కం॥ కనపడు పదమును గనకను వినబడువేదములపొత్తు విడువక భ్రమచే
అనమానమతిశయంబై మనుపటి జనన మరణమును బొందుసుతాన్ 19

॥కం॥ పూర్వపుణ్యోదయమున సర్వత్రానిండియుండు సద్గురు కరుణన్
పర్వత గనుగొన భ్రాంతియు నిరషణమై వీడిపోదు నిజగురుపుత్రా20

॥కం॥ తావును గానక లేకను చావును పుట్టువును కల్గి సకల జనంబుల్
తావందే సంచరింపుచు తావున తనుగన్న భ్రాంతి తగులదుపుత్రా 21

॥కం॥ ధర్మాధర్మ విలక్షణ మర్మంబగు గురునివాక్య మహిమ నెరిగిన
దుష్కర్మ సంసార బంధము నిర్మలముగ వీడిపోవె నిజగురుపుత్రా22

॥కం॥ వున్నది కన్నను లేనిది తిన్నగనే వీడిభ్రాంతి తిప్పలుగుయా
వున్నది గానక లేకను వున్నిదనెడి భ్రాంతియందు వురకకుపుత్రా 23

॥కం॥ గురు సూత్రము నెరుగక యీగురుతెరిగిడి యెరుకభ్రమను కోరిననరులీ
గురుతను,సాక్షికి లోబడి గురుమరుగెరుగంగలేరు గురుపుత్రమణి 24

॥కం॥హరిమయము విశ్వమంతయు హరివిశ్వమయుండు సంశయుముపనిలేదా
హరిమయముగాన్నిద్రవ్యము పరమాణువులేదు వంశపావనివింటే 25

॥కం॥ తనువును దాటిన ముక్తికి లలితుండౌ మనుజుడెపుడు లాలితముగనా
తలపుడిగి ముక్తిగనుగొను పరిపూర్ణుడు శివము కుంద పరమానందా 26

॥కం॥ తరికడవ కుదురుతానట తరికంభము త్రాకతాడునుతానటచూడన్
తరిచెడివాడును తానట హరిహరి హరివితరణంబు హరియే యెరుగున్ 27

॥కం॥ కామింపకయును సర్వము కామించేయున్నైన ముక్తికామించి తగన్
లోమించి పరమ పురుషుని నేమించు భజించు తత్వనిపుణుండధిపా 28

॥కం॥ గురుపదములు సేవింపుచు గురువాక్యము నమ్ముకొనుచు గురునుతి వినుచున్
గురుమంత్రము జపియించుచు గురుసన్నిధి నుండవలయు గురుపుత్రుడిలన్ 29

॥కం॥ గుడిగూలును నుయిబూడును వడినిల్లకు చెరువుదెగును వనములు ఖిలమౌ
చెడనిది గ్రంథంబొక్కటి కుడియడమసుజూడకన్న గువ్వలచెన్నా 30

॥కం॥ రాకడ పోకడ లేకను యేకస్థితనుండునట్టి యే గురునాధా
అకర్ణింపు మ్రొక్కెద నీకరునిటు సూటిపరచు శ్రీగురునాథా 31

॥గీ॥ నీటిలోపల తెరగల్గు నీటనణుగు చాట్పుననుమాయ తాబుట్టి చనును
తానె నద్వయ బ్రహ్మ పరమ పూర్ణాబ్ధియందు కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ

॥గీ॥ స్వప్నమున సర్వాది సముదయంబు తనకు యేలా
గదొచునో తద్యమగుచు నట్లు దోచును యె
 రుకందు నఖిల జగము కల్పనాతీత యోగాత్మ

॥గీ॥ ఎరుక మరుపులకును జూడ యెరుక సాక్షి య
రుకె విశ్వమెల్లను యెరుగబడును గావున ఇట్టి
మాయకు కారణంబు యరక యదిగానిదే మహా
పరమబంధులు కల్పనాతీత యోగాత్మకేవలాత్మ

||గీ|| యరుకటన్నను మరుపన మనసంగ మాయయన బుద్ది
హంకృతి కాయమనిన జగము జీవుడనంగ తానగుచునుండు
కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ

||గీ|| ఆత్మవలనబుట్టు ఆత్మవలన బెరగి ఆత్మవలన లయము
నొందు జగము అత్మకంటె మాయ అగపడదెందును
రాజబాట చూపురాజయోగి

||గీ|| యెరుకయున్న జన్మమరణముల్ దప్పవు యెరుకబోవ
రెండు యెరుకతో జను నిప్పున్నచోట నిక్కంబె పో
గయును రాజబాటజూపు రాజయోగి

||కం|| ఎందెందు వెదకి చూచిన అందెందున నుండు యెరుక
అంతట కలదా అందిందనకను సూదిడ సందైనను
లేక బయులు సర్వము నిండున్

||కం|| జగముల నంటక ముట్టక జగముల మూలంబు ఎరుక స
వ్వడి వినకన్ జగముల లోపల వెలుపల నగుపడు పరి
పూర్ణ బ్రహ్మము మంతయు లేకన్

||కం|| లోకత్రయము నెరుంగక లోకాలోకములు లేక లోకులు లేకన్
లోకాధారముగాకను ప్రాకటముగ వెలయు బట్టబయలెల్లపుడున్

||కం|| ఆకాశ ప్రకాశంబుల నేకాలమునంటబోక నెల్లపు
డు బయల్ చీకాకు చింతలెరుగక నేకస్థితి నుం
డు నిండి నిశ్చలమగుచున్

||కం|| యెక్కడ నుంటిని ముందుగ యెక్కడయున్నాను నిప్పుడు
యెక్కడ బోదున్
మక్కువతో నారూపము నిక్కముగా నీదుమహిమ నెరిగింపగదే 33

||కం|| హరి మహిమ తనకు దెల్పెడు గురుడునరుండనుచు దలచు
కుంఠిత భక్తిన్

తిరుగు పురుషు క్రమకరిచౌచము భంగి నిరర్థకంభదిపా 34

॥కం॥ తిమిర హరిరాకకోరెడి కమలంభుల భంగి మేము కారుణ్యుండౌ
తమరాక కెదురు చూడని నిమిషంబులులేవుమాకు
నిశ్చయము హరీ 35

॥కం॥ గురువాక్యంబను సిరిచే గురుతెరిగెడి దరిద్రంబు గూల్చి నిరతమున్
గురువరు కన్యము లేదని గురుమరు గెరుగంగలేరు గురుపుత్రమణీ 36

॥కం॥ యెందాక ఆత్మదేహము నొందెడు నందాక ఖర్మయోగము లటపై
జెంపవు మాయాయోగ స్యందితు పైరి త్త జాలపవనేమిటికిన్ 37

॥కం॥ నడిపించు కర్తలుండగ నడచెడి ఘనకేమికొదు వన నవరతంబున్
నడిపించు సద్గురుండే నడిపించును నన్ని వేగనయగుణవంతా 38

॥కం॥ గురుకనుశాజ్ఞను కనుగొని పరిచర్య యొనర్చుచుండు భక్తుడు భక్తి
పరిపూర్ణబోధ బొందును పరమోదార ప్రచండ బంగారుకొండా 39

॥కం॥ భ్రమయే జన్మకు మూలము భ్రమయే మానాభి మాన
భ్రష్టో కృతులన్
భ్రమయేనేనను నీవును భ్రమయుడిగిన యున్న బంధులు
ప్రత్యక్షమగున్ 40

॥కం॥ యెప్పటికి యొక్క రీతిగ తప్పక నిల్చున్న దాన్ని దయతో గురుడన్
చెప్పినకని అగపితముగ తిప్పలు గల నిన్ను నీవు తెలిసెడి సరిరా

॥కం॥ అంతర బాహ్యమునియెడి వింతల శోడశని జూచి వెరవకు సతమున్
అంతటనిండిన ద్వాదశి చింతలు గమగొన్న భ్రాంతి చింతలు
దొలగున్ 42

॥కం॥ విదితంబుగ నద్వైతుని సదమల రూపంబునందు సంకల్పోర్ముల్
బొవలుచు విచ్చుచు వెలుగుచు మది విస్మృతి జేయు
పండ మావులరీతిన్ 43

॥కం॥ నేననిన తనువుకు అభిమానమునకు నర్థమగు ప్రమాద వశమునన్
గాన నివి రెండు నర్తములు నేను నేనన నేను కేవలాత్ముడనగా 44

॥కం॥ తనుతాగానని మనుజుడు మనముని రూపొందింప బడక మసలుచు దిరుగున్
తనుతాగనిన పురుషు నెమ్మన మానందాబ్ధి యందు మఘ్నత మెందున్ 45

॥కం॥ బయలందు బుట్టు సర్వము బయలందే లీనమౌను బ్రహ్మాండంబుల్
బయులే తానని తెలిసిన బయలందే ముక్తి బట్టబయలుర వేమా 46

॥కం॥ అల బ్రహ్మము బొందెదనని తలచిన జనులందలేరు తత్త్వపదంబున్
తలచక దీరుడు బొందును నెలకొని బ్రహ్మస్వరూప నియతిని వత్సా47

॥కం॥ చదువులు చదువగనేలా చదువులలో మర్మమరసి చదువగలేని
చదువులు మోతకేకానీ చదువులలో ఫలితమేమీ సారవిచార 48

॥కం॥ నడిపించుకర్త నాజ్ఞను నడిచెడు భక్తుండు కన్నఖిలాత్ముడౌ
నడిపించునన్ని పనులను నడిపెడు గుహకీలుకన్న నచలుడుగాడే 49

॥కం॥ గురునాజ్ఞతో మెలగెడు గురుసుతుడగు నాకునెపుడు గురువరుదయచే
గురుతెరుగ యెరుక తొలగెను గురుకరుణే శరణమయ్యె గురుప్రభు దేవా 50

॥కం॥ గురువరు సత్కృపచేతను గురుతెరిగెడి యెరుక విడచి గురువరు కృపచే
గురుసాన్నిధ్యము గనుగొని గురుతన బంధంబుగలదె గురుపుత్రమణీ51

॥కం॥ చూచితివా సర్వంబును చూచితివా సర్వముండు సూటిని గూడన్
చూచితివా కలయెరుకను చూచితివా కలలేని యెరుక శూన్యం బయ్యేన్ 52

॥కం॥ తనువు మనము విడచి తనయుల చుట్టాల నాలి విడచి సంపదాలి విడచి
నిన్నేకాని అన్యమెన్నడు నెరుగని వాని విడువనెట్టి వానినైన 53

॥కం॥ కర్మము తొలగిననాడే ధర్మము ప్రాప్తించె గురుడు దయతోనాకీ
నిర్మల హృదయము జొచ్చెను మర్మము గురువాక్యమిందు నుతి.
భ్రమతొలగెన్ 54

॥కం॥ అదివిని నే నాల్గు విధంబుల సదమల సద్గురునిసేవ వవలకచేయున్
ముపమున తానే నేనకను పదిలంబుగనన్నునైక్య పరచుక
యుండెన్ 55

॥కం॥ యెరుకెట్టిదో కనుగొనుమా యెరుకెందున కానబడునో యెరిగిన
మృషయౌ
యెరుకచనుచెంచుతావును పరిపూర్ణంబనుచు నమ్మ పావన తిలకా 56

॥కం॥ గురుపద సంవర్శనమున గురుపద జలజాలములను గురుపద పూజన్
గురుపదవినుతుల త్రిజగద్గురు పదసంప్రాప్తియగును
గురుభక్తులకున్ 57

॥కం॥ గురుతత్వంబున కంటెను పరమొక్కటి వేరులేదు పరికింపగా
గురుమూర్తి కన్న నధికుండరయన్ భువిలేడటంచు హరుడు
విధించెన్ 58

॥కం॥ జ్ఞానియనగ వేరొక్కడు నేనుసుమీ తెలియనాతనికి నాకును సు
జ్ఞానముచే పరికింబగ గానబడదు భేదమెందుగ వినుతచరితా 59

॥కం॥ అభిమానమె జ్ఞానంబగు అభిమానం విడచిచూడ అంతట బయులే
అభిమానరహితులకు శ్రీభుదవర్యుల శరణములకు శరణంబనరే 60

॥కం॥ పరిపూర్ణమనిన యచలము యెరుకన విశ్వంబు తనువు యెరుకననేని
యెరుకన నీ సంకల్పంబగు యెరుకను త్యజియించి యెరుకే
పోవున్ 61

॥కం॥ జలమందు మొదలులేకనె జలచరములు పుట్టి పెరిగి సమ శివరీతిన్
వలపరిపూర్ణములో విలసజ్జన నంబుస్థితియు విలయములౌరా 62

॥కం॥ చూచితి లోవెలిలేకను చూచుతి గురురూపమందు చూచితి సర్వం
చూచితిచు పును లేకను చూచితినే నైనచూపు చూతివేమా 63

॥కం॥ గురుడనగా పరమాత్ముడు పరగంగా శిష్యుడనగ పటుజీవుడనన్
గురుశిష్య జీవసంపద గురుతరముగ గూల్చునతడు గురువగువేమా 64

॥కం॥ గురుధనము గూర్చనేటికి గురుశిక్షందవిలమంత్ర కోవిదులై స
ద్గురుధర్మనిరతునేనిన్ గురువరులకు శిష్యవరులు గూర్చిన
ధనమున్ 65

॥కం॥ గురువట యెవరికి గురువో హరిహరితను తెలియులేని యాతడుగురువా
గురువనుట సిగ్గుగాదా శరణాగత సుప్రసన్న సంపగిమన్నా 66

॥కం॥ కీడొసగెటి గురుడేలా గాడిద వాలంబుబట్టి కావేరిదన్
గుడునె గుండెలు బగులగ ఝాడించదె రొమ్ముపగల సంపగిమన్నా 67

॥గీ॥ తన్నుతానెరుగడు తామెవ్వరికి నేర్పు పాలు మాలినయట్టి పశువుకొడుకు
కాసుల కొరకైతె కర్మమెుడిగట్టురా విశ్వదాభిరామ వినురవేమ 68

॥గీ॥ గురువుచిల్లగింజ కుంభమీదేహంబు ఆత్మజలము కలుషమడిగినట్లు
తెలివి విరచేనేని దివ్యామృతమురా విశ్వదాభిరామ వినురవేమ 69

॥గీ॥ యెరుకచేతను గరుశిష్యులెన్నవలయు యెరుక తెరదీయు
గురుశిష్యులెవరులేరు జ్వాల కర్పూరన్యాయమై చనుదలంప
అశిపదాతీత శేషాచలార్యవర్యా. 70

॥గీ॥ చిత్ప్రకాశంబు కనురెప్పపాటుజెందు సత్ప్రకాశంబు తనువుకు
సఖ్యమయ్యె
గగనమును శూన్యమననది భూతగణముగాని ఆవరణలేని బయలిది
యగువెపుత్రా 71

॥గీ॥ బయలుగనలేక సర్వంబు బయలటంచు ఊహ బొదమిన సాధింప
యున్న బయలు
గానబడశక్యమే గురుణి కరుణలేక గురుకృపాంజనమే బయలు గురు
సుపుత్రా 72

॥గీ॥ అంబుజాక్షినిరుపమానంద నిస్సంగ నిర్మలాత్మతత్వనిగమ వేద్యులైన
యాత్మతత్వమదినీవు యునినేను నఖిల ప్రపంచంబు మదియె
యనుచు 73

॥గీ॥ యేమిజెప్పుదు యీామేను యీా జగంబులేదు నిశ్చయముగా నొక్క
లేశమైన
శుద్ధ చిన్మాత్ర మగునాత్మ తత్వమేను గాననే కల్పనలునాకుగాన
నెపుడు 74

॥గీ॥ తల్లి తండ్రి గలరు తగుజన్మాజన్మాన అరయ బంధుమిత్రులట్లుగలరు
తన్నుదెల్పు గురుడు తగదొరకడు భువిదొరకు డెల్లముక్తి
దొరకుట దిపా 75

॥గీ॥ ఇహపరంబులు రెండు యింపుగా నెచ్చోట మురుయుచున్నవో యట్టి
మూలమెరిగి
సర్వధర్మములను సద్గురు కరుణచే నడుపువారి కొకటి నడ్డుగలదె 76

॥గీ॥ పుత్రుడె తండ్రిపరికింప పుత్రితల్లి పుత్రిపెండ్లాము పెనిమిటి
పుత్రుడరయ
శత్రుడె గురుడు సుస్థిరసోదరతకు దీని భావంబు దెలియ పామర
జనులకరదు 77

॥గీ॥ జ్ఞానముతానై జ్ఞానంబు వెదకిన జ్ఞానమెక్కడ నుండి కానబడును
కానబడెడి గురుని కరుణచే గనుగొన్న జ్ఞానితానుగాక ఖర్మమగునే78

॥గీ॥ తావుగాననివాడు తనువును ధరియించి తావుగానలేక తనుకులాడు
తావుగన్న వెనుక తనువును విడనాడి తావుతేట పరచుతత్వవేత్త 79

॥గీ॥ సూటిలోనిమాట చూడంగలేకను మాటకల్ల యనిరి మనుజులెల్ల
మాట గురునిచాత మరితేటగాగన్నచావు పుట్టుగలదే సదయులారా 80

॥గీ॥ యితర సంకల్పములులేక యెపుడుతాను సచ్చిదానందాత్ముడనని
సుప్రసన్నవృత్తి
తన్నుతాగను చిత్తంబు తనకుతానె నొలయునిండనావలము పగిది 81

॥గీ॥ పలుకుమన్నవాడు పరగంగ గురుమూర్తి పలుకుచున్నవాడు పరమ
గురుడు
పలుకు వినుచునుండు బ్రహ్మంబు నొక్కడే ననుచు దెలియవలయు
నాత్మవిదులు 82

॥గీ॥ కన్నుచూడలేదు కర్ణంబు వినలేదు తనువొకప్పుడైన తాకలేదు
మనసు తలపలేదు మాటపొగడనట్టి యీశుని రతమునే భజించు 83

॥గీ॥ దెలియబడక సర్వము యవ్వడు దెలియుచుండుగనబడక
యవ్వడుగనుచునుండు
వినబడకసర్వము వినుచునుండునట్టి జగదేక వల్లభున్నాశ్రయింతు 84

॥గీ॥ అట్టి సద్గురుబోధ ననుదినంబు పట్టువదలక సేవింప మొట్టమొదలు
గట్టిగా దాన్ని గనిపెట్టి పట్టుమాపు గుట్టుగురుసాజ్ఞయనిబోధ
దిట్టబరచు 85

॥గీ॥ పుట్టి గోచంటగాబెట్టి భూతబూశి గుహల గూర్చుండిప్రాణాల గుదియ
బట్టి
తనువు పీడింప తత్వంబు గనుటయెట్లు
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి 86

॥గీ॥ గగనమునుగాంచి బయలంచు గర్వపడకు చిత్ప్రకాశంబు బయలంచు
చెప్పబోకు
సత్ప్రకాశంబు బయలంచు చదువబోకు యిదుయుబయలంచు
యెరుగబోకు 87

॥గీ॥ సర్వదేశంబులందును సర్వకాల సర్వవస్తువులందు సంపూర్ణముగను
సర్వవానిండి సర్వంబు నంటకెపుడు సర్వమ్ముయుద్దై ప్రకాశించు
పరమ గురుడు 88

॥గీ॥ యేమియన్నను వేరుగానెన్నబోకు యేమివిన్నను వేరుగా నెంచబోకు
యేమికన్నను వేరుగానెరుగబోకు యేమి విన్నను వేరుగా నెంచబోకు
యేమికన్నను వేరుగా నెరుగబోకు సుట్టుగురుగోప్యమిదె చూపు
దిట్ట పరచు 89

॥గీ॥ గురుపదాంభోజములను యభిషేకంబుజేసి తజ్జలము శిరమునందు
జల్లుకొనుచు

గ్రోలు సద్భక్తుడఖిల తీర్థముల గ్రుంకు ఫలదు బొందు ననగ
చరితా 90

॥గీ॥ తనువు నీవుగావు తలుపులునీవుగావు యింద్రియములుగావు
యెరుకగావు
తెలుపు మరుపులేని తెరవ యేనీవయా చింతదీరముక్తి చేరున నయా91

॥గీ॥ విత్తులేని యట్టి వృక్షమొక్కటిపుట్టె ఫలము పుష్ప పత్రి మొకటి
మొదలులేదు
సాకు లేదుచూడ సాపాటునకు లెస్స దీని భావమేమి తెలుపుముక్తి 92

॥గీ॥ నీవు పృథివిగావు నీరగ్నియునుగావు పవనమిన్నిగావు వీనికెల్ల చెప్పి
చూపరాని చిద్రూపమైనట్టి సాక్షిగాక తెలియుమయ్యనిన్ను 93

॥గీ॥ యెరుక మరుపుల నెరిగెడి యెరుకనేను విధినిషేదములగాంచు
విభుడనేను
తర్కములకెల్ల తర్కించు తత్వమేను నేను నేననీ విభజించు
నేతనేను 94

॥గీ॥ మేనుగాను నేను మేనునాకునులేదు జీవుడేనుగాను చిన్మయుండ
ననెడి తెలివియు నేను నటుగా నక్షరమైన జీవి తేప్పయేల
వేయవలయు 95

॥గీ॥ పత్తి వల్లను నైనట్టి పుటములెల్ల చిత్రవస్త్రల పుటములై
చెలువు గాంచు
ద్ధాత్రి జనులకు పత్తియనన్ తలపు గలదె యెరకచేతను జగమౌట
యరయలేరు 96

॥గీ॥ పంచ విషయములను పంచేంద్రియములచే గాంచు తెలివినేను
కపివరేణ్య
పంచకోశముల బంచభూతములను యెంచిచూచునట్టి విభుడనేను97

॥గీ॥ నిదురబోవుచుండెడి నెరిమేలు కొనునపుడు కలవరింపుచున్న
కాలమందు

సకల వృత్తులకును సాక్షియునై వెల్గు ప్రవిలాత్మనీవెభాసురాంగి 98

॥గీ॥ స్వప్నమందునెట్లు సంచారమొనరించి మేలుకాంచి యెరక
మెల్లనరుగు
నుభయ మెరుగునట్టి నుత్తమజ్ఞానంబు తత్వమట్టిదైన తలుపునేను 99

॥గీ॥ పలుకు నెచటవీడు పలుకునెచట బల్కు పలుకునట్టిచేది పులుకు
దెలియ
రామభద్రునిపల్కు రమ్యమౌ భాగవత పలుకుతేట బడదె
భద్రులారా 100

॥గీ॥ మాటలోనిమాట సూటిలోనుండంగ సూటిలోని మాట సూడలేక
భ్రాంతిచేత కర్మబద్ధులై ప్రజలెల్ల భ్రాంతి వీడగలరె భద్రులారా101

॥గీ॥ మాటలోనబుట్టి మాటలోన బెరగి మాట తెలియలేని మనుజలేల
మాట గురునిచాత చులకనగాగన్న చాటిలేని తావుబాటుయగునె 102

॥గీ॥ మాటలోనిమాట సూటిలోనుండంగ సూటిదెలియలేరు సూకరములు
మాట గురుని చాతచులకనగాగన్న సాటిలేనితావు బాటయుగునె 103

॥గీ॥ దేవతార్చన జపహోమ తీర్థ యాత్ర దానధర్మాది క్రతు ముఖ్య
తపముజేయు
పుణ్యములకంటె గురుజేరుపూర్ణఫలము అశిపదాతీత
శేషాచలారవర్యా 104

॥గీ॥ తనువు గలవారికి బోధతరముగాదు తనువుగలవారికి బోధ తగదు
తెలియ
తనువులేనట్టి వారికి తత్వబోధ అసిపదాతీత శేషాచలార్యవర్యా 105

॥గీ॥ దశమి ఏకాదశియును వ్రతముచేత మెధుకు దినకున్న దుర్గుణమేల
మాను
పుట్టపై గొట్ట నురగంబు జచ్చునెట్లు అసిపదాతీత శేషాచలార్య
వర్యా 106

# గణపతీశ్వర శతకము

॥గీ॥ తానుకలలోన రాజ్యంబు దరచుగాను జేరిమేల్కొ గ కలకల్ల జేరిమెలగు
రతిగురుబోధమేల్కొ నరిత్తకాను గణపతీశ్వర గురురాయకౌశికేయ 1

॥గీ॥ సర్వమునుమాయ యీరీతి సత్యమనుచు దెలశి సంతత మొందుటే
తెలివిగాక
తికమతలు జెందు తెలివియు తెలివిగాదు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 2

॥గీ॥ ముట్టుమూలము దెలియక మూర్ఖులగుచు ముట్టుదానిని జూచుచు
కముర యుచుండ్రు
యట్టి వారలు తువకెట్లు ముట్టుతారు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 3

॥గీ॥ సతియులేనట్టివారికి సుతుడులేడు సుతుని బడయని వారికి గతియు
లేదు
వెతలనుచు సుజ్ఞానసుతుని బడయు గణపతీశ్వరగురురాయకౌశికేయ 4

॥గీ॥ సన్యసించెడి తలబోడి స్వాములెపుడు సన్యసింపగలేరైరి సంశయముల
సంశయాత్మునక శరీరి సరణి దెలియ గణపతీశ్వర గురురాయకౌశికేయ 5

॥గీ॥ జంగమునే నటించును లింగమొకటి కంఠమందున గట్టి నగలదె
ముక్తి
లింగజంగము జేయని జంగమేల గణపతీశ్వర గురురాయ కౌశికేయ 6

॥గీ॥ బ్రహ్మమెరుగగలేరైరి భ్రమయు జెనులు బ్రహ్మ మెరుగని బ్రాహ్మణు
భ్రమలకేల
బ్రహ్మ మెరిగినవాడెపో బ్రాహ్మణుండు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 7

॥గీ॥ రాజకుల సంభవుటచుంరా జ్యకాంక్ష రాజ్యపరిపాలనముజేయు
రాజుగాడు
రాజయోగంబు దెలిశిన రాజుగాని గణపతీశ్వర గురురాయకౌశికేయ 8

॥గీ॥ ఆత్మవేత్తలమని యదరి పడచు నాలినొల్లక తిరగదు రతిరయమున
ఆత్మపురుషుండు దేహంబునాలగాదే గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 9

॥గీ॥ సకలశాస్త్రంబు లెల్లను చదువువారు సదువుకోకున్న వారలు సమము గాదె
సద్గురువులేక నిక్కంబు సాధ్యమగునె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 10

॥గీ॥ సారమేమియు లేదు సంసారమనుచు సన్యశింపగన సంసారబంధ మెల్ల
నాత్మ దేహేంద్రియంబులనంకుండు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 11

॥గీ॥ గురురహస్యము దెలియక కుటిల మతులు యోగగంధర్వ పురిజొచ్చి విరాగులగుచు
మాయచిత్రంబు జూడగా మరిగినారు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 12

॥గీ॥ గుహల జొచ్చియు కొందరు కూడు నీల్లు విడచి తామేమిగన్నారు వెర్రివారు
మూల జేరినవారెకాని ముక్తియెట్లు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 13

॥గీ॥ సకల శాస్త్రార్థ జాలముల్ చదివి తెలియ సద్గురువులేక నిక్కంబు సాధ్యమగునె
నిజము తెలియని చదువులు గజిబిజేల గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 14

॥గీ॥ కాశికేగిన వారికి కాశిగాక యూసవదలి విదేహులై యమల పదము
జెందగలరె యెవరైనను శీఘ్రముగను గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 15

॥గీ॥ నిర్మల జ్ఞానమనియెడి నీటిచాత ఖర్మఫల పంచకంబును గడుగక
గంగకేగి
యేమి ఫలమని తలచిరో యెలమి నరులు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 16

॥గీ॥ సప్తకోటి మహామంత్ర జాలమెల్ల దెలిశి పకెలిడు దంతయు తెలివిగాదె
తెలిశి కంటెను వేరైన తెలివిమాయ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 17

॥గీ॥ బ్రహ్మశాస్త్రాస్త్ర మాదులు బ్రాహ్మణాది కులము లెల్లను క్షణములో
కూలిపోయె
పదియు రెండక్షరంబుల పలుకెరుంగ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 18

॥గీ॥ యెల్లవారికి శకునంబు లెరుగ బలుకు బల్లితనుతాను
కడుగులో బడినరీతి
యెరుక బ్రహ్మంబు తానని యెరుగుటరయ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 19

॥గీ॥ త్రిపుటి రహితంబు గానట్టి కపటులెపుడు దీనిమర్మ మెరుంగక
దెబెలగుచు
దేవులాడుచు నుందురు దేవలముల గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 20

॥గీ॥ మాయమహామాయ నంతలో మాయమాయ మాయ మనగను నేమాయ
మాయమాయ
పావనని నిక్కముగని పోనెపోయె గణపతీశ్వర గురురాయ కౌశికేయ 21

॥గీ॥ యెరుక దేవర దేవియు యెరుకద్రష్ట యెరుక శారద విష్ణువు యెరుక
లక్ష్మి
కెరుక కానట్టి వస్తువు వెదకగలడె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 22

॥గీ॥ రాతి దేవునియందుల ప్రీతియు గలుగజేశి జనుల మెప్పించి శివ
-మహేశ్వర విష్ణు
దేవసర్వేశ్వరయన జేయుదేయువిద్య గణపతీశ్వర గురురాయకౌశికేయ23

గీ॥ తోలుబొమ్మలలో తెల్పిదోచు వరకు నిలువురాళ్లందు దేవుండు నిలచి
యొండు
తెలివి బోయిన దేవుండు తొలగిపోదె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 24

॥గీ॥ తానుజేశిన దేవుండు తనకు ముక్తి యిచ్చువాడని తలచుట పిచ్చిగాదె
తత్వమెరుగక ముక్తియు తనకులేదు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 25

॥గీ॥ కాయమే బ్రహ్మఖండము గాయకులిల కాలిపోయెడు దానికి గలదె
ముక్తి
వచ్చునా యెప్పడైనను అచ్చు పడగ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 26

॥గీ॥ మాను గెలిచితిననుమాట మాయగాక మాయ గెల్చినవారు
యీ మహినిలేరు
మాయకర్థంబుకనలేని దాయకనక గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 27

॥గీ॥ మహిమ లెన్నైన జూపును మానవుండు మాయమహిమలు బుదులు
నమ్మంగబోరు
నిజమెరింగిన మాయలు నిలువగలవె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 28

॥గీ॥ జ్ఞానమను నావచే నజ్ఞాన వార్ధిదాటి నావను విడచు తదజులకును
సాటిరారెవ్వరిల మోక్షసౌధమెక్క గణపతీశ్వర గురురాయకౌశికేయ29

॥గీ॥ యెండమావులరీతి యీ యెరుక జాడ నిజముగా దోచునేగాని
నిల్వబోదు
నేతిబీర శలాటున నెయ్యిగలదె గణపతీశ్వర గురురాయకౌశికేయ 30

॥గీ॥ యెరుక మరుపుల నెరుగకను యెరిగి విడచి వెరుక విడచిన వారిని నెరుగవశమె
హరునకైనను విధిలమర హరులకైన గణపతీశ్వర గురురాయ కౌశికేయ 31

॥గీ॥ స్నానమొల్లడు దేవతార్చనము చేయ డతల విజ్ఞాన సంపన్నుడైన యోగి
లోకులకు దెలియునే వానిలోని గుట్టుగణపతీశ్వర గురురాయ కౌశికేయ 32

॥గీ॥ ఉన్నదున్నట్లు చూచుట నుచితమార్గం మన్నెదెరుగక నహమను నడవిబడచు
గాన తప్పరుచే నరికట్టబడిరి గణపతీశ్వర గురురాయ కౌశికేయ 33

॥గీ॥ కారణాకార్యమును సుమ్మిగనుగొనంగ సిజ్జదంబుల రెండు ప్రసిద్ధముగను
బంటుబాసియునుండవు నొంటిగాను గణపతీశ్వర గురురాయ కౌశికేయ 34

॥గీ॥ తత్వమసి యటంచును పలికెదరు తత్వవిదులు తత్వమేమనవచ్చును తలచి చూడ
లేని యహమున నైక్యమై లేకయుండు గణపతీశ్వర గురురాయ కౌశికేయ 35

॥గీ॥ బాహ్యమే బ్రహ్మమనుచును బలుకచుండ జిత్తనేమాయయని చాటి చెప్పచుండ
తెలియుబాలరదెటికో తేటగాను గణపతీశ్వర గురురాయ కౌశికేయ 36

॥గీ॥ దేహమస్థిరమని తాము తెలిశియుండి మంచిగతి మాచుకోలేక మాయదగిలి
జీవుల జ్ఞానమేనని చెప్పవచ్చు గణపతీశ్వర గురురాయ కౌశికేయ 37

॥గీ॥ అహమనేమాయ చూడగా గహనమాయ గురుకృపాగ్నిని దగ్ధమై కూలిపోయె
వచల నెమియులేదాయె నచలమాయ గణపతీశ్వర కౌశికేయ 38

॥గీ॥ హంసమంత్ర జపంబుచే వహముబోదు నహముబోకున్నవారలి
కిహపరముల
రాకపోకలు తప్పవు రావటములు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 39

॥గీ॥ విదినిషేద రహస్యముల్ వెలయు దమకు విధినిషిద్ధ క్రియల్
వెలయ వనుట
నుండు వారికి జన్మముల్ పండగలవె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 40

॥గీ॥ బ్రహ్మ విష్ణు మహేశ్వర బ్రతుకులెల్ల మాయనేగాని యన్నడు
మనవుభువిని
మనని సాయుజ్య మేలకో మానవులకు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 41

॥గీ॥ గానవచ్చెడి బ్రహ్మంబు గానలేక గానరానట్టి తన్నుతాగంటి మనుచు
తస్వరూపుదనని తాను సంతసించు గణపతీశ్వర గురురాయకౌశికేయ 42

॥గీ॥ క్రిందమీదను మధ్యను సందులేక నందశక్యముగాకను నన్నిదిశల
నిండి యుండును పరబయల్ బ్రహ్మంబు నిబిడముగను గణపతీశ్వర
గురురాయ కౌశికేయ 43

॥గీ॥ బయలు బయలంచు గోప్యమై పలుకరాక పోతలచేత చీకాకుగాక
నున్నదున్నట్లు జూచియు మారకుండు గణపతీశ్వర
గురురాయకౌశికేయ 44

॥గీ॥ వెచటనే దెసచూచిన నచట నెల్ల నచలమై వరిపూర్ణమై దోచు
నశివపదంబు
నదిగదా సత్యయోగ సమాది యనగ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 45

॥గీ॥ పాలు నీరును యొక్కటై పరిణమించు కరణి బ్రహ్మంబు మాయతో
గలిసియుండు
బారుశివయోగి దెలియు హంసంబు మగిదీ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 46

॥గీ॥ కార్యకారణ భ్రమతలు కాలిపోక కనుల కెదురుగ బ్రహ్మంబు
గాంచలేక
అతి రహస్యము బయలుయై నలరుచుండు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 47

॥గీ॥ యట్టి వారలకైన చేపట్టరాని దానిబట్టితి మందురు దబ్బరేను
బలుకరానట్టి పరబయలు బలుకుబెట్లు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 48

॥గీ॥ కిరముగాదు అకిరముగాదు సగుణ నిర్గుణముల పర రజోగుణము
గాదు
యేమియనరాని పరిపూర్ణ మెపుడుగాదు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 49

॥గీ॥ వెనుకకాలేదు యెప్పుడుగనకరాదు ముందుకాబోదు మనసున
కందరాదు
యెందు జూచిన బ్రహ్మంబు సందులేదు గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 50

॥గీ॥ వెలుగు కవ్వల వెలిగెడు వెలుగుచ్చేరి బయలు గొనిపోయి యచ్చోట
బయలుగలిపి
నిశ్చలతనున్న వాడెపో నిత్యయోగి గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 51

॥గీ॥ బయలు ఆకాశమునుగాదు బ్రహ్మమనుచు బ్రహ్మవిలధుంవరును
నమ్మబల్కుచుండ
పల్కునిజమని నమ్మకున్నను దబ్బరేను గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 52

॥గీ॥ గురువ శిష్యుడుననియెడి గురునిదెల్పి బోధయున శూన్యమును గాని
పూర్ణమోటి

నిలచెగాని మరేమియు నిల్వదాయ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 53

॥గీ॥ గురువు శిష్యుండు శిష్యుండు గురుడునయ్యె గురువు శిష్యుండు
ననియెడి గురుప్రబోధ
పరమగురుకృప పదమును గనినమీద గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 54

॥గీ॥ శోడశాక్షరి అర్థంబుజాడదెలసి వీడికనువీడి విపరీతుల విధులబాశి
ద్వాదశాక్షరి యర్థంబు గనువాడె దన్యుడెవుడు గణపతీశ్వర
గురురాయ కౌశికేయ 55

॥గీ॥ రూపనామ క్రియాయోగ పాపపుణ్య బంధమోక్షపరా భ్రమ భ్రమయు
దొలగు
దేశిక స్వామి గుహ్యంబు దెలిసెనేని గణపతీశ్వర గురురాయ కౌశికేయ56
॥గీ॥ దహరమా బ్రహ్మమనియెడు దారిదెలక గుహజొచ్చియు గూర్చిండి
బహువిధముల
సాధనలు జేసెనేనియు సాధ్యమగునె గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 57

॥గీ॥ తనకు వెలుపలలోపల తథ్యముగను దనరిదానుండె యచలంబు
దరుగకెపుడు
తాననియెడి యెరుకబోయిన తానె యగును గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 58

॥గీ॥ చూచు వారికి సూటికి సూత్రభేద వస్తువునకయ్యె త్రిపుటి పేర్వరుస
దెలియ
నవియు లయమొందు స్థానమో నచలమనగ గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 59

॥గీ॥ పీడయును పింగళమున సుషుమ్ననడచుచున్న యంశసుషుమ్నమని
తామరయువారు

బ్రహ్మమనుకొను చుందురు బయలెరుగక గణపతీశ్వర గురురాయ
కౌశికేయ 60

గణపతీశ్వర శతకము సమాప్తము

॥గీ॥ మాటలేని తనువు మరుపు జడంబయ్యె
మాటలేని జీవి మరణమయ్యె మాట
కలుగుచోటు మర్మంబుగనుగొన్న
సాటిలేని బయలు తావుగాదె 61

॥గీ॥ ప్రకృతి పురుషుల గొడవేల పరమ మునికి
ప్రకృతి జీవుల కలహింప పనియునేమి
ప్రకృతి భోగంబు భోగ్యంబు పగటి కలలే
ప్రకృతి రహితంబె పరమార్థ పదము సుమ్ము 62

॥గీ॥ రజ్జువునందు సర్పంబు దోచుకరణి
స్థాణువు పురుషుడై గాంచుపగిది
నీ జగంబు లుమటి యెందు నెంచబడవు
యోగి మాదుర్య రాఘవ యోగివర్యా 63

॥గీ॥ ధరణి లోపల నాలుగార్ల తత్త్వములను
నవ్వలై యున్న తత్త్వంబు నెవ్వడెరుగు
శివుడు గురురూపమై వచ్చిచెప్పకున్న
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి 64

॥గీ॥ సద్గురువు గల్గునట మీద చదువులేల
నిజ మెరింగిన పిమ్మట నిష్ఠలేల
సర్వమును దానయైన సరణిగాదె
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి 65

॥గీ॥ రాల్లు జేశినవొకకొన్ని రాగికొన్ని
మ్రాన జేశిన ఒకకొన్ని మంటికొన్ని
యిట్టి దేవుల్లు ముక్తియు నేస్తురెట్లు
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి 66

॥గీ॥ బ్రాహ్మణులటంచు కొందరు పలుకుచెట్లు
బ్రహ్మనెరుగంగ నేరడే బ్రాహ్మణుండు
బ్రహ్మనెరిగినవాడెపో బ్రాహ్మణుండు
నవ్యతరబోగి శ్రీసదానందయోగి 67

॥గీ॥ తన్నుగట్టును మరిత్రాళ్లు తానెతెచ్చి
కట్టుపడిరీతి జనుడు సంకల్పమనెడు
పాశజాలంబుతో వాల బద్ధుడనగుచు
నవ్యతరబోగి శ్రీ సదానందయోగి 68

॥గీ॥ చేయుపనులెల్ల శివుడెగా జేయవలెను
తనకు గర్తృత్వమెన్నడు తలపరాదు
మనుజుడ పరోక్షమున బొందుమార్గమిదియె
నవ్యతరభోగి శ్రీ సదాశివానంద యోగి 69

॥గీ॥ యేమి మతంబున నుండిన యేమితప్పు
ముక్తిగనువారికెక్కుడె ముద్రపదము
తాను సంకల్ప రహితుడైతేను చాలు
నవ్యతరబోగి శ్రీ సదాశివానందయోగి 70

॥గీ॥ అఖిల భూతంబులందుండు ఆత్మడతడె
బ్రహ్మమనియును అపరిపూర్ణబ్రహ్మమందు
అఖిల భూతంబులు ఆరోపితాకృతులని
పరగగను వారలుత్తమ భాగవతులు 71

॥గీ॥ దేహపాత పర్యంతంబు దృశ్యమెల్ల
స్వప్నమున జూచునట్లు లాభాసమాత్ర
ముగ గనుచుండు దాపరిపూర్ణుడగుచు
నేమర డొకింతయేని తదే కనిష్ఠ 72

॥కం॥ కలమేలు కొనని వానికి కలిగించుచు
బహునవర్ణంబులు నదియే

మేలుకొనబడునపుడు ఆతనికి
కలిగింపంగ గలదె యించుకయు మోహంబున్ 73

॥కం॥ కలగని మేల్కాన్న నరుండల
కలదాగన్న లోకమంతయు మాయందెలిశి
యది మిథ్యయని మదిదల పోసిన
యట్లె జగముదలంచు వితండున్ 74

॥కం॥ కలగని మేల్కానిన నరుడా
కల మరలంగన విశ్వజగంబును దనువునున్
కలవలె మునుదోచి వెసంతలగిన
యవికాంచ దిరులు ధరణియందు బోలెన్ 75

॥కం॥ మాయనగా వేరేయొకతోయము లేదయ్యె తన్నుదోచినచోటే
మాయ తను దోచితే చూచాయంజెడి పోవునన్న సంపంగిమన్నా 76

॥కం॥ సంకల్పముడిగి తానిస్సంకల్పుండైన జాలు సద్గతితరువా
సంకల్పమె బంధము నిస్సంకల్పమే మోక్షమన్న సంపగిమన్నా 77

॥కం॥ కలోవొలడుక్క పులిగని పులిచేననగుటయు తాను పులియగుచుబొంకా
కలవలెను జగమెల్లను సత్యతిత ముక్తి ప్రసన్న సంపంగిమన్నా 78

॥కం॥ భ్రమవృక్షజాలమెల్లను భ్రమలోకములెల్ల మిగుల భ్రమ కర్మంబుల్
భ్రమమూలమే సర్వంబును సమరసమే తత్త్వమెన్న సంపగిమన్నా 79

॥కం॥ యెన్నివిధంబుల జెప్పిన నున్నది యీబట్టబయలె వొక్కటెయెందు-
నున్నని దెలియుము విశ్వం బెన్నటికిని భ్రాంతిపుట్టనేరదు నీకున్ 80

॥కం॥ రూపముండెనేని రూపింపగావచ్చు నామమరడెనేని నరయవచ్చు
గుణములుండెనేని గుర్తెరుగగావచ్చు నేమిలేనిదాని నెరుగుటెట్లు 81

॥గీ॥ గురువనంగను గురునకు గుర్తుచేరి మోసుతో నున్న గురుడేమి పనికిరాదు
మేనులేకున్న గురువెవరో ముక్తిదెల్ప కల్పనాతీత

యోగాత్మకేవలాత్మ 82

॥కం॥ యెరుకనగ స్వప్నమంచును
యెరిగి ప్రవర్తించునదియె యెరుక విడుచుటౌ
యెరుక పనులెల్ల నిజమని
గురుతెరుగుటె యెరుక విడుపకుండుటరయన్ 83

॥కం॥ యేవంక మనము పారిన ఆవంకు యింద్రియంబు లన్నియునేగున్
గావున సద్గోష్టిని మనమే విధముననైన జొరగజేయగవలయున్ 84

॥కం॥ మునిగితి మందురు మునుగుట మనసా పంచేంద్రియములో మరిజీవుడో
మునుగుట యెవరో తెలియరు సంపగిమన్నా 85

॥కం॥ తానైతె పరిశుద్ధుడు మేనైతె ముట్టుబోకి మేనో తానోపూనుక
తీర్థస్నానంబు యెవరికన్న సంపగిమన్నా 86

॥గీ॥ యెరుకమాలుజీవి యెంతకాలంబుండిన చచ్చిపుట్టుచుండు సహజముగను
యెరక మరచుచోట యెరుగట బ్రహ్మంబు విశ్వదాభిరామవినురవేమా87

॥గీ॥ లేనిప్రపంచము లేదని మానసమున దోచినపుడె మాయతొలంగున్
కానంబడు అచల బ్రహ్మము తానే ఇలలోనవెల్గుతద్యమువేమా 88

॥కం॥ లేని నా రాకపోకలు దేనందున దోచబడె నదె బయలు సుమ్మీ
దానిని గురుకృపచేగని నేనేగిన రానుపోను నిజమెన్నటికిన్ 88

॥కం॥ నేనిల్వజగములేకను నే నేగిన జగములేదు నిజమీ జగమున్ నేనును
లేనప్పుడుగలదానిని పరిపూర్ణమంచు దలపోయతగున్ 90

## పరిపూర్ణ బోధాదశమాలిక

॥సీ॥ మరియొకనాడు సద్గురుని కన్గొనిమ్రొక్కి ప్రస్తుతి గావించిపణతిబల్కె
భువిలోన రామడుగు శివరామదీక్షితుల్ వచన కావ్యంబుగ నచలబోధ

కల్పించెనటవాన్ని కరుణించి చెల్పుము చదివిన సంతోషమునగురుండు
పరిపూర్ణమొకటి లేనెరుకనే దొకటుండు పరిపూర్ణము నెరింగి
నెరుకను విడ 91

॥తే॥ చాలునికనేమి బట్టదో సఖియ యనిన
యచలమనేదీ లేనెరుకన గనేది
యెరుక నెవ్వరు బుట్టించి యణగజేతు
రయ్య విస్పష్టముగ బోధజేయవయ్యా 92

॥కం॥ అని ప్రార్థించిన హర్షంబున పరిపూర్ణమునుజూపి పురుషయువతుల్లై
కనుపట్టలేని యెరుకను కనుగొనుమనిచూపి దీన్నికలదనకుసుమీ 93

॥కం॥ పరిపూర్ణమనిన యచలము యెరుకన విశ్వంబు తనుపు నెరుకన ననేనీ
నెరుకన సంకల్పంబగు యెరుకనె యరుకను త్యజించ యెరుకేపోవున్94

॥కం॥ లేనికలమేలుకొన్నను తానెక్కడ నిల్వనట్లు దబ్బరయగును
నీవీ నిర్మల బోధను మేల్కొనను కలవంటి యరుక గనరాదుసుమీ 95

॥కం॥ పరమ పురుషుడును లేనిదియు యెరుకయు గలదరశి లేని
యెరుకను విడుమం
చెరిగించిన శిష్యుడు గురువరున డిగెను మ్రొక్కి రెంటివర్ధనలపుడున్96

॥కం॥పరిపూర్ణము పరిపూర్ణము నెరుకను గురుతెరుగదేరుక యెరుకనచలమ్ముం
యెరుగును గుర్తువెప్పటికీ యెరుకను గనబోకు పోనియేమిటికింకన్97

॥కం॥ కలదలడట పరమపురుషుడు కదలిక మాయట యిట్టికదలికకేదో
మొదలన పెద్దలు బల్కిరి కదల నిదేకలదు లేదు కదలిక యనినన్ 98

॥కం॥ వినుము పరిపరి పరిపూర్ణమందున తనకై తాబుట్టి యెరుకే తన
పుట్టిల్లున్
గనబోవ తనకుదానె కనబడదీ విశ్వమెల్లగనబడదుసుమీ 99

॥కం॥ మంత్రములు రెండుగలవా మంత్రంబులలోన మొదటిమంత్ర

మచలమున్మంత్రించు యెరుక నావలి మంత్రము మంత్రింపుచుండు
మరవకరెంటిన్ 100

॥సీ॥ తలపోయుచుండుము తరుణి నిన్నెవరైన బోధించుమన
వారిబుద్ధి నెరిగి
తగనవారైలేని తప్పక బోధించు తగనివారైరేని తగదుదెల్ప నిన్నెన్నొ
రీతుల నేపరీక్షించి యీబోధ నీ కెరిగిస్తి బోధజేయ తగినదానివటంచు
చయజేసి సుజనులతోపొందు సలుపుము దుష్టజనుల 101

॥గీ॥ పొందుకలనైన జేయక ప్రొద్దుగడుపు చుండుమని తానూరకుండెనంత
జాలమాండెయు సద్గురు మూలముననుయెరిగి పరిపూర్ణమునలేని
యెరుక నువిడె 102

పరిపూర్ణబోధ దశమాలిక సంపూర్ణము

॥గీ॥ పలుకు తెల్లను మాయకే పల్కన్న
ప్రకృతియదిగాదు పరమాత్మ పదము వొక్క
పల్కటన్నది లేక దాబరగు చుండు
కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ

॥గీ॥ పరమ గుహ్యాకరంబైన పరమపదము
సద్గురుని దివ్యకృపగాని సాధనములు
యెన్ని చేసిన నదియేల యెరుగబడును
కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ

॥గీ॥ నీళ్ళలోపల నగపడు నీడవలెను
చిత్తమందున దోచు నీచరమ చరము
చిత్తశుద్ధిగ నుండుటే పరమ పదము ॥కల్పనా॥

## పరిపూర్ణదరువులు తత్త్వము

1. పూర్ణభావము తెలుసుకొనుమన్నా పరిపూర్ణ గురువుతో పూర్ణబోదా
మర్మమెరుగన్నా పూర్ణభావము తెలిశికొనియు బాహ్యాంతర భ్రాంతి
పదలియు అంతమె నిండిన్న బ్రహ్మము గురునిదయతో తెలియుమన్నాపూర్ణ

2. రజ్జు సర్పభ్రాంతియేనన్నా కనుపడేటి జగము మిధ్య భ్రాంతిని
తెలియుమోయన్నా యెండమావుల జలములన్నను గగన పుష్పంబ
నినవిధమున యేమిలేని పూర్ణమందున యెరుకతోచియు పోవునన్నా
॥పూర్ణ॥

3. నీవు యెవరో ముందుకనుమన్నా నీ వునికి తెలిశిన నీకు మూలములేదు
లేడన్నా నీవు యెవరో ముందుతెలిశిన నీకు మూలములేక పోయెను
నేనుమేనులు పోవువెనుక వున్నదే పరిపూర్ణమన్నా ॥పూర్ణ॥

4. అన్నిభ్రాంతులు యెరుక కనుమన్నా దీన్నిచూచి యెన్నటికి మరసి
పోకన్నా అన్నిటను మఱినేను నేనని ఆవరించిన యెరుక మరియును
గురువుచే పరిపూర్ణమెరిగిన గుర్తురహితంబాయునన్నా ॥పూర్ణ॥

5. అతిరహస్యము బయలె తెలియుమన్నా పెద్దల వాక్యము యెప్పటికి
మరికల్లగావన్నా కల్లగాని వాక్యమందున కడురయంబునమనసు
నిల్పియు కల్లబొల్లి యెరుకలేదని కడకు దీనినమ్మకన్నా ॥పూర్ణ॥

6. గగనకుసుమము యెరుకచూడన్నా దీని నిజము యేడ జూచిన జాడ
లేదన్నా అరుదుగా సంకల్పములచే అప్పటి కప్పుడు వచ్చియు యేడ
వెదకినజాడదెలియక యెందును కానరాదన్నా ॥పూర్ణ॥

7. ఇంద్రజాలపు యెరుక తెలియన్నా యీ యెరుక యునికి ముందు
వెనకల జాడలేదన్నా మధ్యవచ్చి మధ్యపొయ్యే మాయదారి యెరుక
నమ్మిన వున్నపూర్ణమునందు యెరుక వునికిమరితెలియ లేదన్నా॥పూర్ణ॥

8. గుర్తు కలిగిన యెరుక కనుమన్నా గురుమూర్తి కరుణచే గుర్తురహి
తముపూర్ణమౌనన్నా వున్నపూర్ణము నందు యెరుక వునికికి మరి
చోటులేదు రాకడ పోకడల చిక్కన రట్టదీ యీయెరుకరన్నా॥పూర్ణ॥

9. నిండుజలనిధి యందు చూడన్నా యెన్నెన్నో ప్రాణులు వుండి
ఉనికిని తెలియతేదన్నా నిండు పూర్ణమునందు మరియును నిర్ణ
యంబుగ ప్రాణులున్నను పూర్ణమందున్న యున్నవనుచును
పొందుగాను మరితెలియవన్నా ॥పూర్ణ॥

10. ఖండఖండపు యెరుక కనుమన్నా యేనాటికైనను కాలగర్భమునందు కలియన్నా
ఖండఖండంబు నేను మేనుల పొత్తులేకను
ముందు వెనుకల క్రింద మీదను సందులేకను యున్నదో యన్నా ॥పూర్ణ॥

11. భ్రమలులేని బయలుకనుమన్నా భ్రమకల్గుయెరుక
బయలుయందున పుట్టలేదన్నా భ్రమలచే మరి పుట్టెనన్నను
భ్రాంతియేమరి యేమిమిగులును భ్రమనివర్తి చేయువారికి యెరుక
పుట్టువు లేదు వోయన్నా ॥పూర్ణ॥

12. మనసునందున భ్రాంతివిడుమన్నా యీ యెరుక చూచియెన్నడూ
మరి మురసిపోకన్నా యెండమావుల జలములటుల వనరుగా పడ గంధ్ర్వ పొలికని
వున్న యీ బయలందు మరియును లేనియెరుకతోచే వోయన్నా॥పూర్ణ॥

13. అచలమన్నను వేరులేదన్నా యెందుండుననుచును యేలవ్యధలను చెందదెపుడన్నా
నేను మేనులుకాక సర్వము నిర్ణయంబను యెరుక లేకను
సర్వమును నిండున్న భూమను గురువుకృపచే తెలియుమోయన్నా ॥పూర్ణా॥

14 హంసమునగను యెరుకె తెలియన్నా జీవేశ్వరులు మరియెన్నగా యెరుకవునుచూడన్నా
నాదబిందుకళస్వరూపము నయముగా యెరెకె తెలియుము
యిన్నిటికి వేరగుచు పరిపూర్ణము యేకదాటిగ యున్నదన్నా ॥పూర్ణ॥

15 చెప్పిచూపగరానిదేనన్నా పరిపూర్ణబయలు చెప్పయెవరికి తెలియ రాదన్నా ద్రష్ట దరిశన రూపములు
తప్పకను నిరసించినప్పుడు వున్నదానిని చెప్పటకు మరి అన్నదీయిక లేకపోయెను ॥పూర్ణ॥

16. సీలవోయదమనిన యెరుకన్నా త్రికూట మందున గంగయమునలు
యెరుకె చూడన్నా స్థూలసూక్ష్మపు పొత్తులేకను విశ్వభ్రాంతులకును
లోనుగాకను సర్వమందున యుండి బయలు సర్వమునకు వేరె
యగునన్నా ॥పూర్ణ॥

17. యెక్కడోనని వెతకనేలన్నా యీ పరమ పురుషుడు చిక్కబోడని చింత
విడుమన్నా
యెన్నగా గురుసేవజేశియు యొప్పుగా భ్రాంతులను వదలితె వున్న
చోటనె కన్నులెదుటనే యొప్పుగా భూమవుందన్నా ॥పూర్ణ॥

18. పంచభూతము లెపుడుగాదన్నా అరయంగ మరియును అష్టతనువుల
జోలిలేదన్నా ఇంత అంతని చెప్పరాకను జనన మరణము లేమిలేకను
శాశ్వతంబై యున్న బయలును గురువు కృపచే వెలియుమన్నా
॥పూర్ణ॥

6 19. గురువు కృప కలుగవలెనన్నా యీ గుర్తురహితము అయిన పూర్ణము
యేమిలేదన్నా గురుడు కృపచూడకున్న గుర్తురహితము చేయకుండిన
ముందువలె సంకల్ప జన్మలు ముదముతో యిక తప్పవన్నా ॥పూర్ణ॥

20. మూలమించుక యేమిలేదన్నా తనజన్మ తెలసిన తానెక్కడ లేక
పోవన్నా ముందు మూలము యేమిలేకను వెనుక పోవుట తెలియ
రాకను బట్టపైనా బొమ్మవలె యిది భ్రాంతిజనితము తెలియుమన్నా
8 ॥పూర్ణ॥

21. యెరకలేని పూర్ణమిదియన్నా యీయెరుక చేతనె గురువు చూపు
చూడవలెనన్నా లేని యెరుకయు యున్నపూర్ణము యెప్పుగా బోధించి
9. మరియును లేని యెరుకను విడుచువారికి ఉర్విలోసాటెవ్వరన్నా
॥పూర్ణ॥

22. యెందరెన్నో విధములనిరన్నా యెన్నెన్ని చెప్పిన యెరుకకే సరిపోయె
చూడన్నా యెందరెన్ని విధములన్నను యెన్నిభంగుల తెలిసికొన్నను
తెలుసుకున్నా గుర్తు విడితె తిరముగా పరిపూర్ణమన్నా ॥పూర్ణ॥

23. తీర్థయాత్రలు తిరుగనేలన్నా యెనలేని భ్రమలచే దేవతల సేవించ
వేలన్నా యెన్నికలలో యెన్నిభ్రమలో యెరుక చిత్రము చెప్పతరమా
అన్ని తెలిశినదాన్ని వదలితె ఆవలిజాడ యెక్కడోయన్నా ॥పూర్ణ॥

24 తనువునేనుకామయనకన్నా యీ కష్టసుఖములు అనుభవించుట
యెవరు తెలియన్నా నేను మేనులు రెండు ఒకటై నిశ్చయంబుగ
వచ్చి యున్నది నేను మేనులుకాని భూమను గురుసాజ్ఞచే
తెలియు మోయన్నా ॥పూర్ణ॥

25. నేను వేరని చెప్పబోకన్నా యీమేనులేకను యెచ్చట నిలచుచూడన్నా
నేను మేనుల కలయికే యీ యెరుక నాలుక మెల్లతెలియుము
నేనుమేనులుకాని బయలుకుయెరుక బంధములేదురోయన్నా॥పూర్ణా॥

26. వేదవేదాంతముల కవేద్యన్నా వెమన్న గురుడు చూచిచూడక చూడ
నలవియుగాకయున్న బట్టబయలై అచ్చుపడగను భ్రాంతి రహిత
మైనవారికి బట్టబయలై యుందిరోరన్నా ॥పూర్ణ॥

27. వాదభేదముల కందరాదన్నా సాధునారాయణుండు సత్యముగయిది
దెల్పెవోయన్నా భక్తవరులభ్రాంతిదులపి భుక్తి ముక్తుల కవ్వలై
యేమాత్రము శరణులేకయున్నదోయన్నా ॥పూర్ణా॥

## శుద్ధ కాంభోజరాగం అట తాళము

1 వట్టిదేరా జనన మరణము నిజబోధచే కన్పట్టదు
యీబందమోక్షము వట్టిదే రా జనన మరణము పుట్టిగిట్టని బయలు
గనలేనట్టి భ్రాంతేగాని యెన్నడుపుట్టలేదు ప్రపంచము ॥వట్టి॥

2 కర్తలేనికయ్యమేదిరా కర్తలేకను వర్తమానము తెలియ బోదురామూర్త
కాలములోన సద్గురు సూత్రమెరిగినవారి కెప్పుడు అర్ధక్షణమున
గజము కనబడి మేలుకొనువలె ॥వట్టి॥

3 పుట్టివచ్చేచోటుగనరాదు సకలంబుతనతో పాటురేకే బాటయునులేదు.
యెట్లు వెతకిన స్వప్నరీతిని నెట్లనే తనుదాను వచ్చెను తట్టునను
నిజగురుకృపచే బట్టబయలది సూచనయితే ॥వట్టి॥

4 తనకు మూలము యేదిలేదురా తనభ్రాంతిజన్యము తాను నేనని జూచు
చుండురా గానుపించితె స్వప్న వింతలు కాల్చంబు లనేక కోటులు
లేనిది యీరీతిగాను అమోని సంభవమైన జగమిది ॥వట్టి॥

5 చిత్రరూపులు తోలుబొమ్మలు అచలాబ్ధిలో మృత్పాత్రలు యీకీలు
బొమ్మలు చిత్రరూపుల తోలుబొమ్మల చేష్టరహితంబైన గురుకృప
పాత్రులగుచును షోడశాక్షరి సత్తుగా పఠియించుచుండిన ॥వట్టి॥

6 దుడుసు గుణముల ద్రుళ్ళుచున్నాది అరనిమిష బ్రతుకు తరచు పేర్లు
బెట్టుకున్నది గురుతుదేహము యేమిలేవని గురునివాక్యముచేతనంతట
నిరత ముండిన అచలమందున యెరుకనే తెరదీశివేశితె ॥వట్టి॥

7 నీవునేనని నిక్కుచున్నావు నీకుదశదిక్కుల నిండియున్నది యెరుగ
కున్నావు కేవలము మనలోను వెలుపలి స్థావరంబగు బయలుగాంచిన
నీవు నేనిక నిల్వబోమీ భావమందున సార్వకాలము ॥వట్టి॥

7 8 పంచభూతాధారమైనది మంచిశబ్దలు కొంచమైనా యెంచకున్నాది
పంచనేమియులేక సద్గురు పంచజేరియు గురుకృపచే పంచదశియను
శస్త్రమును సంధించి కలమేల్కొంచితే యిది ॥వట్టి॥

9 మూటిలో వెలినిండియుండిన పరమాత్ముడేల్చరి
8 కోటియీశ్వరు కరుణ జెందిన మేటియగు శ్రీ గుంటుపల్లి
కోటిలింగయ స్వానుభవమీ సూటిగనుగొని యెరుక విడచిన సూరి
జనులగు వారికెల్లను ॥వట్టి॥

9

## ముఖారి రాగం ఆదితాలము

1 యేమి లేదనుచు దెల్పె నమ్మ సద్గురు రాయులెంతో
మహానుభావులమ్మ నామరూపములచే నటియించెడి గుర్తు యీ
మూలములేక నెరుగు శరీరము॥యేమి॥

2 భ్రమలెల్ల దీశివేశెనమ్మ పరిపూర్ణబోధక్రమమెల్ల
బోధ జేసెనమ్మ పరిపూర్ణబోధ క్రమమెల్ల
బోధజేసెనమ్మ యీనరకూపపు సంసారంబనియెడి
శ్రమవిడిపించెను నిమిషములో గురు ॥యేమి॥

3 చూచి చెప్పగ రానిదనెనే పరిపూర్ణమునకు
రూపునామములు లేవట నెనే చూపరానిదానిచూపి
యీ యెరుకను చూపి చూచినది రూపమణచుచు యిక॥యేమి॥

4 అన్నిరూపములు యెరుకేననెనే హృదయకమమునం
దున్నాది తెలివి జూడుమనెనే యిన్నిభ్రమలకును
యిది మొదలనుచును వన్నెల మీరిన వస్తువజూపిక ॥యేమి॥

5 సత్తుచిత్తులు యెరుకేననెనే ఆనందమెరుకే
పుత్త్రాది బట్టబయలుందనెనే చిత్తశుద్ధిని జేయుఘనులకు
హత్తిన వైకుంఠంబదిగాకిక ॥యేమి॥

6 తెలవి విడచి చూడుమనెనే తేలిసేటిదల్లా
కలవంటిలేని రూపాలనెనే కలకాలము యేకంబైనిలచిన
పలుకుల కందని బయలులోన గురు ॥యేమి॥

7 చావు పుట్టుక లేవటనెనే పరిపూర్ణభావ
మందిన వారికెప్పుడనెనే పరిపూర్ణభావ
మందిన వారికెప్పుడనెనే లేనిజగంబులు యేవిధంబులకు
దేవుడు బయలని తెలియు యింతటికి ॥యేమి॥

8 గురుమంత్రమెపుడు మరువకనెనే మరచితివేని
నరకమే సిద్ధమౌచుండనెనే దురుసు గుణము
విడవోలుమింకమది ॥యేమి॥

9 గురుడే పర శివుడు సుమ్మియనెనే యేల్చూరి కోటీశ్వరుడే
పరమాత్ముడను కొమ్మనెనే యెరుకనునమ్మిన
వైరిమనుజులకు దొరకదు మోక్షము తొలుగక ॥జగ॥

10 చేటుపాటూల జెందక నెనెకోటి లింగయు యీ
సూటి విడుపకు ముమ్మాటికినెనే తేటపరచి యెరుకేమి
లేవన దెల్పె అచలము స్థిరమని సుమ్మి ॥యేమి॥

# గుంటుపల్లి కోటిలింగయ్యగారు రచించిన తత్వములు
## శుద్ధ సావేరి రాగము ఆటతాళం

1 వున్నాది పరిపూర్ణమాయె యెరుకా యెన్నటికేమిలేదాయె
పన్నాగ నిజగురు పదయుగళముమది
సన్నుతి జేసి యీ సద్బోధనెరిగియు మన్ననతో బహుమాన్యుడౌ
గురుమంత్ర సూచన గాంచి అనయము వున్నదే బయ లెరుకే లేవన్
చెన్నుమది లేకన్నిదిక్కుల ॥వున్నా॥

2 సాధనములుగోరు మదినిచాలా
బాధ లొందక నిజగురుని బోధచె బయలు నింపొందగాంచెరకను
పొదోలు తెరుగు సద్బుద్ధి నెరింగిన నాదుకల బింద్వాదికములందేది
గాకను బేవమోధములాది మధ్యాంతరములేకను అన్నికాలము
లొక్క తీరుగ ॥వున్నా॥

3 గొప్పకొంచము లెంచబోక మదిని
తప్పుత్రోవల భ్రాంతిలేక తప్పాక బయలున్న
దెప్పు డెరుకలేని చెప్పు సద్గురుబోధ వొప్పనెరింగిన
స్వప్నరూపకమైన నేరా నప్పుడేను జగంబులై యున్నప్పుడును
నే జగతియును లేనప్పుడిప్పుడు యెన్నటికికలగున్నాదిపరిపూర్ణ
మాయె ॥వున్నా॥

4 భావాభావరహితుడైన గురుసేవయొనర్చి మోదమున యీయుత్తబట్టి
బయలేమి లేదని దానిభావము గుణనిచే బాగుగనెరిగి నిర్భాగ్యులై
బ్రహ్మాండ నెరుకల భావమని యీ త్రోవచేతను కేవలముకని యెరుక
విడచె కీలుదెలసిన నిండి అంతట వున్నాది పరిపూర్ణమాయె ॥వున్నా॥

5 మూలములేని గురుసైరుగూ తనుచే కాలమునులేని మరుగూలీలగ
నిజగురు కీలుదెలసిన యెడక మేలు కందున కల మృషయైన
విధామని చాలాదెలసి యిప్పుడిరుకు విశాలములుగా కచలగురుడౌ
యేలుచురి కోటేశ్వరుండై యచట జూచిన సందులేకను ॥వున్నా॥

6 కాసుకైన కొరగాని యోగభ్యాస లక్ష్యమదిబూని గాశజెందక నిజదేశి
కేంద్రుని చేవజేశి బయలెరుకలజూచి మానెరుకాను గ్రాసవాస వివర్జి
తంబ విలాసమా కైలాసమునుగని భాసురంబుగ కోటిలింగయప్రకృతి
వ్యయదోషరహితుడై నిలచున్నది ॥వున్నా॥

(శ్రీరంగస్వామి శ్రేష్ఠిగారి కీర్తన ఆనంద భైరవి రాగం ఏకతాళము)

1) పరిపూర్ణభావము తెలియరాదురాదాని పరిణామమింతానితెలియరాదురా॥
పరమాణువులకు పరమై స్థిరమై పరాత్పరంబై బయలైయున్నది
॥పరిపూర్ణ॥

శ్లో॥ ఉపాది త్వగతంనాస్తి ఏకం నాస్తి ద్వయంనహి
నాస్తి నాస్తి వియజ్ఞప్తి తజ్ఞప్తి నహిసర్వదా

(2) వున్నాదిలే దాను జ్ఞప్తిలేదుగా వకటి సున్న రెంటి నెన్నగనే రాదుగా
పన్నగ నాత్మ శరీరద్వయముల యెన్నటికి నమ్మంగరానియా
॥పరిపూర్ణ॥

శ్లో॥ దృశ్యా దృశ్య ద్వయంనాస్తి నాస్తి ద్రష్టసదాధృవం
ఇతి విజ్ఞేయ మహంపుంసో సముత్తో నాత్మసంశయః

(3) దృశ్యము దృక్కును ధ్రువముగాదుగా వాటికి వశ్యమయ్యే వస్తువ
యిదికాదుగా।
దృశ్యమగు దేశములెల్ల వినశ్యము జేయగ నరవర్యులకెల్ల
॥పరిపూర్ణ॥

శ్లో॥ మాయాకార్యం దిగంనాస్తి మాయానాస్తి భయంనహి
దృశ్యరూపంచ చిద్రూపం సర్వంశశివిషాణవత్

4 మాయజేయుకార్యములె మాయగా సర్వమాయలుగారడి మాయలాయెగా
వేయునేల శశివిషాణ మిదియని బాయకమనమున పలుమరుదలచక
॥పరిపూర్ణ॥

శ్లో॥ నిరంజనం నిరాదారం నిరావరణం పరాత్పరం
నిర్దేహం నిర్మలం నిత్యం నిరాభాసం సదాప్రభమ్

5 నిరంజనం మాదారములులేనిది అదినిరంజన స్వప్రకాశరహితమైనది॥
కంజభ వామరగణ సేవితమై నిర్మలమైయుండు యా ॥పరిపూర్ణ॥

శ్లో॥ న భూతం నభ విశ్వంచ చిన్మాత్రం నాస్తి కించనా
వ్యాపారం వ్యాప్తకంనాస్తి జన్మ శూన్యస్వభావతః

6 భూతభవిష్యత్తు లెప్పుడులేదుగా మరణముజాతము చిత్తుసత్తునుగాదుగా
పాతకమును వ్యాపార వ్యాప్తుల భావాముఖములు లేకుండెడి అచలమె
॥పరిపూర్ణ॥

శ్లో॥ వాచాతీతం మనోతీతం భావాతీతం నిరంజనం
నాదు బిందుకళాతీతం తస్మై శ్రీగురువేన్నమః

(7) పీరోజి గురువర్యుల సత్కృపచేతను నిరాధారుని కన్నుల జూడగల్గెను
ధారుణి రంగస్వామి శ్రేష్ఠిమునులారయ లేని నిరాధారమైన యా
॥పరిపూర్ణ॥

(శ్రీ కోటి లింగయ్య కీర్తన ఆనందభైరవి రాగం ఆదితాళం)

1 పరిపూర్ణమింతాని తెలియరాదురా నిజగురురూపమై యున్నదే మోచూడరా॥
నిరూపమగుచునిలచి ఆనయమును యెరుకమరుపులకు పరమై యుండిన
॥పరిపూర్ణ॥

శ్లో॥ యతోవాచో నివర్తంతే అప్రాప్యమనసాస హ
నిర్ద్వంద్వం నిర్మలం నిత్యం నిశ్శబ్దమనువ్యయం

2 కలకాల మొకటిగ నున్నాదిరా యాడములు గృచ్ఛేటందుకు సందులేదురా।
పలుకుల కందకనే యున్నాదిరా మనసు తలపుచే తెలియగరాదురా
॥పరిపూర్ణ॥

శ్లో॥ మాయా కార్యంమిదం నాస్తి యహం నాస్తి వదాస్తితం
అంతర్బాహ్య సదాలింగం నౌమి సర్వమయం గురుమ్

(3) లోపట బయటనే సొజ్ఞలేదురా నామరూపాది కులగోత్రములుగాదురా
చూపు రేపుమాపుగాదురా సర్వమాపాజ్యోతి మాయా నమ్మరాదురా
ూపరహితమై లోపలివెలి నిర్వ్యాపక మంతట నిండిన యచలము
॥పరిపూర్ణ॥

శ్లో॥ పూర్ణాత్ పూర్ణేతరంనాస్తి పూర్ణమద్యే జగన్నహి
అణోర రియతంనాస్తి మహతో మహిత వర్జితం

4) సాకార నిరాకారములు కాదురా గురుతులేకనున్న దేమియనరాదురా।)
రాకాపోకాలను జెప్పరాదురా భూమి ఆకాశాది భూతములు కాదురా
లోకంబులు తనలోన దిరుగగను జోకమీరనా జొలెరుంగని ॥పరిపూర్ణ॥

శ్లో॥ రక్షకో విష్ణురిత్యాది బ్రహ్మసృష్టి స్తుకారణ
సంహారో రుద్రయిత్యేవం సర్వమిద్యేతి నిశ్చితం

(5) వుత్పత్తి స్థితి నాశములు లేదురా జగదుత్పత్తి కచలము కర్తగాదురా
చిత్ప్రకాశమున్నదనరాదురా సదసత్ప్రకాశమునకు ఆదిలేదురా
సత్వాత్రులకీ సరణి నరయ కర్తృత్వ సర్వసాక్షిత్వ రహితమగు
॥పరిపూర్ణ॥

॥శ్లో॥ మాయా కార్యామిదంనాస్తి మాయానాస్తి భయంనహి
గురుశిష్యద్వయంనాస్తి హ్యుపదేశః కదంభవేత్

6) పరమపదమునందున జగతిలేదురా శిష్య గురువులనె గుర్తుగానరాదురా
యెరుక బయలునందు పుట్టలేదురా మోక్ష-నరక-స్వర్గ-మరణ-జననమేదిరా
పరమాత్మడై బరగునచల సద్గురు వరుడేల్చూరి కోటేశ్వరుడగు
॥పరిపూర్ణ॥

శ్లో॥ మూలాభావమిదంజ్ఞాతం నశరీరంకిమస్తిన
స్వప్నేప్రతీయమానాని రూపానియదాతదా

(7) బట్టబయలు పుట్టెననరాదురా యెరుక పుట్టుటకు మూలమేమిలేదురా గుట్టుగురుడు దెల్పుకున్న కాదురా స్వప్న మెట్టిదో జగమట్టిదేమి లేదురా గట్టిగా గురుపదకమలములనుజేరి కోటిలింగయ్యా మదిగ్రోలు రసామృత ॥పరిపూర్ణ॥

కళ్యాణి రాగం ఆటతాళం

(1) అహ హా యేమి చిత్రమూ సద్గురుని కరుణ ఆశ్చర్యముగదోచెనూ అహ హ యిహ పరములకు మీరిన అచల మెరిగిన గురుతునెరిగే బహుగనేనను యీ శరీరము బాసెనిమిషములోన మృషయై ॥అహహా॥

(2) ముందు వెనుకా మధ్యను కలిగియడ సందూతే కంతటను ఉంది బయలని నూహ బొడమిన బంధ మూలంబైన యెరుక సందునను లేకెందు బోయెనో నందు దూరదు నిందునగుపడ ॥అహహా॥

(3) మించిన కృపచేతనూ అచలమును జూపించిన తరువాతనూ పంచ భూతాత్మకమునగునే గాంచుచున్న ప్రపంచమను భ్రమనెంచ సూర్యుని కిరణములగని మంచు విచ్చిన మార్గమాయెనూ ॥అహహా॥

(4) తుదను మొదలునులేనిదీ బయలు మొట్ట మొదలమీ కృపచేనదీ ముదమునను తెలియంగ భవసంపదలచే విలసిల్లు మాయయుకొదమ సింహమును స్వప్నముననుు మదగజేంద్రము విధమునాయేను॥అహహా॥

(5) ప్రజ్ఞాన రహితామనూ మీ సూచన సాజ్ఞగనిన మీదనూ ప్రజ్ఞచే జగములను లయవుత్పత్తిగాంచెడి సాక్షినను నహమగ్నిహోత్రుని గనిన భట్లుక మదిరిపారు విద్రంబులాయెను ॥అహహా॥

(6) కలకాల మొకరీతినీ కలిగిన బయలు గంటిమీవయ మదిని ఇలకు కారణమగుచు ననయము కల కలను జెందించు నెరుకయు జలజ మిత్రునిగాంచి చీకటి జనినగతి జనెనేమి చెప్పుదు ॥అహహా॥

(7) చేసిన దయతోననూ ప్రాకృతి ద్వయదోష రహితుని జేయనూ వాసిగను వాక్యత్రయంబుపదేశ మిచ్చిన వేదములు ఇతిహాస శాస్త్ర పురాణములు నరకాసుకును కొరగాక పోయెను ॥అహహా॥

(8) సాటెందులేకుండినా శ్రీయేల్చూరి కోటీశు కృపగనినా కోటిలింగయ తోట్యనంతా కోటి బ్రహ్మాండములు నెరుకయు మేటిగురు శిష్యులును గలరను మాటదోచదదే మొకద యిది ॥అహహా॥

( శ్రీరాగము చాపుతాళం.)

(1) ధయచేసెనమ్మ సద్గురుడింకా భయమేమొకొవమ్మా భయదాహౌసంసార భవతాప మెడలించి ద్వయదోషరహితమౌ ద్వాదశాక్షరినాకూ ॥దయ॥

(2) ఏలా నీ కనెనె అష్టాంగ యోగాలబోధలనూ మూలము తేనెరుకా మేలుశరీరమే కాలాములేకున్న కీలైన శోడాశి ॥దయ॥

(3) పంచ భూతాదులను నెరుక ప్రాపంచములేదూ నెంచాగ కలలో నేతెంచీన గతి దిని ద్రుంచునా యుదమాని పంచాదశాక్షరి ॥దయ॥

(4) పుట్టూవంధ్యకునూ యెన్నడూ సుతుడూ పుట్టనట్లగునూ బట్ట బయలులోనా ప్రాపంచ మెన్నడు పుట్టలేదని దాని గుట్టూస్పష్టము గాను ॥దయ॥

(5) శివ రూపాప్రభుడూ శ్రీయేల్చూరి శివకోటీశ్వరుడూ సవిశేష త్రివద ప్రసాదము లొసగి కృపబువిని కోట్లింగయకవినేలు గురుడిట్లు ॥దయ॥

## ( శహన ఆటతాళం )

(1) ఈ మూలమూలేని గుర్తెరుగు శారీరమేమి లేదని చెప్పెనే భామరోనను కోటి పరియములకు యీ భావాముగనుమనెనె సద్గురురాయ॥డీమూ॥

(2) దయచేసి సూచన ద్వయదోషరహితమౌ ద్వాదశాక్షరిదెల్పెనె అయ మాత్మయను టుళ్ళక్కియు నిజమీ బట్టబయలెరుగు మనెనె సద్గురు రాయూ ॥డీమూ॥

(3) సకలవేద పురాణ శాస్త్రాదివిద్యలు వికలాములని చెప్పెనే ప్రకటా ముగా బట్ట బయలు గాంచెదు కానుని కదాలింపకు మనెనే సద్గురు రాయు ॥డీమూ॥

(4) పుట్టూ చవూలులేని బట్టబయులున యెరుక పుట్టలేవనే చెప్పెనే కట్టాడి జగమూలు కలదోచురీతి యీ గుట్టూ దెలియు మనెనే సద్గురు రాయు ॥డీమూ॥

(5) సదయూడై యచలాము ముదము మీరగ మొట్ట మొదలు నాకును దెల్పెనే వివితాముగా యెరుక వివరించి యెరుకాను విడిపించి వ్యక్త మాన్పెనే సద్గురురాయు ॥డీమూ॥

6 సత్తూచిత్తులతోటి సర్వాముసెరిగేటి సాక్షి నీవెనని చెప్పెనే సత్తు చిత్తులు జగత్సాక్షి యీబయలూన సర్వాములేదనెనే సద్గురురాయ ॥డీమూ॥

(7) సాటిలేనేల్చూరి కోటీశ్వరుడులేని చోటులేదని చెప్పెనే మేటి గుంబు పల్లి కోటిలింగయ రాజబాట సుమ్మిదియనెనే సద్గురురాయు॥డీమూ॥

## పంతువరాళి ఆదితాళం

(1) ఏమని దెల్పుదునూ గురుకృప నెంతని జెప్పదునూ నామరూపక్రియ నటన వికారములేమి లేక నిరామయమగునది ॥యేమ॥

(2) మేలు కీడులందూ దగులనిమేటి బయలునందూ కాలత్రయముల కడు నెరకతూలే దేల పెక్కు వకీలు తెలియుమిక ॥యేమ॥

(3) సర్వకాలమూసూ నిజముగ సర్వావస్థలను నిర్వాణునిలో నెరుక పుట్టలేవవ్వల స్వప్నముదనకుదోచదిక ॥యెమ॥

(4) చావు పుట్టుక లేనిదది గురుసేవలేకవానీ భావము చెలయుదు బ్రహ్మాదులకును కేవలము శివభావమైన బయ ॥యేమ॥

(5) మీటి సందియమును యేల్చూరి కోటీశుని కృపనూవాటముగాగొనికోట యాఖ్యుడును సాటిలేని పర సంధినిగనుగొనె ॥యేమ॥

## భూ పాళము త్రిపుటి మేలుకొలుపు

(1) మేలుకొనరాజీవ జగముల మేల్కగని కల నిలువనట్లే కీలుగురుకృపన రసి బయలున కేవలముగాంచి ॥జీవమేలుకొనరా॥

(2) ఏలనీకీ యెరుక దుర్భ్రమ మూలమెన్నడు లేక కలగతి లీలదోచు ప్రపంచమిది మృషచాల గురుకృపచే ॥జీవామేలుకొనరా॥

(3) నీకుకల జగమంత మేల్కని నీవూ నీకల లేని విధమున ఏకమై నిలచున్న బయలును కేవలముగాంచి ॥జీవామేలుకొనరా॥

(4) దర్పణాంతరమందు బింబము తనకుగనుపడి చూడమిథ్యగుచొప్పనిది గురుకరుణ బయలును జూచితేగిరమూ ॥జీవమేలుకోరా॥

(5) లేనిమృగతృష్ణ కలనుదకముగానుపించిన గనుపడూ మేనుజగములు మృషని నిజగురు ధ్యాన్నమొనరించి॥జీవామేలుకోరా॥

(6) గరిమ వంధ్యకుగలడు సుతుడని నరసిచూచినలేని తెరగున ఎరుక పుట్టువబద్ధమని నీవెరుగు శీఘ్రముమునా ॥జీవామేలుకోరా॥

(7) శాస్త్రవాసనజిక్కి యాత్రలు చాల దిరుగుటగాను మోక్షము పాత్రుడై గురుసూత్ర మందియు బయలుగాంచికను ॥జీవామేలుకోరా॥

(8) ఈషణత్రయ బద్ధ మెందుకు నిదియు క్షణబంగురము నీ ద్వయ దోషరహితముగాంచి గురువుచే తొలగు మీకలను ॥జీవామేలుకోరా॥

(9) జన్మమరణ భ్రాంతిచేతను జచ్చిపుట్టుచు నజసురాదులు నిర్మల ముగనలేక పాయిరి నీవు నిజముగనూ ॥జీవామేలుకోరా॥

(10) ఇంత వింతల నెరుక ముప్పట యంతజెప్పదు స్వప్న వార్తలు భ్రాంతి రహితపు గురుని పదములు చెంతకటుజేరి ॥జీవామేలుకోరా॥

(11) ధరను కోట్ల లింగయ్య నేలిన గురువరుడు॥నేల్చూరి కోటీశ్వరుని కృప పరిపూర్ణ భావము జెంది మోదమునా ॥జీవామేలుకోరా॥

## ( సురట ఆటతాళం ) మంగళ హారతి

(1) ధీరా సంతత నిర్వికారా నిర్మల నిర్విచారా నిత్యానిరాకారా నశరీరా సారావిహీనసం సారవిదూర యవికార నిర్విషయపు చార నిరాధారా మంగాళం మంగాళం సద్గురురాయా ॥మంగాళం॥

(2) పుట్టి గిట్టకయున్న యట్టి ద్వయరహితమై నట్టి ద్వాదశివస్తు
గుట్టు దయబుట్టి అట్టె శిరమున చెయ్యిబెట్టి జన్మముకడ ముట్ట
యెరుకలు విడ గొట్టిన ప్రభురాయా ॥మంగాళం॥

(3) కాలకాలము నెక్కి లీల నిలచి యుంటి చాల కల నెరుకాల కవల
య్యెవేళా మూలములేసి గుర్తెరుగు శరీరమే కాలములేకున్న కీలు
చెప్పిన తండ్రి ॥మంగాళం॥

(4) ఏన్నడేమియుగా కున్న బయలందెరుక యున్నదన్నమాట సున్న
పూర్ణమున్నాది స్వప్నమందెన్నోదోచినరీతి యన్నదీ జగమా
వన్న సద్గురురాయా ॥మంగాళం॥

(5) సాటిలేనికృప తోటి బయలునుజూపి పాటి యెరుకను గోటమీటి ధ
కోటిలింగయకు యీ సూటి నెరిగించిన దీటులేకేల్వారి కోటిస్వార
ప్రభురాయా ॥మంగాళం॥

## శ్రీ మదచల నిజగురు శివరామదీక్షిత గురువర్యుల పరంపర

1 శ్రీ మహాదేవుడు
2 శ్రీమదాది నారాయణ
3 శ్రీ పరబ్రహ్మము
4 సూర్యభగవానుడు నారదముని
5 యాజ్ఞవల్క్య మహాముని
6 జనక చక్రవర్తి
7 శుకమునీంద్రులు
8 [redacted]ఋషి

15 కబీరుదాసు
16 (రామదాసు) జ్ఞానేశ్వరుడు

17 యీ శోభాగుడు
18 సుబ్రమణ్యార్యులు
19 నంబికా శివయోగి
20 వేమనయోగి
21 (తుంగాపుల్లారెడ్డి) రామయోగి
22 తిరువెంగళాచార్యులు
23 తిరుప్పాణి అల్వార్లు
24 శ్రీదరస్వాములు
25 శ్రీశివరామదీక్షితులు
26 శ్రీకంబాలూరు అప్పారావు
27 పరశురామ శీతారామస్వామి
28 పరశురామ నారసింహ్మస్వామి
29 శ్రీ భాగవత కృష్ణదేశికేంద్రులు
30 పల్కాణ లక్ష్మణ దేశికస్వామి
31 ఫిల్కాణ శంకరదేశికస్వామి
32 కొండోజి సీతయార్యులు

[యీ గురుపరంపర నాకుసంప్రాప్తమైనంత వరకు వ్రాసితిని అనిమనవి]